ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం : fb.com/vaartha

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

16-2-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 15 పేజీలు: 14 వెల: 8.00


ఇండియా కూటమి కొనసాగాల్సిందే!

మేయర్ ఎన్నికలకు ముందు ఆప్‌కు షాక్

5లో

# రాష్ట్రాన్ని 'స్వచ్ఛాంధ్ర' చేద్దాం



శనివారం కందుకూరులో జరిగిన సభలో స్వచ్ఛాంధ్రపై ప్రతిజ్ఞ చేయిస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రి నారాయణ తదితరులు

## పరిసరాల పరిశుభ్రతకు నెలలో ఒక రోజు కేటాయించండి

## అక్టోబర్ 2 నాటికి చెత్తంతా తొలగిపోవాలి

## రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంపు

## కందుకూరు కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

**కందుకూరు, (నెల్లూరు,) ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వచ్ఛాంధ్రగా చేయాలని సంకల్పించామని, పరిసరాలు శుభ్రంగా ఉంచేందుకు నెలలో ఒక రోజు కేటాయించాలని సీఎం నారా చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. కందుకూరులో చంద్రబాబునాయుడు శనివారం పర్యటించారు. కందుకూరులో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కందుకూరులో మెటీరియల్ రికవరి ఫెసిలిటీ సెంటర్‌ను ప్రారంభించిన సీఎం, దూబగుంటలో గ్రామస్తులతో కలిసి పారిశుధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు. తరువాత కందుకూరు వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో స్టాళ్లను పరిశీలించిన సీఎం, స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రలో భాగంగా ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ వేస్ట్ టు వెల్త్ అనేది తన నినాదమని అన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, క్రిమి సంహారక మందులు వాడిన ఆహారం తినాల్సి వస్తుందని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని ప్రజలతో సీఎం చంద్రబాబు ప్రతిజ్ఞ చేయించారు. నెలలో ఒక్క రోజు కేటాయించండిః ప్రతి ఒక్కరూ నెలలో ఒక్క రోజు పరిసరాల పరిశుభ్రత, పరిరక్షణ కోసం తప్పకుండా కేటాయిం చాలని విజ్ఞప్తి చేశారు. స్వర్ణాంధ్ర- స్వచ్ఛాం ధ్రలో భాగం కావాలని మీ దగ్గరికి వచ్చానన్న సీఎం, స్వచ్ఛాంధ్రలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. పరిసరాలు శుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు. ఏపీని స్వచ్ఛాంధ్రగా చేయాలని సంకల్పించామన్న సీఎం, పరిసరాలు శుభ్రంగా ఉంచేందుకు నెలలో ఒక్క రోజు కేటాయించాలని కోరారు. ప్రజలు మంచిగా ఆలోచిస్తే >>2



# కల్తీ నెయ్యిని ఎవరూ ప్రశ్నించలేదా?

## మార్కెటింగ్ విభాగంపై సిబిఐ ఫోకస్

## ఎవరి ప్రమేయంతో టెండర్లు?

**తిరుమల,ఫిబ్రవరి 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూల తయారీకి నెయ్యిసరఫరా చేయడానికి గత నాలుగేళ్ళలో టెండర్లు దక్కించుకుని, కల్తీనెయ్యి సరఫరాచేసినా ఎవరూ అడగలేదా?దీనిపై అధికారులు ఎందుకు నిర్లిప్తతతో వున్నారనే కోణంలో సిబిఐ సిట్ అధికారులు నిందితులను విచారణ చేశారు. కల్తీ నెయ్యి పంపినా కీలకమైన మార్కెటింగ్ విభాగం అధికారులుగానీ, విజిలెన్స్‌గానీ కనుక్కోలేకపోవడంతో ముందుగానే ఒప్పందం కుదిరిందా?అనే కోణంలో ప్రశ్నలతో సమాధానాలు >>2

# చెత్త నుండి సంపద సృష్టి

## అందరూ సహకరించాలన్న సిఎస్ విజయానంద్

## వ్యర్థాలు వేరు చేసే ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కలిగించాలి

**విజయవాడ,ఫిబ్రవరి15,ప్రభాతవార్తప్రతినిధి:** ఇంటి వద్దనే, వ్యర్థాలు వేరు చేసే ప్రక్రియపై ప్రజల్లో అవగాహన పెరిగేలా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ వారికి వివరించారు.. శనివారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆధ్వర్యంలో, 63వ డివిజన్ లో ఉన్న రాజీవ్ నగర్ ఆయుర్వేద హాస్పిటల్ లో నిర్వహించిన, స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీఫ్ సెక్రటరీ కె. విజయానంద్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ను, పక్కా ప్రణాళికతో సిద్ధం చేయాలని ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పట్ల తమ బాధ్యతను నిర్వహించాలన్నారు. ఇంటి వద్దనే వ్యర్థాలను వేరు చేసి చెత్త నుండి సంపదను సృష్టించాలన్నారు. తడి చెత్త, పొడి చెత్త వేరు వేరు చేసి వాటిని రీసైకిల్ చేసే విధంగా అందరూ సహాయపడాలని, అందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన వ్యర్థాలకు, మూడు రకాల బుట్టలను విజయవాడ నగరపాలకసంస్థ ప్రజలకు అందించడమే కాకుండా ఇంటి వద్దనే వ్యర్థాలు వేరుచేసి ఇవ్వాలని అవగాహన కల్పించే కార్యక్రమాన్ని విస్తృతంగా చేస్తున్నారని, సేకరించిన వ్యర్థాలను రీసైకిల్ చేసి, సంపదని సృష్టించవచ్చన్నారు. ముఖ్యంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ బ్యాన్ పై విజయవాడ నగరపాలకసంస్థ విస్తృతమైన చర్యలు తీసుకుంటుందని, 120 మైక్రోన్స్ కంటే తక్కువగా ఉన్న ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేదిస్తోందని, ప్రజలకు వినియోగదారులకు వాటిపై ప్రస్తుతం అవగాహన కల్పిస్తున్నారని, అతి త్వరలో వాటిపై ఎన్ఫోర్స్మెంట్ కూడా పెట్టబోతున్నారని తెలిపారు. ఇంటి దగ్గరే >>2



శనివారం స్వచ్ఛ ఆంధ్రా వాకథాన్ ర్యాలీని ప్రారంభిస్తున్న చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్




# న్యాయ విచారణలో డిజిటల్ ఎవిడెన్స్ కీలకం

## పోలీసు, లాయర్ వృత్తిద్వారా సమాజానికి ఎంతో మేలు: హోంమంత్రి అనిత

**విజయవాడ,ఫిబ్రవరి15,ప్రభాతవార్తప్రతినిధి:** నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరాలను నియంత్రించడంతోపాటు ఆన్‌లైన్ మోసాలపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం >>2





# మహారాష్ట్రను కుదిపేస్తున్న జిబిఎస్

## 9 మంది మృతి

## 207కి పెరిగిన రోగులు

**ముంబయి, ఫిబ్రవరి 15:** మహారాష్ట్రలో గులియన్‌బారే సిండ్రోమ్(జిబిఎస్) విజృంభిస్తోంది. ఈ వ్యాధిబారిన వారి సంఖ్య 207కి పెరిగింది. ఈఎల 14న మరో ఇద్దరు అనుమానితరోగులను గుర్తించారు. మొత్తం రోగుల్లో 180 మందికి జిబిఎస్ ఉన్నట్లు నిర్ధారించారు. మిగిన రోగులకు వ్యాధి లక్షణాలున్నాయి. వారికి చికిత్స అందిస్తామని ఆరోగ్యశాఖ ప్రకటించింది. ఈ వ్యాధి కారణంగా ఇప్పటివరకూ మొత్తం తొమ్మిది మంది రోగులు మరణించారు. వారిలో 4గురు జిబిఎస్‌కారణంగా మృతిచెందారు. ఈనెల 13న కొల్హాపూర్‌లో తొమ్మిదవ వ్యక్త మృతిచెందారు. జిబిఎస్ అనేది అత్యంత అరుదైన ఆటో ఇమ్యూన్ డిజార్డర్ అని దీనివల్ల శరీరంలో రోగనిరోధకవ్యవస్థ నరాలపై ఈ వైరస్ దాడిచేస్తుందని ఆరోగ్యశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇది నరాల భాగాలను దెబ్బతీస్తుంది. కండరాల బలహీనత, జలదరింపు పక్షవాతం కలిగిస్తుంది. ఈకేసుల్లో ఎక్కువ భాగం పూణె, పింప్రి చించ్వాడ్‌నుంచే వచ్చాయి. సాధారణంగా బాక్టీరియల్, వైరల్ ఇన్ఫెక్షను >>2

# వంశీ ఫోన్ ఏమైంది?



## పోలీసులు ఎంత గాలించినా దొరకని ఫోన్

## హైదరాబాద్ వెళ్లిన రెండు ప్రత్యేక పోలీసు బృందాలు

## నివాసంలో విస్తృతంగా సోదాలు

**విజయవాడ.ఫిబ్రవరి15,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీపీ నేత వల్లభనేని వంశీ కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో నిందితుడు వల్లభనేని వంశీని ఇప్పటికే అరెస్ట్ చేశారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని వల్లభనేని వంశీ నివాసంలో ఏపీ పోలీసుల సోదాలు నిర్వహించారు. దాదాపు 2 గంటలపాటు రాయదుర్గంలోని వంశీ నివాసంలో సోదాలు చేశారు. ఇందుకోసం ఏపీ నుంచి హైదరాబాద్‌కు రెండు ప్రత్యేకబృందాలు వెళ్లాయి. చివరగా వంశీ ఇంట్లోనే సెల్‌ఫోన్ టవర్ లోకేషన్ చూపించింది. అయితే వల్లభనేని వంశీ ఇంట్లో విస్తృతంగా గాలించినా ఫోన్ లభించ కపోవడంతో ఏపీ పోలీసులు వెనుదిరిగారు. వంశీ మొబైల్‌లో కీలక ఆధారాలు ఉన్నాయని పోలీసులు భావిస్తున్నారు. దీంతో వంశీ సెల్‌ఫోన్ కోసం విజయవాడ కోర్టులో ఇప్పటికే పోలీసుల పిటిషన్ వేశారు. కస్టడీకి కోరుతూ వేసిన పిటిషన్‌లోనూ వంశీ సెల్‌ఫోన్ అంశం ప్రస్తావించారు. అదే విధంగా ఇతర నిందితుల గాలింపులో వంశీ సెల్ ఫోన్ కీలకం కానుంది. పరారీలో ఉన్న నిందితుల కోసం మరో బృందం గాలిస్తోంది. పరారీలో ఉన్న నిందితులను గాలించేందుకు పోలీసులు రెండు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. రెండు బృందాలు హైదరాబాద్ వెళ్లినట్లు సమాచారం. ఈ కేసులో వంశీ ఫోన్ కీలకంగా మారుతుంది. ఫోన్ ద్వారా ఎవరెవరితో మాట్లాడారు. ఎక్కడెక్కడ వంశీ తిరిగాడు అనే విషయాలు తెలుస్తాయి. వంశీ అధికంగా వాట్సప్ ద్వారా ఫోన్లు మాట్లాడేవారని పోలీసులు భావిస్తున్నారు. వంశీని హైదరాబాద్‌లో అరెస్ట్ చేసిన సమయంలో ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకోలేకపోయారు. ఫోన్‌ను సీజ్ చేసేందుకు అనుమతి ఇవ్వాలని పోలీసులు కస్టడీ పిటిషన్‌లోనూ కోరారు. ఫోన్‌ను ఫోరెన్సిక్‌కు పంపిస్తే మరిన్ని ఆధారాలు లభిస్తాయని పోలీసులు పిటిషన్‌లో తెలిపారు. హైదరాబాద్ రాయదుర్గం పరిధిలోని వంశీ ఇంటిని తనిఖీ చేస్తే ఫోన్ దొరికే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. ఈ కేసులో ఇప్పటికే 12మంది ఉన్నట్లు పోలీసులు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. వంశీతో సహా మొత్తం ముగ్గురు నిందితులను ఇప్పటికే అరెస్ట్ చేశారు. వంశీ ప్రధాన అనుచరుడు కోటేశ్వరరావు అలియాస్ కోట్లు ఈ కేసులో ఏ2 గా ఉన్నాడు. కోట్లు ద్వారానే వంశీ, సత్యవర్ధన్‌ను కలిసినట్లు సమాచారం. కోటేశ్వరరావు అలియాస్ >>2

16-2pg2exHMNWJQE.qxd:16-2pg2exHMNWJQE.qxd 1/1/02 6:57 AM Page 1





శనివారం కందుకూరు ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న సీఎం చంద్రబాబు

# రాష్ట్రాన్ని 'స్వచ్ఛాంధ్ర' చేద్దాం

>> రాష్ట్రానికి తిరుగులేదని చంద్రబాబు స్పష్టం చేశారు. చెత్తను పునర్వినియోగం చేసేందుకు వీలుగా కృషి చేయాలని కోరారు. తాము నేరస్తుల పట్ల కఠినంగా ఉంటామని, ఎవరైనా ఆడ బిడ్డల జోలికి వస్తే వదిలి పెట్టమని హెచ్చరించారు.గంజాయి ఉత్పత్తి చేసే ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పారు. పట్టణాల్లో 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకు పోయిందని, అక్టోబర్ 2 నాటికి చెత్త తొలగించే బాధ్యతను మున్సిపల్ శాఖకు నేరుగా అప్పగించామని గుర్తు చేశారు. చెత్తను పునర్వినియోగం చేసేందుకు వీలుగా కృషి చేస్తున్నామన్న చంద్రబాబు, చెత్త నుంచి సంపదను సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 50 శాతం వచ్చేవరకు పెంపుదల యత్నిస్తున్నామని చెప్పారు. వైకాపా దుర్మార్గపు పాలన కారణంగా నేడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 64 లక్షల మందికి పింఛన్ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతి నెల పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బం దులు ఉన్నా 64 లక్షల మందికి పింఛన్ ఇస్తున్నామన్న సీఎం, ఏడాదికి రూ.33వేల కోట్లు పింఛన్ల రూపంలో ఇస్తున్నామని వెల్లడించారు. ఇబ్బందుల్లో ఉన్న వారికి ఉమ్మడి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా నిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమాన్ని పరుగులు పెట్టించాలనే సంకల్పం ఉన్నామన్నారు. ప్రజల్లో ఉత్సాహం చూస్తే తనకు ఎక్కడ లేని ధైర్యం వస్తుందని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రజలకు సేవలు అందించడమే తన లక్ష్యమని అన్నారు. గత ప్రభుత్వం రూ.10లక్షల కోట్ల అప్పు చేసిందని, వాటికి అసలు, వడ్డీలు కట్టాలని తెలిపారు. అప్పులు చెల్లించాలని కొందరు ప్రభుత్వ కార్యాలయాలకు వస్తున్నారన్న చంద్రబాబు, తమ ప్రభుత్వం వచ్చిన 8 నెలల్లోనే అభివృద్ధిని పరుగులు పెట్టించామని చెప్పారు. సంక్షేమాన్ని పరుగులు పెట్టించాలనే సంకల్పం ఉన్నా ఖజానా ఖాళీగా ఉందని అన్నారు. ఉమ్మడి కూటమి ప్రభుత్వం ద్వారా చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాల అమలుపై ప్రజల అభిప్రాయం సేకరిస్తున్నామని, ప్రజల అభిప్రాయం మేరకు త్వరలోనే ప్రకటిస్తామని చెప్పారు. గత ప్రభుత్వం రోడ్లపై కనీసం గుంతలు పూడ్చలేదని మండిపడ్డారు. తమ ప్రభుత్వం రాగానే రోడ్ల మరమ్మత్తులకు రూ.1600 కోట్ల మేర కేటాయించామని గుర్తు చేశారు. సంక్షేమ పథకాల అమలుపై ప్రజల అభిప్రాయం సేకరిస్తున్నామని, వినూత్న ఆలోచనలతో ఉమ్మడి కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందని తెలిపారు. అంతకు ముందు కందుకూరు చేరుకున్న సీఎంకు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పి.నారాయణ, దోలా బాలవీరాంజనేయస్వామి, స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, కావలి ఎమ్మెల్యే దగుమాటి కృష్ణారెడ్డి, చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం కొండయ్య, సంతనూతలపాడు శాసనసభ్యులు విజయ్ కుమార్, టూరిజం డవలప్‌మెంట్ చైర్మన్ నూకసాని బాలాజీ, మాజీ ఎమ్మెల్యేలు పోతుల రామారావు, దివి శివరాం, పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, నేటి వారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాల రావు, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం పలికారు.

# న్యాయ విచారణలో డిజిటల్ ఎవిడెన్స్ కీలకం

>> ఉందని హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని హోంమంత్రి అనిత ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నారులపై అత్యాచారాలు దురదృష్టకరమని అన్నారు. విజయవాడలో ప్రాసిక్యూషన్ డైరెక్టరేట్ నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్న మంత్రి న్యాయవిచారణలో కీలకమైన సాంకేతిక ఆధారాల పాత్రపై మాట్లాడారు. న్యాయవాదులందరినీ ఒక చోట చేర్చి ఇలాంటి సదస్సు నిర్వహించడం సంతోషకరమని అన్నారు. న్యాయవ్యవస్థల్లో మహిళలు ఎక్కువ ఉండడం శుభపరిణామమని వివరించారు. పోలీస్, లాయర్ వృత్తిలోకి రావడం గొప్ప విషయమని మంత్రి అన్నారు. ఎక్కడబడితే అక్కడ సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని దొంగలు ఇప్పుడు చాలా తెలివిమీరి పోయారని అన్నారు. నేరస్థులను పట్టుకోవడానికి మనం చాలా అప్ గ్రేడ్ అవ్వాలని మంత్రి సూచించారు. సాంకేతికతని ఉపయోగించుకుని నేరాలను నియంత్రించాలని అన్నారు. పోలీసు, న్యాయ వ్యవస్థల సమన్వయంతో చాలా కేసులు ఛేదించొచ్చని మంత్రి తెలిపారు. సమాజానికి ధైర్యమిచ్చే వారు పోలీసులు, ప్రజలకు న్యాయం చేసే వారు న్యాయవాదులని మంత్రి కొనియాడారు. ఎంతటివారైనా కోర్టుకు వస్తే చేతులు కట్టుకుని నిల్చునేంతటి గౌరవం న్యాయ వ్యవస్థకు ఉందని తెలిపారు. న్యాయవ్యవస్థకు అవసరమైన వనరులు, వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి వ్యక్తి స్వయంగా తనకు తాను నిఘా పెట్టుకుని బతకాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. దొంగతనాలు, నేరాల నియంత్రణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం చాలా అవసరమని తెలిపారు. ప్రోటోకాల్ లేకుండా ట్రాఫిక్‌లో ప్రయాణించి ప్రజల కష్టాలను తెలుసుకునే ప్రయత్నం చేశానని తెలిపారు. టెక్నాలజీ ద్వారా ట్రాఫిక్ రద్దీ తగ్గించడం సులభమని తెలిపారు. ఫాస్ట్ ట్రాక్, ప్రత్యేక కోర్టులు, పోస్కో కోర్టులు ఎన్నో ఉన్నాయని తెలిపారు.బాధితులకు అండగా నిలవడానికి మనమందరం ఏకమవుదాం. చిన్న చిన్న ఇబ్బందులతో చేయాల్సిన మంచి పని చేయకుండా ఎవరూ ఎక్కడ ఆగిపోకూడదు. కోటు వేసుకుని కోర్టులోకి వెళ్లారంటే మీ పేరు కాదు మీ పని కనబడాలి. మీది వృత్తి కాదు అది ఒక సామాజిక బాధ్యత. జీవితంలో ఏదో కోల్పోయి మీదగ్గరకి వచ్చిన వారిని అక్కున చేర్చుకోవాలి. సమాజ గౌరవం, ప్రభుత్వ ప్రతిష్ఠను కాపాడే దిశగా ప్రతి ఒక్కరూ ముందుకెళ్లాలి. నేరం రుజువైతే బెయిల్ రాకముందే శిక్షపడే స్థాయిలో పని చేయాలి. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అందరమూ ముందుకుసాగుదామన్నారు.ఎఫ్ఐఆర్ నమోదైన నాటి నుంచి లీగల్ వ్యవస్థ పోలీసులకు కేసు పురోభివృద్ధి లో సహకరించాలన్నారు. సమాజానికి ధైర్యమిచ్చే వారు పోలీసులైతే, ప్రజలకు ధైర్యం చెప్పి న్యాయం చేసేవారు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు అని అన్నారు. మారుతున్న కాలంలో న్యాయ విచారణలో డిజిటల్ ఎవిడెన్స్ పాత్ర చాలా కీలకంగా మారిందన్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లు (పీపీ) అందరినీ ఒక చోట చేర్చి ఇలాంటి మంచి సదస్సు నిర్వహించడం చాలా సంతోషదాయకమని, వర్క్ షాఫ్ లో 50 శాతం కంటే ఎక్కువ మంది మహిళలు ఉండడం శుభ పరిణామమన్నారు. న్యాయవిచారణ ను వేగంగా పూర్తి చేసేందుకు ఇవాళ తొలి అడుగు పడిందన్నారు. పోలీస్, లాయర్ ల వృత్తిలోకి మీ లాంటి వారు రావడం గొప్ప విషయం అన్నారు. నేరస్థులను పట్టుకోవడానికి అందరం కలిసి సాంకేతికంగా చాలా అప్ గ్రేడ్ అవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

విజయవాడ నగర పోలీస్ కమిషనర్ ఎస్. వి. రాజ శేఖర్ బాబు మాట్లాడుతూ ఇంట్లో టివి, ఫ్రిజ్ ఉన్నట్టు, సిసి టీవీ కూడా ఉండాలన్నారు. డ్రోన్ సహాయం తో విజయవాడలో ట్రాఫిక్ జామ్ పై దృష్టి పెట్టామన్నారు. ట్రాఫిక్ కంట్రోల్ కు డిజిటల్ టెక్నాలజీ వాడుతున్నామన్నారు. ప్రజలకు ఏదైనా కష్టం వస్తే పోలీసులు గుర్తొస్తున్నారని, అంతవరకు సంతోషం గా ఉందన్నారు. ప్రజలకు అర్థమయ్యే భాష లో ప్రాసిక్యూటర్లు కూడా మాట్లాడితే కేసు ఏంటి అనేది అర్థం అవుతుందన్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పోలీసులు కలిసి పని చేస్తే తప్పకుండా ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. న్యాయ వ్యవస్థ కు పోలీసు ల సహకారం తప్పకుండా ఉంటుందన్నారు. డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ రామకోటేశ్వరరావు మాట్లాడుతూ కేసుల పరిష్కారంలో సాంకేతికత ఉపయోగపడుతుందన్నారు. మొదటి సారి పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో ఇలాంటి మంచి కార్యక్రమం జరుగుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు.

సాంకేతికత విషయంలో విజయవాడ పోలీసులు చాలా ముందు ఉన్నారన్నారు. ఈగల్ (ఎలైట్ యాంటీనార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్ ఫోర్స్ మెంట్) సంస్థ డైరెక్టర్ ఆకే రవికృష్ణ, ఐపీఎస్, మాట్లాడుతూ రాష్ట్రంలో గంజాయి, మాదకద్రవ్యాల కట్టడికి అందరం కలిసి అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. నార్కోటిక్స్ కు సంబంధించి కేంద్ర, రాష్ట్ర విభాలన్నింతోపాటు పీపీల సహకారం ఎంతో అవసరం అన్నారు. అనంతర సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

# మహారాష్ట్రను కుదిపేస్తున్న జిబిఎస్

>> జిబిఎస్‌కి కారణం అవుతాయి. రోగుల రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తాయి. ఈ వ్యాధికారణంగా శరీర భాగాలు అకస్మాత్తుగా మొద్దుబారిపోతాయి.కండరాలు బలహీనపడతాయి. దీనితోపాటు ఈ వ్యాధి చేతులు కాళ్లలో తీవ్రమైన బలహీనత వంటి లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. రాష్ట్రంలోని కేసుల్లో ఎక్కువభాగం పూణె పరిసర ప్రాంతాలనుంచే వచ్చాయి.

కొత్త కేసుతో సహా అన్ని ఇన్ఫెక్షన్ కేసులు కలుషితమైన నీటి వనరులతో ముడిపడి ఉంటాయి. కలుషితమైన ఆహారం నీటిలోకనిపించే క్యాంపిలోబాక్టర్ జెజుని అనే బ్యాక్టీరియా ఈ వ్యాప్తికి కారణమని వైద్యరంగ నిపుణులు అంచనావేస్తున్నారు.

# కల్తీ నెయ్యిని ఎవరూ ప్రశ్నించలేదా?

>> రాబట్టారు.అయితే కల్తీనెయ్యి బాగోతంలో అసలు సూత్రదారులు ఎవరనే తేల్చేపనిలో సిట్ లోతుగా కూఫీ లాగుతూన్నా కస్టడీలో ఉన్న నిందితులు కొన్ని వివరాలు చెప్పడంలేదనేది తెలుస్తోంది. కల్తీనెయ్యి కేసులో ఇప్పటికే సిబిఐ సిట్ అధికారులు నిందితులు ఏఆర్ డైరీ యాజమాన్యం ఎండి రాజశేఖరన్‌తోబాటు సరఫరాదారులు ఉత్తరప్రదేశ్‌కు, ఉత్తరాఖండ్ రూర్కే బోలేబాబాడైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, పోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పెనుబాక) సిఇఒఅపూర్వవినయ్‌కాంత్‌చావ్డాలను అరెస్టు చేయడం, ఐదురోజులు కస్టడీకి తీసుకోవడం తెలిసిందే. రెండోరోజు శనివారం కస్టడీలో ఉన్న నలుగురు నిందితులను ప్రత్యేక గదుల్లో వేర్వేరుగా ప్రశ్నలు సిద్దంచేసుకుని విచారణ చేశారు. అనేక ప్రశ్నలను నిందితులు సమాధానం ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నారనేది సమాచారం. అసలు గత పాలకమండలి పెద్దలు, కొనుగోలుకమిటీ సభ్యులు, మార్కెటింగ్ విభాగం ఇలా ఎవరెవరు కల్తీనెయ్యి సరషరా అయినా పట్టించుకోలేదనేది కూడా సిబిఐ ఆరా తీస్తోంది. గత నాలుగేళ్ళలో అర్హతలేని డైరీల నుండి లడ్డూలకు కల్తీ నెయ్యి సరఫరా అయినా అటు కాంట్రాక్టర్లనుగానీ, ఇటు డైరీల యాజమాన్యంను ప్రశ్నించలేకపోవడం వెనుక ఆంతర్యమేమిటనేది నిందితుల నుండి సమాధానాలు రాబడుతున్నారు. కల్తీనెయ్యిపై పట్టించుకోని పాపం ఎవరిదని ఆరా తీస్తున్నారు. తక్కువ ధరకు సరఫరా చేస్తామని ముందుకు రావడం సహకరించిన వారెవరనేది అడిగినా సమాధానం లేదు. కల్తీ నెయ్యిలో ఎలాంటి పదార్థాలు నూనెలు ఎక్కడ కలిపారనేది కూడా సమాధానాలు రాబట్టారు.

భక్తులు లడ్డూల నాణ్యత, రుచిపై తీవ్రస్థాయిలో అసహనం, అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం చేసినా తనిఖీలు కూడా చేయలేకపోవడం అసలు సూత్రధారులు తేల్చనున్నారు. గతంలో పనిచేసిన టిటిడిలో ఓ ఉన్నతాధికారి హస్తం, తమిళనాడుకు చెందిన ఓ నేత ప్రమేయం కూడా ఉందని సిబిఐ సిట్ సమాధానం రాబట్టిందని తెలుస్తోంది. రెండోరోజూ తిరుపతిలోని సిట్ కార్యాలయం ప్రాంగణం పోలీసుల భద్రత నడుమ కొనసాగింది. కొందరు న్యాయవాదులను కూడా సిట్ అదికారులు అనుమతించలేదు.

# చెత్త నుండి సంపద సృష్టి

>> వ్యర్థాలు వేరు చేసే ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా విజయవాడ నగరపాలక సంస్థ వారు ఏర్పాటు చేసిన స్టాల్ ను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ సందర్శిం చారు. మూడు రంగుల చెత్త బుట్టలను ఏ విధంగా వాడాలి, తడి చెత్త అనగా కూరగాయలు, పండ్ల తొక్కలు, ఎండిపోయిన పళ్ళు, పువ్వులు, వండి మిగిలిపోయిన ఆహార పదార్థములు, తడి పేపర్లు, టిష్యూ పేపర్లు, పచ్చ రంగు చెత్తబుట్టలో వేయాలని, పొడి చెత్త అనగా ప్లాస్టిక్ కవర్లు, డబ్బాలు, వాటర్ బాటిల్స్, పాల కవర్లు, న్యూస్ పేపర్లు, ఇలాంటివి నీలిరంగు చెత్తబుట్టలో వేయాలని, హానికరమైన చెత్త అనగా మాస్కులు, డైపర్లు, సానిటరీ నాప్కిన్స్, రక్తపు బట్టలు, సానిటరీ టిష్యూ పేపర్, సిరంజులు, సూదులు, పగిలిపోయిన గాజు సీసా లాంటివి ఎరుపు రంగు చెత్తబుట్టలో వేయాలని , ఇంటి వద్దనే ఎరువును ఎలా తయారు చేయాలని అవగాహన కల్పించే స్టాల్ ను వీక్షించారు. ప్రజలు దోమ కాటు వల్ల, అనారోగ్యం బారిన పడకుండా ఉండేందుకు విజయవాడ నగరపాలక సంస్థ వారు ఫాగింగ్ , స్ప్రేయింగ్, డ్రోన్ స్ప్రేయింగ్, యాంటి లార్వా ఆక్టివిటీస్, చేసే స్టాల్ ను కూడా సందర్శించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం పై ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్ ను కూడా వీక్షించారు. సోర్స్ రిసోర్స్ అనే నేపథ్యంతో ఈ నెల చేస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు నిర్వహించిన వాకథాన్ ర్యాలీను చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్, జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొని, రాజీవ్ నగర్ లో మొదలుపెట్టి, సుందరయ్య నగర్, ప్రకాష్ నగర్ ప్రాంతాల్లో స్వయంగా తానే ప్రజల వద్దకు వెళ్లి మూడు రంగుల చెత్త బుట్టలు, వాటిలో వేయవలసిన వ్యర్థాలు గురించి అవగాహన కల్పించడమే కాకుండా వారు వాడుతున్న చెత్త బుట్టలను స్వయంగా తానే చూశారు. గృహిణులు వారు వాడుతున్న చెత్తబుట్టలను చూపి, వ్యర్థాలను వారు వేరు చేస్తున్న ప్రక్రియని విని చాలా సంతోషించారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి.చంద్రశేఖర్, చీఫ్ సిటీ ప్లానర్ జి.వి. జి.ఎస్.వి ప్రసాద్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇంచార్జ్ డాక్టర్ సురేష్ బాబు, జాన్ డైరెక్టర్ డాక్టర్ లతా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్, బయాలజిస్ట్ సూర్య నాయక్, శానిటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ద్రవ్యోల్బణకట్టడితోనే ఆర్థికవృద్ధి వేగవంతం

## కేంద్ర మంత్రి అశ్వినివైష్ణవ్



**బెంగళూరు, ఫిబ్రవరి 15:** భారత్ ఆర్థికవ్యవస్థ పటిష్టంగా ఉందని, శరవేగంగా అభివృద్ధిచెందుతున్న దేశంగా భారత్ మరింత ముందుకు పోతున్నదని, ద్రవ్యోల్బణం అదుపులోనే ఉండటం వల్లనే ఇది సాధ్యం అవుతున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినివైష్ణవ్ అన్నారు. ఆర్థికవృద్ధి ఆరునుంచి 8శాతంవరకూ రానున్నకాలంలో నమోదవుతుందని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ల నిరంతర కృషి, చేపట్టిన విధివిధానాలే భారత్ వృద్ధికి దోహదం చేస్తున్నాయన్నారు. అల్పాదాయ, మధ్యాదాయ కుటుంబా ల సంక్షేమానికి ఈసారి బడ్జెట్‌లో ఎంతోప్రాధాన్యత నిచ్చారన్నారు. ఈకేటగిరీ కుటుంబాలకోసం అనేక పథకాలను అమలుకు తెచ్చారని, సామాన్య మధ్యతరగతికి పన్నుప్రయోజనాలు అధికంగా కల్పించారని, 12 లక్షలవరకూ ఆదాయపు పన్ను మినహాయింపునిచ్చారని గతంతోపోలిస్తే ఎంతో ఎక్కువ అని కేంద్రం మంత్రి అన్నారు. అమెరికాకు చెందిన సెమికండక్టర్ సేవల కంపెనీ లామ్ రీసెర్చి భారత్‌లో సెమికండక్టర్ పరిశ్రమ ఏర్పాటుకు పదివేల కోట్ల పెట్టుబడితోముందుకు వచ్చిందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో చిప్‌ల తయారీ యంత్రపరికరాలను సరఫరాచైన్‌ను మరింత విస్తృతంచేస్తోంది. భారత్‌తోపాటు ఈ పరిశ్రమను వివిధ దేశాల్లోకూడా ఏర్పాటుచేసిందన్నారు. ఇందుకోసం బెంగలూరు వైట్‌ఫీల్డ్‌ప్రాంతంలోనే స్థలం ఏర్పాటుచేసిందని కేంద్ర మంత్రి తెలిపారు. ఇప్పటికే కేంద్రం ఇండియన్ సెమికండక్టర్‌మిషన్ పరిధిలో 70వేల కోట్ల పెట్టుబడులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. 2030 నాటికి సెమిక్టడక్టర్ మార్కెట్ భారత్‌లో 103.4 బిలియన్ డాలర్లకు చేరుతుందని, ఇప్పటికే ఎలక్ట్రానిక్స్ మార్కెట్ 400 బిలియన్ డాలర్లకు పెరిగిందని వైష్ణవ్ గుర్తుచేసారు. ఆర్ అండ్ డి రంగంలో కూడా ఎక్కువ ప్రోత్సాహకాలను అందిస్తోందని భాగస్వామ్యపద్దతిలోకూడా మరింతగా సెమికండక్టర్ పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నట్లు మంత్రి చెప్పారు.

# ఈదేశానికి మోడీ చేసిందేమిటి?!

## ముస్లింలతో బిజెపికి ఎందకు అంత భయం

## రాజ్యసభ మాజీ ఎంపి హనుమంతరావు

**హైదరాబాద్,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త:** పదేళ్ళలలో మోడీ ఈ దేశానికి చేసిందేమటి సంవత్సరానికి రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు ఇచ్చారా అని రాజ్యసభ మాజీ ఎంపి వి. హనుమంత రావు తెలిపారు. శనివారం గాంధీ భవన్‌లో మాజీ పిసిసి అధ్యక్షుడు విహెచ్ దేశానికి కాంగ్రెస్ ఏమి చేసిందనే కిషన్ రెడ్డి ప్రశ్నలకు జవాబు చెబుతూ ఇందిరా గాంధీ భూ సంస్కరణలు చేసిందని బ్యాంక్ లను జాతీయం చేసిందిమహాత్మా గాంధీ రోజ్ గారి యోజన అమలు చేసింది కాంగ్రెస్ స్థానిక సంస్థల లో రిజర్వేషన్లు అమలు చేసింది అంటు సమాధానాలు ఏకరువు పెడుతూ చెప్పారు. రాహుల్ గాంధీ ఏ కులం అని అంటున్నారు రాహుల్ గాంధీది బడుగు బలహీన వర్గాల కులం అని విహనుమంతరావు అన్నారు. కులగణన చేయమని,సెపరేట్ మినిస్ట్రీస్ ఇవ్వమని అడిగిన వ్యక్తి రాహుల్ అని అన్నారు. మీ రాష్ట్రాలలో కులగణన చేస్తారా?లేదా?బీజేపీ నాయకులు చెప్పాలి అని నిలదీశారు. బీజేపీ నాయకులు ఎప్పుడు కౌంటర్ వేయడమే తప్పితే చిత్త శుద్ధి లేదు అని నిందించారు. బడుగు బలహీన వర్గాల గురుంచి ఆలోచించే శక్తి కేవలం కాంగ్రెస్,గాంధీ కుటుంబానికే ఉంది అని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ ఆలోచనలను ఆచరిస్తుండు అని ఆయన అన్నారు. అన్ని రాష్ట్రాలలో కులగణన చేయాలని బిజేపి నాయకులకు విజ్ఞప్తి చేశారు. ముస్లింలతో బీజేపీకి ఎందుకు అంత భయం అని ఎద్దేవా చేశారు. ఓన్లీ హిందు ఓట్లు కావాలి అంటున్నారుముస్లింలు స్వతంత్ర పోరాటంలో పాల్గొన్నారా, లేదా? స్పష్టం చేయండని అన్నారు. ఇప్పటికైన కిషన్ రెడ్డి ఇలాంటి స్టేట్మెంట్లను బంద్ చేయాలని సూచించారు.

# దేశంలో పెరిగిన జీఎస్టీ ఆదాయం: రాష్ట్రంలో 6 శాతం తగ్గుదల

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా జీఎస్టీ ఆదాయం పెరుగుతూ వచ్చింది. ఆంధ్రప్రదేశ్ జీఎస్టీ వసూళ్లు 6 శాతం తగ్గాయి. కర్ణాటకలో 7 శాతం పెరగ్గా, తమిళ నాడులో 11 శాతం, కేరళలో 5 శాతం జీఎస్టీ ఆదాయం పెరిగింది. దక్షణాది రాష్ట్రాల్లో జీఎస్టీ వసూళ్లు పెరిగిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. రాష్ట్రంలో ప్రజల కొనుగోలు శక్తి సామర్థ్యాలు పెరగడంతో పాటు, హైదరాబాద్ మార్కెట్ ఎక్కడా తగ్గలేదని జీఎస్టీ వసూళ్ల లెక్కలు చెబుతున్నాయి. హైదరాబాద్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం పడిపోయిందని, ప్రజల ఆర్థిక శక్తి తగ్గిందని, రియల్ ఎస్టేట్పై పరోక్షంగా ఆధార పడిన వారి జీవనం కష్టంగా మారిందని, రకర కాలుగా చేస్తున్న ప్రచారం తప్పని ఈ లెక్కలు తేలాయని అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లకు సంబంధించి డిసెంబరులో 10 శాతం పెరిగి గత ఏడాది ఇదే నెల కంటే రూ.471 కోట్లు అధికంగా వసూళ్ల య్యాయి. 2023తో పోలిస్తే గత ఆరు నెలల్లో రూ.1,277 కోట్లు ఎక్కువ వసూళ్లయ్యాయని అధికారవర్గాలు వెల్లడించాయి.

సెప్టెంబర్ నెలలోనూ అత్యధిక వసూళ్లు జరిగాయి. 2023లో రూ.5,226 కోట్లు ఉండగా, 2024లో రూ.5,267 కోట్ల ఇన్కమ్ వచ్చింది. ఆ తర్వాతి నెలల్లో అంతగా ఆదాయం రాలేదు.



శనివారం సంత్ సేవాలాల్ జయంతి కార్యక్రమంలో ప్రసంగిస్తున్న చంద్రబాబు

# గిరిజనుల్లో పేదరికాన్ని రూపుమాపుతాం

## సమైక్యాంధ్రలో 500 జనాభా ఉన్న తాండాలను పంచాయతీలుగా చేసి అధికారాలు ఇచ్చాం

## సేవాలాల్ సేవలు భావితరాలకు ఆదర్శనీయం, ఆయన అవలంభించిన సిద్ధాంతాలు ప్రజల గుండెల్లో నిలిచిపోతాయి: సిఎం చంద్రబాబు

**విజయవాడ ఫిబ్రవరి 15,ప్రభాతవార్త ప్రతినిధి:** సమగ్ర ప్రణాళికతో గిరిజనుల్లో పేదరికాన్ని నిర్మూలిస్తామని, గిరిజన చట్టాలను కాపాడతామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. గిరిజనులను ఆర్థికంగా ఆదుకునేందుకు ఎన్టీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని ఆయన స్ఫూర్తితో గిరిజనులకు రాజకీయ అవకాశాలు కల్పించి అండగా నిలిచామని తెలిపారు. బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఉండవల్లిలోని తన నివాసంలో ఆయన చిత్రపటానికి పూల మాలవేసి ముఖ్యమంత్రి నివాళులర్పించారు. తన బోధనలు, రచనలతో సమాజాన్ని చైతన్య పరిచిన సేవాలాల్ జయంతిని అధికారిక కార్యక్రమంగా నిర్వహిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు.నేడు పవిత్రమైన రోజు. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 288వ జయంతిని మనం ఘనంగా జరుపుకుంటున్నాం. బంజారా గ్రామాల్లో ప్రజలు ఆయన్ను నిత్యం గుర్తు చేసుకుని పూజిస్తారు. మనది పుణ్యభూమి. ఎందరో మహానుభావులు ఈ తెలుగునేలపై పుట్టారు. 1739, ఫిబ్రవరి 15న వెనుకబడిన అనంతపురం జిల్లా గుత్తి మండలం రామ్ జీ నాయక్ తాండాలో భీమా నాయక్ , ధర్మణి మాత దంపతులకు సేవాలాల్ జన్మించారు. పేద కుటుంబంలో పుట్టిన వ్యక్తి ప్రజలను ఎంతలా ప్రభావితం చేస్తారు, వారు అవలంభించిన సిద్ధాంతాలు ప్రజల గుండెల్లో శాశ్వతంగా ఎలా నిలిచిపోతాయి అనే దానికి సేవాలాల్ నిదర్శనం. ఆ మహనీయుని స్ఫూర్తిని భావితరాలకు అందించాలనే ఉద్దేశంతోనే ఆయన జయంతిని రాష్ట్ర కార్యక్రమంగా నిర్వహిస్తున్నాం. ఆయన పుట్టిన గ్రామంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించేందుకు రూ. 50 లక్షలు విడుదల చేయాల్సిందిగా ఆదేశించాము. అమ్మ భవానిని తన గురువు, మార్గదర్శకురాలిగా స్వీకరించి, అన్ని విద్యలు నేర్చుకుని ప్రజలకు ఎనలేని సేవలు అందించారు సేవాలాల్. 300 ఏళ్లకంటే ముందే మూఢ నమ్మకాలను రూపు మాపేందుకు ఎంతో కృషి చేశారు. అన్యమత పాలకులు బంజారాలను మతమార్పిడిపై ఒత్తిడి తెచ్చినా సేవాలాల్ తలవంచలేదు. ప్రజల కోసం అనేక ఉద్యోమాలు చేశారు. వీటిలో పేరీ ఫర్ ఒకటి. మత మార్పిడులు అరికట్టడం, ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, క్షేత్ర ధర్మాన్ని రక్షించడం సేవాలాల్ సిద్ధాంతాలు. సేవాలాల్ ఒక్క ఏపీకే కాకుండా దేశమంతా తిరిగి విద్య, వైద్యంపై ప్రజలను చైతన్య పరిచారు. ఉగాది నుంచి పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుడతాం. ఆర్థికంగా అగ్రస్థానంలో ఉన్న 10 శాతం మంది... అట్టడుగున ఉన్న 20 శాతం మందికి చేయూతను ఇవ్వడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు. సేవాలాల్ ఆశయాలను చిత్తశుద్ధితో అమలుచేసి గిరిజనులను అన్నివిధాలా పైకి తీసుకొస్తాం. సమైక్యాంధ్రలో 500 జనాభా ఉన్న గిరిజన తండాల్లో అగ్రవర్ణాల వారే పెత్తనం చేసేవారు. దీంతో ఆ తాండాలను పంచాయతీలుగా మార్చాం. ఆర్థికంగా అండగా నిలిచాం. గిరిజనులను ఎమ్మెల్యేలు, మంత్రులను చేశాం. ఉమ్మడి రాష్ట్రంలో వరంగల్‌కు చెందిన చందూలాల్‌ను మొదటిసారిగా మంత్రిని చేశాం. గిరిజనుల హక్కులను కాపాడతామని, గిరిజనుల అస్థిత్వాన్ని కాపాడటమంటే భారత సంస్కృతిని కాపాడటమే అని అన్నారు. అరకు కాఫీ సహా ఇతర గిరిజన ఉత్పత్తులకు అంతర్జాతీయ గుర్తింపునకు కృషి చేస్తామని తెలిపారు. గిరిజన ఉపాధ్యాయ పోస్టులు స్థానికులకే దక్కేలా కృషి చేశామని అన్నారు. జీవో నెం.3 పునరుద్ధరణకు కృషి చేస్తామని వెల్లడించారు. గిరిజన ప్రాంతాల్లోని ఆస్తులపై గిరిజనులకే హక్కు ఉండాలనేది తమ ఆలోచన అని తెలిపారు.

# హైదరాబాద్‌లో గంజాయ్ ముఠాపై టాస్క్‌ఫోర్సు దాడి

## ఐదుగురి అరెస్టు-మరో ముగ్గురికి నోటీసులు జారీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** ఆర్టీసిక్రాస్ రోడ్స్‌లో గంజాయి విక్రయిస్తున్న ముఠాపై శనివారం నగర టాస్క్‌ఫోర్సు పోలీసులు దాడి చేశారు. ముందస్తుగా అందిన సమాచారం ఆధారంగా రామ్‌నగర్ రిసాలా ప్రాంతానికి చెందిన మహ్మద్ సిద్దిక్(23), మహ్మద్ షోయబ్(25), రిసాలకు చెందిన మహ్మద్ నసీర్(20), బేగంపేటకు చెందిన పీకా జతిన్ అలియాస్ బ్రేవో(21)లు ఆర్టీసిక్రాస్‌రోడ్స్ బస్‌భవన్ ఎదురుగా ఉన్న రోడ్డులో గంజాయి సేవించడానికి గూమికూడి మత్తుపదార్థాల కోసం బేరసారాలు చేస్తున్న సమయంలో వీరందరిపై టాస్క్‌ఫోర్సు పోలీసులు దాడులు చేసి అదుపులోకి తీసుకుని చిక్కడపల్లి పోలీసులకు అప్పగించారు. అనంతరం పోలీసులు ఐదుగిరిని కోర్టులో హాజరు పర్చగా రిమాండ్‌కు తరలించారు. కాగా మరో ముగ్గరు అయిన బేగంపేట ప్రాంతానికి చెందిన పీకా ఆర్య(19), మహ్మద్ ఫర్దీన్ ఖాన్(20), తిరుమలగిరి ప్రాంతానికి చెందిన షిగ్గరి విగ్నేష్(26)లకు నోటీసులు జారీ చేసినట్లు ఇన్‌స్పెక్టర్ రాజూనాయక్ వివరించారు. అరెస్టు అయిన వారి వద్ద నుంచి రూ.12వేల 270 విలువ చేసే 300గ్రాముల గంజాయి, రెండు ద్విచక్ర వాహనాలు, తొమ్మిది సెల్‌ఫోన్లు సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ రాజూనాయక్ మాట్లాడుతూ ఎవరైనా గంజాయి, ఇతర మత్తుపదార్థాలను సేవించినా, విక్రయించినా చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.

# వంశీ ఫోన్ ఏమైంది?

>> కోట్లును అదుపులోకి తీసుకుంటే ఈ కేసులో పూర్తి వివరాలు తెలిసే అవకాశం ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 16-02-2025, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
చవితి రా.2.17
హస్త తె.4.30
వర్జ్యం : ఉ.11.03-12.50
దు.సా.4.41-5.27
శుభసమయం : ఉ.7.00-8.00
సా.6.30-7.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. విందు, వినోదాలు.

**వృషభం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. ప్రయాణాలు.

**మిథునం:** కొత్త మిత్రులు పరిచయమై సహాయ సహకారాలు అందిస్తారు.

**కర్కాటకం :** ఉద్యోగావకాశాలు పొందుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**సింహం:** ధనవ్యయం పెరుగుతుంది. వృత్తి, వ్యాపారాలలో ఆటుపోట్లు తప్పవు.

**కన్య :** పనులలో తొందరపాటు వద్దు. శ్రమాధికం అవుతుంది.

**తుల :** భాగస్వామ్య వ్యాపారాలు ఆశాజనకంగా సాగవు. పుణ్యక్షేత్రాల సందర్శనం.

**వృశ్చికం:** ఉద్యోగాలలో ఊహించని మార్పులు వుంటాయి. వివాదాలకు దూరం.

**ధనుస్సు:** పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ధనలాభం.

**మకరం:** సోదరుల నుండి శుభవార్తలు అందుకొంటారు. కొత్తవస్తువుల సేకరణ.

**కుంభం:** నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. విందు, వినోదాలు.

**మీనం :** ఉద్యోగాలలో అనుకోని బదిలీలు వుంటాయి. శ్రమాధికం.

–శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

16-02Pg3exHMNWJQECT.qxd:16-02Pg3exHMNWJQECT.qxd 1/1/02 6:59 AM Page 1





## తప్పుచేసిన అధికారులకు చట్టపరంగా శిక్షలు: మంత్రి లోకేష్

**విజయవాడ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎస్సీ యువకుడిని కిడ్నాప్ చేసినందుకే వల్లభనేని వంశీ జైలుకెళ్లారని మంత్రి లోకేశ్ అన్నారు. ఈ కేసులో అన్ని వాస్తవాలు బయటకు వస్తాయన్న ఆయన చట్టపరంగా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. తప్పు చేసిన వైకాంగ్రెస్ పార్టీ నేతలు, అధికారులను చట్టపరంగా శిక్షిస్తామని యువగళంలో రెడ్ బుక్ చూపించి చెప్పామన్నారు. తెలుగుదేశం నాయకుల్ని గత ఐదేళ్లలో చట్టాలు ఉల్లంఘించి ఇబ్బందిపెట్టిన వారిపట్ల రెడ్ బుక్ అమలవుతుందని తెలిపారు. 2019-24 మధ్య సాగిన అరాచకపాలను ప్రజలందరికీ తెలుసన్నారు. ప్రజాసమస్యలపై పోరాడుతుంటే అడుగడుగునా ఇబ్బందులు పెట్టి చంద్రబాబు బయటకు రాకుండా ఇంటి గేటుకు తాళ్లు కూటా కట్టారని గుర్తు చేశారు. ప్రెస్‌మీట్‌లు పెట్టి ప్రభుత్వ అక్రమాలను నిలదీస్తే అక్రమ కేసులు పెట్టడం, పార్టీ కార్యాలయాలపై దాడులు చేశారని నారా లోకేశ్ దుయ్యబట్టారు. కిడ్నాప్ కేసులో మాజీ ఎమ్మెల్యే, వైకాంగ్రెస్ నేత వల్లభనేని వంశీ అరెస్టుపై ఏపీ విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. వైకాంగ్రెస్ పార్టీఅధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ నేతలు రెచ్చిపోయారని లోకేశ్ మండిపడ్డారు. ఇష్టమెచ్చినట్లు వ్యవహారించి ప్రజలు, ప్రతిపక్ష నేతలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారన్నారు.

## గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న సాంకేతిక శాఖ ఉన్నతాధికారులు



**విజయవాడ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త ప్రతినిధి:** అత్యున్నత స్దాయి ఉపాధి అవకాశాలు పొందడానికి పాలిటెక్నిక్ కోర్సులు సహకరిస్తాయని పలువురు అధికారులు వెల్లడించారు. ఈ కోర్సులు పూర్తయిన తరువాత వెంటనే మంచి ఉద్యోగం లభించే అవకాశం ఉందన్నారు. పాలిసెట్ 2025, గోడ పత్రికను సాంకేతిక విద్యాశాఖ కార్యాలయంలో ఉన్నత విద్య నైపుణ్యా శిక్షణ కార్యదర్శి కోన. శశిధర్, సాంకేతిక విద్యాశాఖ డైరెక్టర్ జి. గణేష్ కుమార్, కళాశాల విద్యాశాఖ డైరెక్టర్ నారాయణ భగత్ గుప్తా ,పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వి. విజయరామరాజు సాంకేతిక విద్యాశాఖ ఉన్నతాధికారులు రాష్ట్ర సాంకేతిక శిక్షణ మండలి అధికారుల సమక్షంలో ఆవిష్కరించారు. ఇందులో పాలిటెక్నిక్ విద్య ప్రత్యేకతలు ప్రయోజనాలు, పాలిటెక్నిక్ విద్య అనంతరం ఇతర ఉద్యోగ విద్యా అవకాశాలు గురించి పొందుపరచడం జరిగింది. పాలిటెక్నిక్ విద్యను అభ్యసించి ప్రాంగణ నియామకాల ద్వారా ప్రముఖ బహుళ జాతి కంపెనీలో అత్యుత్తమ వేతనాలతో ఉద్యోగం పొందిన కొంతమంది విద్యార్థుల విజయాలను మరియు ఇతర ఉపకాల వేతనాల ప్రయోజనాలను కూడా ప్రస్తావించడం జరిగినది. క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న అధికారులు అంతా పాలిటెక్నిక్ విద్యను ప్రమోట్ చేస్తూ మాట్లాడారు. ఈ కోర్సుల్లో చేరడానికి పాలిసెట్‌ను రాయాలన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి : మంత్రి రాంప్రసాద్

**రామాపురం, లక్కిరెడ్డిపల్లి; ఫిబ్రవరి 15, ప్రభాత వార్త** స్వచ్ఛరహితంగా రూపొందించేందుకు స్వచ్ఛ ఆంధ్రస్వచ్ఛ దివస్‌కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర రవాణా మరియు యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. మండలంలోని నల్లగుట్టపల్లి పంచాయతీ లో శనివారం స్వచ్ఛభారత్ స్వచ్ఛ్ ఆంధ్ర స్వేచ్ఛ దివస్ కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఇంటి పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాలు పరిశ్రమలు క్రీడ మైదానాల పరిసరాలలో ఉన్న చెత్తను, ప్లాస్టిక్ ను తొలగించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిశుభ్రమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతూ, దేశంలో అగ్రస్థానంలో నిలిపే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర గా తీర్చిదిద్దాలన్నారు. ఈ క్రమంలో ప్రతినెలా మూడో శనివారం ఖిస్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్‌ఖి కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాల న్నారు. ముఖ్యంగా నివాస ప్రాంతాలలో పోగవు తున్న చెత్తను సమర్థవంతంగా తొలగించడమే కాకుండా, తడి, పొడి, ప్రమాదకర వ్యర్థాలు విడివిడిగా వేరు చేయడం ముఖ్యమన్నారం. ఇందులో భాగంగా ఆకుపచ్చ డస్ట్ బిన్ లో తడి చెత్తను, నీలం రంగు డస్ట్ బిన్ లో పొడి చెత్తను, ఎరుపు రంగు డస్ట్ బిన్ లో ప్రమాదకర, రసాయనిక వ్యర్థా లను వేసి... చెత్త సేకరణకు వచ్చే పారిశుద్ధ కార్మికులకు అంద జేయాలని సూచించారు. పరిశుభ్రత పెంపొందించడానికి ప్రజలందరూ దీనిని తప్పనిసరిగా అల వాటు చేసుకోవాలని అన్నారు అన్నమయ్య జిల్లాను స్వచ్ఛ జిల్లాగా రూపొందించడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని డిఆర్‌ఓ పేర్కొన్నారు. అనంతరం పాల్గొన్న వారందరి చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గాలివీటి సురేంద్ర రెడ్డి,దేవ రెడ్డి, చెన్న కృష్ణ రెడ్డి, రామకృష్ణ గౌడ్ ,ఆంజనేయ రెడ్డి, శ్రీనివాసులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ రెడ్డి నాయకులు తదితరులు పాలోన్నారు.



నల్లగుట్ట పల్లెలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రవాణా మరియు యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.

## మహిళా భద్రత, సంక్షేమానికి కీలక చర్యలు : మంత్రులు అనిత, సంధ్యారాణి

### సచివాలయ మహిళా పోలీసుల వినియోగంపై సమీక్ష

విజయవాడ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త ప్రతినిధి: హోంమంత్రి అనిగ , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి నేతృత్వంలో సచివాలయ మహిళా పోలీసుల వినియోగంపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మహిళా భద్రత, శిశు సంక్షేమం , లైంగిక వేధింపుల నివారణ, బాల్య వివాహాల నియంత్రణ వంటి పలు కీలక అంశాలను సమగ్రంగా చర్చించారు. మహిళల సాధికారిత భద్రతను బలోపేతం చేసే కార్యక్రమం . మహిళా పోలీసులను సమర్థవంతంగా వినియోగించడం ద్వారా మహిళలకు మరింత రక్షణ. మహిళలు అనుభవించే హింసకు తక్షణ సహాయం అందించేందుకు ఏర్పాటు. పోలీస్ లాయర్లు కౌన్సిలర్లు వైద్య సేవలు-అన్నీ ఒకే చోట. మహిళా హాస్టల్స్ బాలికల వసతి గృహాల్లో భద్రతా ప్రమాణాలు పెంపు. వేధింపులు, అక్రమ కార్యకలపాల నిరోధానికి చర్యలు. బాలల హక్కులపరిరక్షణకు ప్రత్యేకంగా పోలీస్ యూనిట్ల ఏర్పాటు బాలలపై జరుగుతున్న హింస, వేధింపులను అరికట్టే చర్యలు. బాల్య వివాహాలను పూర్తిగా నియంత్రించేందుకు కఠిన చట్టాల అమలు. ఈ సమీక్ష ద్వారా మహిళా పోలీస్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా వినియోగించడం, మహిళలు పిల్లల భద్రతకు కట్టుబడటం , అధికారులు సమర్థవంతమైన పాలన అందించేందుకు చర్యలు తీసుకోవడం లాంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మంత్రి సంధ్యారాణి నాయకత్వంలో మహిళా సంక్షేమానికి మరింత ప్రాధాన్యత ఇస్తూ, సమాజంలో సురక్షిత వాతావరణాన్ని నెలకొల్పే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.



మంత్రులు అనిత ,సంధ్యారాణి

## చిరుతల సంచారం!

### - రాత్రి 9.30గంటల తరువాత నడకమార్గం క్లోజ్

### - మధ్యాహ్నం 2గంటల తరువాత పిల్లలకు అనుమతినో

**తిరుమల,ఫిబ్రవరి 15ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిప్రారంభానికి ముందే అలిపిరి కాలిన డకమార్గంలో,తిరుమల ఘాట్‌రోడ్లపై చిరుతల సంచారం ఉండటంతో భక్తుల భద్రతకు టిటిడి అన్ని జాగ్రత్తలు తీసుకుంది. అలిపిరి కాలినడక మార్గంలో 12ఏళ్ళలోపు పిల్లలను మధ్యాహ్నం 2గంటల తరువాత అనుమతించకూడదని నిర్ణయించారు. రాత్రి 9.30గంటల తరువాత పూర్తిగా నడకమార్గాన్ని మూసివేస్తారు. శనివారం ఉదయంనుండి 70మందినుండి వందమంది భక్తులను గుంపుగా భద్రత సిబ్బంది నడుమ నడకమార్గంలో అనుమతిస్తున్నారు. చిరుతల సంచారం మొదలవడంతో టిటిడి విజిలెన్స్, అటవీశాఖ సిబ్బంది గస్తీని ముమ్మరం చేశారు. గతంలో నడకమార్గంలో ఎదురైన అనేక విషాద సంఘటనలు, చిన్నారులపై దాడి వంటి ఘటనలతో టిటిడి ముందుగానే అప్రమత్తమైంది. కాలినడక భక్తుల భద్రతకు ప్రధానమైన అంశాలపై దృష్టి సారించారు. చిరుతపులుల సంచారం ఉన్న అలిపిరి కాలినడక మార్గంలో 7వ మైలు నుండి మొదటిఘాట్‌రోడ్డు కలిసే లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు అలర్ట్‌జోన్‌గా టిటిడి ప్రకటించింది. గురువారంరాత్రి చిరుతపులి ఘాట్‌లో 7వ మలుపువద్ద కనిపించడంతో భక్తులు భయంతో పరుగులుతీశారు. దీంతో ముందుగానే టిటిడి అధికారులు అలిపిరి నడకమార్గంలో గాలిగోపురం వరకు, గాలిగోపురం నుంచి 7వ మైలు వరకు, లక్ష్మీనరసింహస్వామి ఆలయం మార్గంలో సిసి కెమెరాల పుటేజీని మరింత నిశితంగా గమనిస్తున్నారు. చిరుత సంచారంతో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పూర్తిగా రాత్రివేళ నడకమార్గాన్ని మూసివేసి ఉదయం 5గంటలకు తెరుస్తారు. శేషాచలంఅటవీప్రాంతంలో చిరుతలు సంచారం పెరగడంతో కాలినడక భక్తుల భద్రతలో భాగంగా చిన్నారుల భద్రతపై మరింతగా ఫోకస్‌పెట్టింది. ఉదయం 5గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకే 12ఏళ్ళలోపు చిన్నపిల్లలున్న తల్లిదండ్రులను అలిపిరి నడకమార్గం, శ్రీవారిమెట్టుమార్గాల్లో అనుమతిస్తారు. రాత్రి 9గంటల వరకు నడకదారి భక్తులను వందమంది లెక్కన గుంపుగా భద్రత సిబ్బంది గట్టి బందోబస్తు నడుమ అనుమతించేలా నిర్ణయించారు. చిరుత పులులు, వన్యమృగాలు సంచారం తగ్గి, పరిస్థితులు చక్కబడే వరకు ఈ నిర్ణయాలు అమలులో ఉంటాయి. ప్రతిరోజూ అలిపిరి కాలినడక మార్గంలోనే 25వేలమంది వరకు భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా కొండకు చేరుకుంటున్నారనేది టిటిడి వర్గాల సమాచారం.

# తిరుమల సమాచారం

## స్వచ్ఛ తిరుమలకు సహకరించాలి

### - రెండునెలల్లో 40వేల మెట్రిక్‌టన్నుల వ్యర్థాలు తరలింపు

**తిరుమల,ఫిబ్రవరి 15ప్రభాత వార్తప్రతినిధి:** పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమలను స్వచ్ఛతిరుమలగా తీర్చిదిద్దుతున్న తిరుమల తిరుపతి దేవస్థానం అందుకు తగ్గట్లు భక్తులు కూడా స్వచ్ఛ తిరుమలకు సహకరించాలని టిటిడి అదనపు ఇఓ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి పిలుపునిచ్చారు. వ్యర్థాల నిర్వహణలో దేశంలోనే ఇతర ఆలయాలకు తిరుమల ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. మూడవ శనివారం స్వచ్ఛఆంధ్ర ప్రతిజ్ఞలో భాగంగా తిరుమలలో టిటిడి అధికారులతో కలసి అదనపు ఇఓ వెంకయ్యచౌదరి ప్రతిజ్ఞ చేశారు. స్వచ్ఛత నాగరికతకు ,సంస్కృతికి ప్రతిబింబమన్నారు. ఎక్కడైతే స్వచ్ఛత బాగుంటుందో అక్కడ పరిపాలన, క్రమశిక్షణ బాగున్నట్లు అన్నారు. ప్రతినెలా మూడవశనివారం స్వచ్ఛతిరుమల కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. తిరుమలలో స్వచ్ఛత కోసం ఇప్పటికే అనేక కార్యక్రమాలుచేపట్టామన్నారు. తిరుమలలో 24గంటలూ 1,200మంది సిబ్బంది నిరంతరాయంగా పరిశుభ్రత కోసం పనిచేస్తున్నారన్నారు. టిటిడి ఆరోగ్యవిభాగం ఎప్పటికప్పుడు పారిశుధ్యాన్ని పర్యవేక్షిస్తుందని ఆయన తెలిపారు. తిరుమల డంపింగ్‌యార్డులో పేరుకుపోయిన 2లక్షలు టన్నుల చెత్తను ఎరువుగా మార్చినట్లు తెలిపారు. 40వేల మెట్రిక్ టన్నుల లెగసీ వ్యర్థాలను రాబోయే రెండునెలల్లో పూర్తిస్థాయిలో తొలగిస్తామన్నారు. తిరుమలలో రోజుకు 78మెట్రిక్ టన్నుల తడి, పొడిచెత్త ప్రోగవుతోందన్నారు. ఐఓసిఎల్ ప్లాంట్ ద్వారా జూన్‌నెల నుండి 45మెట్రిక్ టన్నుల తడిచెత్తతో 1.5టన్నుల మెట్రిక్ టన్నుల గ్యాస్ ఉత్పత్తిచేసి తిరుమలలోని తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో వినియోగించుకోనున్నట్లు చౌదరి తెలిపారు. రథసప్తమిరోజు పారిశుధ్యంపై భక్తులు 97శాతం సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. భక్తులు స్వచ్ఛతిరుమలకు సహకరించాలని, చెత్తను వేరుచేసి సూచించిన చెత్తకుండీల్లో వేయాలన్నారు. అనంతరం స్వచ్ఛతిరుమల ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఓ లోకనాథం, సిపిఆర్‌ఓ డాక్టర్ తలారి రవి, ఇఇ సుబ్రమణ్యం, ఆరోగ్యఅధికారి మధుసూదన్, యూనిట్ ఆఫీసర్ త్యాగరాజు పాల్గొన్నారు.



## శ్రీవారి సేవలో సెల్‌కాన్ సంస్థ ఎండి గురుస్వామినాయుడు

**తిరుమల,ఫిబ్రవరి 15ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని శనివారం ఉదయం సెల్‌కాన్‌గ్రూప్ సంస్థ ఎండి గురుస్వామినాయుడు దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. వేదాశీర్వచనం అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## గత ప్రభుత్వంలో అదానీతో చేసుకున్న భూ కేటాయింపులు రద్దు చేసుకోండి

### - ఎమ్మెల్యేల పనితీరుపై దృష్టి పెట్టండి - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**అనంతపురం, ఫిబ్రవరి 15, (ప్రభాతవార్త బ్యూరో)** గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పారిశ్రామికవేత్త గౌతమ్ అదానితో చేసుకున్న భూ కేటాయింపుల ఒప్పందం, సోలార్ విద్యుత్ సరఫరా అగ్రిమెంట్లు రద్దు చేసుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కె. రామకృష్ణ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. రాష్ట్రంలో ఎమ్మెల్యేల పనితీరు పై దృష్టి పెట్టాలని, క్షేత్రస్థాయిలో పరిస్థితులను సరిచేయాలని ఆయన సీఎంకు విజ్ఞప్తి చేశారు. శనివారం అనంతపురం సిపిఐ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కేంద్రంలో నరేంద్ర మోడీ రాష్ట్రంలో నాటి సీఎం జగన్ను బురిడీ కొట్టించి రూ.1750 కోట్ల లంచమిచ్చి 2వేల ఎకరాల భూములను అప్పనంగా కొట్టేసిన గౌతమ్ ఆదానిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు . గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు , నేటి ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సదరు గౌతమ్ అదానిపై కేసు పెట్టి విచారణ చేయాలని డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. 25 ఏళ్లపాటు రూ.1.10 లక్షల కోట్ల విద్యుత్ ఛార్జీలు వినియోగదారులపై అదనపు భారాన్ని మోపడానికి చేసుకున్న అగ్రిమెంట్ రద్దు చేసుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ కి సరఫరా చేసే విద్యుత్ కోసం రాజస్థాన్లో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేస్తే అక్కడివారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తారే కానీ, ఆంధ్రప్రదేశ్లో నిరుద్యోగ ఉపాధి సంగతి ఏమిటని ప్రశ్నించారు. ఆదానితో జరిగిన అగ్రిమెంట్లు, కేటాయింపులు రద్దు చేస్తే ఇక్కడ ప్రజలకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు పనితీరుపై చంద్రబాబు దృష్టి సారించాలని తాను ఒక్కడే కష్టపడితే రాష్ట్రం, ఇక్కడి ప్రజలు బాగుపడరని క్షేత్రస్థాయిలో జరుగుతున్న తతంగాన్ని సరి చేసుకోవాలని సూచించారు. కమ్యూనిస్టులుగా తాము సలహాలు ఇస్తున్నామని వాటిని పాటించకపోతే చంద్రబాబు ప్రభుత్వానికే చెడ్డ పేరు వస్తుందని గుర్తు చేశారు. కేంద్రం ప్రస్తుతం ప్రవేశ పెట్టిన బడ్జెట్ రైతాంగానికి, సాదారణ ప్రజలకు ఒరిగేదేమీ లేదని మధ్య తరగతి ఉద్యోగులకు మాత్రము కొంతమేరకు ఉపశమనం ఉన్నప్పటికీ రైతులు పండించిన పంటలకు గిట్టుబాట ధర కల్పించడంపై తీవ్ర నిరాశకు గురి చేసిందన్నారు.



## శివరాత్రి సంబరాలకు కంచిపీఠాధిపతికి ఆహ్వానం

### తమిళనాడు ముఖ్యమంత్రికిస్వాగతం

**శ్రీకాళ హస్తి,ఫిబ్రవరి 15 ప్రభాత వార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయంలో ఈ నెల 21 నుంచి ప్రారంభం అయ్యే మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలకు ఓ వైపు శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి మరో వైపు ఇఓ టి.బాపిరెడ్డి, మరో వైపు డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి వారి సిబ్బంది పొరుగు రాష్ట్రాల నాయకులను ఆహ్వానాల్లో పరుగులు తీస్తున్నారు. శనివారం తమిళనాడులోని నాయకులు,పీఠాధిపతులకు ఆహ్వానాలు అందించారు. డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి వేదపండితులు కంచికామకోటటి పీఠాధిపతి విజయేంద్రసరస్వతికి ఆహ్వానించారు. డెప్యూటీ ఇఓతో పాటు వేదపండితులు మారుతీశర్మ, శివప్రసాద్‌శర్మలు, ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్‌గురుకుల్, శివప్రసాద్ శర్మ వెంటరాగా ఆహ్వానించారు. శివయ్య ప్రసాదాలను స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు. పీఠాధిపతి ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించాలని దేశ వ్యాప్తంగా గుర్తింపు రావాలని పీఠాదిపతి ఆశీర్వదించారు. కాగా శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి చెన్నైలో అధికార ప్రతిపక్ష సభ్యుల ఆహ్వానాల్లో తలమునకలై ఉన్నారు. ఉదయం నుంచి తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌ను ఆహ్వానించారు. అలాగే దయానిధి మారన్‌ను ఆహ్వానించారు. రాజకీయ రంగంలో తిరుగులేని పార్టీలుగా మారుతున్న నాయకులకు ఆహ్వానించారు. కాగా వైద్యరంగంలో దిగ్గజంగా ప్రజాసేవలో ముందంజలో ఉంటూ శ్రీకాళహస్తీశ్వరాలయానికి ఎనలేని సేవలు, దానాలు అందించిన అపోలో చైర్మెన్ ప్రతాప్‌రెడ్డి సిని ఎంఎల్‌ఏ సుధీర్‌రెడ్డి స్వయంగా కలసి ఆహ్వానించారు. ఆయన నుంచి ఆశీర్వచనాలు అందుకున్నారు. ఆహ్వానాలు అందుకున్న నాయకులు ఎంతో సంతోషపడ్డారు. మొదటి సారి ఓ ప్రజా ప్రతినిధి స్వయంగా వచ్చి ఆహ్వానించటంతో ప్రత్యేక గుర్తింపు వచ్చింది. ఇప్పటికే హైదరాబాదులో సినీ ప్రముఖులను రాజకీయ నాయకులను, విజయవాడలో కూటమి ప్రభుత్వంలోని భాగస్వాములకు ఆహ్వానించారు. ఢిల్లి వెళ్ళి సుమారు20 మంది మంత్రులకు ఆహ్వానించారు.



కంచిపీఠాదిపతి విజయేంద్ర సరస్వతి,తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌కు ఆహ్వానాలు అందిస్తున్న దృశ్యం

## కూరగాయలు,మిర్చి ధరల స్థిరీకరణకు పటిష్ట చర్యలు

### - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్

**విజయవాడ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పచ్చిమిరప,ఎండు మిరప పంటలు సహా వంగ,టమాటా తదితర కూరగాయలు ధరల స్థిరీకరణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చెప్పారు.కూరగాయలు,ఇతర పంటల ధరల మానిటరింగ్ పై శనివారం విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి వ్యవసాయ,మార్కెటింగ్, పౌర సరఫరాలు,మార్క్ ఫెడ్ శాఖల అధికారులతో వీడియో సమావేశం నిర్వహించి ప్రస్తుతం ఆయా పంటలకు మార్కెట్లో రైతులకు అందుతున్న ధరల వివరాలను సమీక్షించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా పంటలు పండించిన రైతులకు కనీస ధర వచ్చేలా చూడడంతో పాటు వినియోగదారులకు కూడా కనీస ధరలకు అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత ఉందని అన్నారు.ఆరుగాలం శ్రమించి పండించిన రైతుకు ఎట్టి పరిస్థితుల్లోను పంటకు కనీస మద్ధత్తు లభించాలని ఆదిశగా ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు,వ్యవసాయ,మార్కెటింగ్, పౌర సరఫరాలు,మార్క్ ఫెడ్ అధికారులు సమన్వయంతో పనిచేసి టమాటా,వంగ తదితర కూరగాయలు,పచ్చిమిరప,ఎండు మిరప పండించే రైతులకు తగిన కనీస ధర లభించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధరల హెచ్చు తగ్గులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అటు రైతులకు ఇటు వినియోగ దారులకు ఇబ్బందులు లేని రీతిలో ధరలు ఉండే విధంగా చూడాలని సిఎస్ ఆదేశించారు. మార్కెట్ ఇంటర్వెన్సన్ కింద అధిక ఉత్పత్తులు గల ప్రాంతాల్లో ధరలు పడిపోవడం సరఫరా లేని చోట్ల అధిక ధరలు అధికంగా ఉండే పరిస్థితులు ఉంటాయని కావున అలాంటి సందర్భాల్లో నుండి ఉత్పత్తి తక్కువ ఉన్న ప్రాంతాలకు ముఖ్యంగా రైతు బజారులకు తరలించడం ద్వారా కొంత వరకూ ధరల స్థిరీకరణకు అవకాశం ఉంటుందని ఆదిశగా తగిన చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు. అగ్రివాచ్ తో పాటు రియల్ టైమ్ గవర్నెన్స్ అనుసంధానంతో ఎప్పటికప్పుడు కూరగాయలు ధరలను పర్యవేక్షించాలని ఆదేశించారు. కనీస మద్ధత్తు ధర రాని పరిస్థితులు నెలకొన్నప్పుడు మార్కెట్ ఇంటర్వెన్సన్ కింది ప్రభుత్వ పరంగా ధరల స్థిరీకరణ కింద రైతులను ఆదుకోవడం తోపాటు వినియోగ దారులకు కూడా కనీస ధరలకు అందుబాటులో ఉండేలా చూడాల్సిన అవసరం ఉందని సిఎస్ స్పష్టం చేశారు. రైతు బజారులు చురుగ్గా వ్యవహారించేలా చర్యలు ధరల సమర్థవంతంగా ఉండాలన్నారు.



# క్రమశిక్షణతోనే ప్రమాదాలకు అడ్డుకట్ట

### శిరస్త్రాణం ధరించడం ఒక ఫ్యాషన్ గా మారాలి : కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ

**విజయవాడ .ఫిబ్రవరి15,ప్రభాతవార్తప్రతినిధి:** రహదారులపై జరిగే ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోకుండా రహదారుల భద్రత, రవాణా శాఖల సూచించిన నిర్దిష్ట ప్రమాణాలు పాటించటం తో పాటు ద్విచక్ర వాహన దారులు హెల్మెట్లను తప్పనిసరిగా ధరించి ఎన్టీఆర్ జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు భాగస్వాములు కావెన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ అన్నారు. 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల ముగింపు కార్యక్రమం స్ధానిక ఎన్జీఓ హోమ్ లో శనివారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ మాట్లాడుతూ రహదారులపై వాహనాలతో ప్రయాణించే సందర్భంలో జరుగుతున్న ప్రమాదాల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలు కూడా తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్న విషయం ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. చాలామంది వాహనదారులు తనకేమి ప్రమాదం జరగదు... తాను రోడ్డుపై చాలా జాగ్రత్తగా ఉంటాను అనే భ్రమలో ఉంటారన్నారు. కానీ ప్రమాదాలు అనేవి ఎప్పుడైనా.. ఎవరికైనా జరగవచ్చు అనే స్పృహను కలిగి ఉండటం తప్పనిసరి అన్నారు. రహదారులపై వాహనదారుల భద్రతపై నిరంతరం అవగాహన ప్రచార కార్యక్రమాలు జిల్లా రవాణా, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో ప్రమాదాలు జరిగే ఎన్నో ప్రాంతాలను గుర్తించి ప్రమాద నివారణ కోసం రహదారుల మరమ్మత్తులు చేయడంతో పాటు ప్రమాదాలు జరిగే ప్రాంతా లలో హెచ్చరిక బోర్డులను సైతం ఏర్పాటు చేశామన్నారు. అయినప్పటికీ కొంతమంది బాధ్యత లేని పౌరులు చేస్తున్న తప్పుల కారణంగా కొన్ని అవాంఛిత ప్రమాదాలు జరుగు తున్నాయని తెలిపారు. ఒక ప్రమాదం జరిగితే ఆ ఒక్క వ్యక్తి కాకుండా అతనిపై ఆధారపడిన ఎన్నో జీవితాలు ప్రభావితం అవుతాయని పేర్కొన్నారు. గత నెల రోజులుగా జిల్లా వ్యాప్తంగా వివిధ కళాశాలల్లో నిర్వహించిన అవగాహన సదస్సులలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులు ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వినియోగ ఆవశ్యకతను గురించి ప్రచారం చేయాలన్నారు. ఇప్పటివరకు రవాణా, పోలీస్ శాఖల అధికారులు నిర్వహించిన అవగాహన సదస్సులతో 100 హెల్మెట్ ధారణ సాధిం చాలన్నారు. రవాణా, పోలీస్ శాఖల సంయుక్తంగా హెల్మెట్ ధరించని వారిపై. చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల ముగింపు కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ

ప్రస్తుతంఉన్న పోటీ ప్రపంచంలో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లవాడికి ఏదిఇష్టమో తెలుసుకోకుండా వాళ్ల పిల్లలను ఇంజినీర్‌నుచేయాలని, డాక్టర్‌గా చేయాలని భావిస్తున్న పిల్లలకు ఇష్టం లేకపోయినా వారిని ఆయా కోర్సులోలచేర్పిస్తున్నారు. తీరా విద్యార్థులు ఆయా కోర్సుల్లో చేరిన తరువాత తాము ఆ కోర్సుపట్ల శ్రద్ధచూపలేక ఫెయిలవుతారు. దీంతో తల్లిదండ్రుల మందలింపులు, ఇతర విద్యార్థుల మాటలమూలంగా విద్యార్థులు కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. పరీక్షలకు ముందు ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు వ్యవహరిస్తున్నతీరు మూలంగా కూడా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. తమపిల్లలను ప్రైవేటు, కార్పొరేట్ సంస్థల్లో చేర్పించినప్పటికీ ఆయా విద్యాసంస్థలు నిర్దేశించిన ఫీజులను సకాలంలో చెల్లించలేకపోతున్నారు. దీంతో విద్యార్థులను యాజమాన్యాలు పరీక్షలకు ముందుమొత్తం ఫీజును చెల్లిస్తేనే హాల్‌టికెట్లను ఇస్తామని చెబుతున్నారు. కొన్ని యాజమాన్యాలు విద్యార్థులను తోటి విద్యార్థుల ముందు అవమానపరిచే విధంగా మాట్లాడుతుండటంతో తట్టుకోలేక, విద్యా సంస్థల వేధింపులను భరించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రెండు మూడు రోజుల క్రితం ఇటువంటి ఘటనలే తెలంగాణ రాష్ట్రంలో రెండు జరిగాయి. మార్చి 1నుంచి మొద లయ్యే వార్షికపరీక్షలు ఏప్రిల్ నెలాఖరు వరకు కొనసాగనున్నాయి. టెన్త్, ఇంటర్ విద్యార్థుల బోర్డు పరీక్షతోపాటు 1నుంచి 9వ తరగతి విద్యార్థులకు నిర్వహించే వార్షికపరీక్షలు, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, మెడికల్, ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల సెమిస్టర్ పరీక్షల వరకు చూస్తే ఏప్రిల్ వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. ఏప్రిల్, మేనెలల్లో జాతీయ స్థాయిలో నిర్వహించే జేఈఈ మెయిన్ రెండో విడత, అడ్వాన్స్‌డ్, నీట్, సీయూఈటీతోపాటు రాష్ట్రాల్లో నిర్వహించే కామన్ ఎంట్రన్స్ టెస్టులు వరకు చూస్తే మే31వరకు వివిధ పరీక్షలు జరగనున్నాయి.

# పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు

**నాగమణీంద్ర పల్లాపు**

రాష్ట్రంతోపాటు దేశంలోని విద్యార్థులు పరీక్షల కోసం సిద్ధమవుతున్నారు. మార్చి నుంచి మొదలు పెడితే మే చివరి వరకు వివిధ పరీక్షలు దేశవ్యాప్తంగా జరగనున్నాయి. టెన్త్, ఇంటర్ బోర్డు పరీక్షలతోపాటు వార్షిక పరీక్షలు జరగనున్నాయి. దేశవ్యాప్తంగా పరీక్షల కోసం కోట్లాదిమంది విద్యార్థులు ప్రిపేర్ అవుతున్నారు. అందులో భాగంగా సీబీఎస్‌సీ బోర్డు విద్యార్థులకు ఈ నెల 14న శుక్రవారం నుంచే టెన్త్ బోర్డు పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఇక దేశంలోని వివిధ రాష్ట్ర బోర్డులద్వారా జరిగే పరీక్షలు మార్చి నుంచి ప్రారంభం కానున్నాయి. ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్‌లో మార్చి 1నుంచి వార్షిక పరీక్షలు ప్రారంభం కానుండగా తెలంగాణలో మార్చి 5నుంచి ప్రారంభం కానున్నాయి. ఇక 10వ తరగతి విద్యార్థులకు మార్చి 21నుంచి బోర్డు పరీక్షలు జరగనున్నాయి. వారికి మార్చి 6 నుంచి ప్రీ ఫైనల్ పరీక్షలను నిర్వహించనున్నారు. ఇక 1వ తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థులకు ఏప్రిల్‌లో వార్షిక పరీక్షలను నిర్వహించనున్నారు. డిగ్రీ, పీజీ విద్యార్థులకు నిర్వహించే సెమిస్టర్ పరీక్షలను ఏప్రిల్, మే నెలల్లో నిర్వహించనున్నారు. వార్షిక పరీక్షలు ముగిసిన తరువాత ఉన్నత విద్యలో ప్రవేశాల కోసం జాతీయ స్థాయిలో నిర్వహించే జేఈఈ మెయిన్, అడ్వాన్స్‌డ్, నీట్, సీయూఈటీతోపాటు ఉన్నత విద్యామండలి నిర్వహించే వివిధ కామన్ ఎంట్రన్స్ పరీక్షలు ఏప్రిల్, మే నెలల్లో విద్యార్థుల వార్షిక పరీక్షలు ముగిసిన తరువాత నిర్వహించనున్నారు. విద్యార్థులు వార్షిక పరీక్షలు అన్నా, వాటితోపాటు ఎంట్రన్స్ పరీక్షలు అన్నా చాలా ఒత్తిడికి గురవుతూ భయంతో ఉంటారు. ఎంట్రన్స్ పరీక్షల్లో విజయం సాధించలేమనే ఆత్మన్యూనతతోపాటు ఒత్తిడి, భయంతో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అలాగే వివిధ బోర్డులు నిర్వహించే వార్షిక పరీక్షల్లో సైతం పాస్ కాలేమని తల్లిదండ్రులు తిడతారని, భయంతో సూసైడ్‌లు చేసుకునే విద్యార్థులున్నారు. కార్పొరేట్ విద్యాసంస్థల ఒత్తిడి, వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడే విద్యార్థులుకూడా ఉన్నారు. పరీక్షల ఒత్తిడి, భయంతో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడకుండా ఉండటం కోసంకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి. కేంద్రంలో అయితే గత కొన్ని సంవత్సరాలుగా ప్రధాని నరేంద్ర మోడీ ఏకంగా పరీక్ష పే చర్చ పేరుతో విద్యార్థులు నేరుగా మాట్లాడుతున్నారు. ఈ నెల 14న సీబీఎస్‌ఈ టెన్త్ పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులు పరీక్షలంటే భయపడవద్దని సూచించారు. పరీక్షల్లో ఫెయిలైనంత మాత్రాన జీవితంలో ఓడిపోయినట్టు కాదని సూచించారు. విద్యార్థులకు వారికి ఇంట్రెస్టింగ్ ఉన్న



వాటిపై ఎక్కువగా దృష్టిపెట్టాలని సూచించారు. తల్లిదండ్రులతోపాటు, ఉపాధ్యాయులు సైతం విద్యార్థులను పరీక్షలకు ఇష్టపూర్వకంగా సన్నద్ధం చేయాలని సూచించారు. పరీక్షలంటే విద్యార్థుల్లో ఉన్నభయాన్ని తొలగించేలా చూడాలన్నారు. అలాగే విద్యార్థులంటే మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉండాలని సూచించారు. పరీక్షల భయంతో ప్రాణాలను తీసుకోవడం సరైంది కాదని విద్యార్థులు బాగా పట్టుదలతో పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. ఇక రాష్ట్రప్రభుత్వాలు సైతం విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయడానికి పలురకాల చర్యలను తీసుకుంటున్నాయి. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం విద్యార్థుల్లో పరీక్షలంటే భయం పోగొట్టడానికి టెలీమానస్ అనే విధానంఅమలు చేస్తోంది. విద్యార్థులు టోల్‌ఫ్రీ నంబర్‌కి కాల్ చేస్తేవిద్యార్థులు పరీక్షలంటే భయపడకుండా ఉండేలాగా మానసిక నిపుణులతో కౌన్సెలింగ్ ఇప్పిస్తున్నారు. ఆత్మహత్యల నివారణకు మానసిక నిపుణులు చర్యలు తీసుకుంటున్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా ఉండాలని సూచిస్తున్నారు. పరీక్షలనేవి జీవితంలో ఒకపార్ట్‌గా ఉంటాయని, పరీక్షలే జీవితం కాదని చెబుతూవిద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. పరీక్షల్లో ఫెయిలైతే జీవితంలో ఫెయిలైనట్టు కాదని మరోసారి ప్రయత్నించడంలో తప్పులేదని చెబుతున్నారు. రాష్ట్రంలో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు సుమారు 62 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వప్రైవేటు విద్యాసంస్థల్లో చదువుతున్నారు. వారిలో సుమారు 5.08 లక్షల మంది ఈ ఏడాది 2024-25 విద్యా సంవత్సరంలో 10వ తరగతి వార్షిక పరీక్షలకు హాజరు కాబోతున్నారు. అలాగే రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల నుంచి సుమారు 9.75 లక్షల మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు హాజరుకానున్నారు. వీరు కాకుండా డిగ్రీలో సుమారు 6లక్షల మందికిపైగా, పీజీలోసుమారు 70వేలకిపైగా విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఇక ఇంజినీరింగ్‌లో అయితే నాలుగు సంవత్సరాలకు కలిపిసుమారు 2.50 లక్షల మందికిపైగా విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. ఇవి కాకుండా మెడికల్, ఎంబీఏ, ఎంసీఏ, బీఈడీ, లా కోర్సులు ఇలా ఇతర కోర్సులకు చెందిన విద్యార్థులు మొత్తం సుమారు 90 లక్షల మంది విద్యార్థులు ప్రతి ఏడాది వార్షిక పరీక్షలకు హాజరవుతుంటారు. విద్యార్థులు వార్షికపరీక్షలకు హాజరు కావాలంటే భయపడుతుంటారు. విద్యార్థుల్లో వార్షిక పరీక్షలతోపాటు, ఎంట్రన్స్ పరీక్షలంటే భయపడటానికి మరోకారణం ప్రశ్నాపత్రాలు లీకవడం కూడా ఒకటి. జాతీయస్థాయిలో నిర్వహించే పోటీ పరీక్షల్లో క్వశ్చన్ పేపర్ లీకైతే మరోసారి పరీక్ష రాయడానికి విద్యార్థులు ఒత్తిడికి గురవుతారు. మొదటిసారి బాగారాసిన వారు తరువాత అలాగే రాస్తారనే నమ్మకం ఉండదు. అలాగే సాధారణంగా నిర్వహించే టెన్త్, ఇంటర్ వార్షిక పరీక్షల ప్రశ్నపత్రాలు కూడా లీకవుతున్నాయి. ఇలా లీకవడంతో విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురవుతారు. వారు మొదటిసారి రాసినప్పుడు బాగా చదువుకొని రాస్తారు. ఆ తరువాత మరోసారి రాయాలంటే భయంతో మొదటిసారి రాసినట్టుగా రాయలేకపోతుంటారు. వాటితోపాటు విద్యార్థులు పరీక్షలంటే భయపడటానికి మరో కారణం తమకు ఇష్టం లేని కోర్సులోచేరడం. ప్రస్తుతంఉన్న పోటీ ప్రపంచంలో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లవాడికి ఏదిఇష్టమో తెలుసుకోకుండా వాళ్ల పిల్లలను ఇంజినీర్‌నుచేయాలని, డాక్టర్‌గా చేయాలని భావిస్తున్న పిల్లలకు ఇష్టం లేకపోయినా వారిని ఆయా కోర్సులోలచేర్పిస్తున్నారు. తీరా విద్యార్థులు ఆయా కోర్సుల్లో చేరిన తరువాత తాము ఆ కోర్సుపట్ల శ్రద్ధచూపలేక ఫెయిలవుతారు. దీంతో తల్లి దండ్రుల మందలింపులు, ఇతర విద్యార్థుల మాటల మూలంగా విద్యార్థులు కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. పరీక్షలకు ముందు ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు వ్యవహరిస్తున్నతీరు మూలంగా కూడా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. తమపిల్లలను ప్రైవేటు, కార్పొరేట్ సంస్థల్లో చేర్పించినప్పటికీ ఆయా విద్యాసంస్థలు నిర్దేశించిన ఫీజులను సకాలంలో చెల్లించలేకపోతున్నారు. దీంతో విద్యార్థులను యాజమాన్యాలు పరీక్షలకు ముందు మొత్తం ఫీజును చెల్లిస్తేనే హాల్‌టికెట్లను ఇస్తామని చెబుతున్నారు. కొన్నియాజమాన్యాలు విద్యార్థులను తోటి విద్యార్థుల ముందు అవమానపరిచే విధంగా మాట్లాడుతుండటంతో తట్టుకోలేక, విద్యా సంస్థల వేధింపులను భరించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రెండు మూడు రోజుల క్రితం ఇటువంటి ఘటనలే తెలంగాణ రాష్ట్రంలో రెండు జరిగాయి. మార్చి 1నుంచి మొదలయ్యే వార్షికపరీక్షలు ఏప్రిల్ నెలాఖరువరకు కొనసాగనున్నాయి. టెన్త్, ఇంటర్ విద్యార్థుల బోర్డు పరీక్షతో పాటు 1నుంచి 9వ తరగతి విద్యార్థులకు నిర్వహించే వార్షిక పరీక్షలు, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, మెడికల్, ఎంబీఏ, ఎంసీఏ కోర్సులసెమిస్టర్ పరీక్షలవరకు చూస్తే ఏప్రిల్ వరకు పరీక్షలుకొనసాగనున్నాయి. ఏప్రిల్, మేనెలల్లో జాతీయ స్థాయిలో నిర్వహించే జేఈఈ మెయిన్ రెండో విడత, అడ్వాన్స్‌డ్, నీట్, సీయూఈటీతోపాటు రాష్ట్రాల్లో నిర్వహించే కామన్ ఎంట్రన్స్ టెస్టులువరకు చూస్తే మే31వరకు వివిధ పరీక్షలు జరగనున్నాయి. పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు అటు ప్రభుత్వాలతోపాటు ఇటు విద్యారంగ నిపుణులు, మానసిక నిపుణులు కూడా చెబుతున్నది ఒకటే మాట పరీక్షలంటే భయపడొద్దు. పరీక్షలకు మానసిక స్థైర్యంతో సిద్ధంకావాలి. పరీక్షల్లో ఫెయిలైతే జీవితంలో ఓడిపోయినట్టు కాదని చెబుతూ ఆల్ ది బెస్ట్ చెబుతున్నారు. ●

---

మణిపూర్

# 'సుప్తా'వస్థలోకి..

**ఎ.వి.వి ప్రసాద్**

జాతుల సంక్షోభం ఒక చిన్న రాష్ట్రాన్ని అతిపెద్ద సమస్యలోకి నెట్టివేసింది. అటు కుకీలు, ఇటు మైతీలు రాష్ట్రాన్ని చెరోపక్కకు లాగడంతో అక్కడ ప్రభుత్వం పని చేయలేని పరిస్థితిలోకి జారిపోయింది. ఈ అవకాశాన్ని అన్ని రాజకీయ పార్టీలు యధాశక్తి ఉపయోగించుకొని లబ్ధిపొందాలని చూశాయి. చివరికి ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ గత ఆదివారం రాజీనామా చేయగా, గురువారం (13,ఫిబ్రవరి) విధిలేని పరిస్థితిలో రాష్ట్రపతి పాలన విధించారు. ప్రజలు ఓట్లువేసి ఎన్నుకొన్న నాయకులు అసమర్థులైతే ఆ రాష్ట్రం ఎటువంటి దుస్థితిని ఎదుర్కొంటుందో చెప్పడానికి మణిపూర్ పెద్ద ఉదాహరణ. ఒక ముఖ్యమంత్రి రాజీనామాచేస్తే, ఆయన స్థానం భర్తీ చేయడానికి అధికార పార్టీలో మరో నేత కరవయ్యారు. అటువంటి అవకాశం కోసమే ఎదురుచూసే ప్రతిపక్షానికి కూడా చేతులు కదలని పరిస్థితే ఏర్పడింది. అందుకే రాష్ట్రపతి స్వయంగా జోక్యం చేసుకొని గవర్నర్‌కు పగ్గాలందించారు. ఇదంతా రాజ్యాంగం ప్రకారం జరిగే ప్రక్రియే అనుకోవచ్చు. కానీ నిత్యం ఉద్రిక్తతల మధ్య ఏ పక్కకు వెళ్తే ఏకాలు విరుగుతుందోననే భయాల మధ్య సాధారణ ప్రజలు ఎంత కాలం జీవించాలి? సమర్థులైన నేతలను ఎన్నుకొనే అవకాశం మళ్లీ రావాలంటే ఇంకా రెండేళ్లు ఆగాలి. 2027 ఫిబ్రవరిలోగాని మళ్లీ ఎన్నికలు జరిగే అవకాశంలేదు. అప్పటి దాకా గవర్నర్ పాలనలోనే నడపడమూ కష్టమే. కొన్ని ప్రత్యేకపరిస్థితుల మధ్యఈలోగా ఎన్నికలు నిర్వహించవచ్చు. కానీ అందుకు పరిస్థితులు అనుకూలిస్తాయా? ఇంతటి పెనుసంక్షోభంలో రాష్ట్రం చిక్కుకొనడానికి ప్రధానంగా కుకీ, మైతీ జాతుల సంఘర్షణే కారణం. దాదాపు 21నెలలుగా రెండు ప్రధాన తెగలమధ్య కొట్లాట వల్ల దాదాపు 250 మంది మరణించినట్లు తెలుస్తోంది. అది అధికార లెక్క. నిజంగా మరణించినవారు దానికి మూడురెట్లు ఎక్కువే ఉండొచ్చునని అంటున్నారు. మణిపూర్‌లో ఉన్నది 'డబులింజన్' ప్రభుత్వమే. అయినా సంక్షోభాన్ని పరిష్కరించలేక రాష్ట్రపతిపాలన దాకా వచ్చారంటే దానిని ఏమనుకోవాలి! రాష్ట్రంలో తెగలమధ్య ఘర్షణలను సాక్షాత్తు సిఎం ఎగదోసినట్లుగా కూడా వార్తలు వచ్చాయి. కొద్దిరోజుల క్రితం ఈ సమాచారం వెలుగులోకి వచ్చిన తర్వాత మణిపూర్ కథ మరిన్ని ఆసక్తికరమైన మలుపులు తిరిగింది. మానవ హక్కులపై ఏర్పాటైన కుకీ సంస్థ కొట్లాటల్లో సిఎం ప్రమేయంపై ఆడియో సాక్ష్యాలున్నాయంటూ సుప్రీంకోర్టుకువెళ్లడంతో అప్పటి నుంచే బీరేన్ భవిష్యత్తుపై చీకటి ఛాయలు ఆవరించాయి. ఆ టేపులను పరిశీలించవలసిందిగా సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ (సిఎఫ్ఎస్ఎల్)ని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఆ టేపులను క్షుణ్ణంగా పరిశీలించిన ట్రూత్‌లాబ్స్ ఫోరెన్సిక్ సర్వీసెస్ అనేసంస్థ దానిలోని గొంతు 95 శాతం బీరేన్‌దేనని ధ్రువీకరించింది. సిఎఫ్ఎస్ఎల్ ఫలితం రాకుండానే బీరేన్ గుట్టు బయటపడడంతో పరువు మరింత పోయేముందే తప్పుకోవడం మంచిదని అధిష్టానం సూచించడంతో ఆయన



బీరేన్ సింగ్

రాజీనామా చేశారనీ, రెండు సంవత్సరాలుగా ఎవరెన్ని విమర్శలుచేసినా చీమకుట్టినట్లు కూడా లేని బీరేన్ హఠాత్తుగా రాజీనామా చేయడానికి అదే కారణమనీ అంటున్నారు. సిఎఫ్ఎస్ఎల్ ఫలితంలో కూడా అదేనిజమైతే ఇంతటి నరమేధానికి కారణమైన బీరేన్‌పై కూడా కఠినచర్యలే తీసుకోవలసివస్తుంది. 2023మే 23నమైతీలు,కుకీలమధ్య రాజుకొన్న ఘర్షణలు తర్వాత రోజురోజుకుపెరిగి అదుపు చేయలేని పరిస్థితికి వచ్చాయి. వాటివల్ల నిరాశ్రయులైన వారు వేలల్లో ఉన్నారు. దాదాపు 60వేలమంది ఇప్పటికి స్వస్థలాలకువెళ్లలేక సహాయక శిబిరాల్లో అల్లాడుతున్నారు. మైతీలు,కుకీలు ఎక్కడ కనిపిస్తే అక్కడే పచ్చగడ్డి సైతం భగ్గుమంటోంది. జరుగుతున్న ఘర్షణలు రెండుజాతుల మధ్యకాదనీ, కేంద్రభద్రతా బలగాలకు, కుకీల మధ్య జరుగుతున్నాయనీ అంటూ సమస్యను పక్కదారి పట్టించడానికే ముఖ్యమంత్రి చాలా కాలం ప్రయత్నించారు. దానిని అప్పటి రక్షణ దళాల చీఫ్(సిడిఎస్)జనరల్ అనిల్‌చౌహాన్ ఖండించారు కూడా. అవి రెండు తెగలమధ్య జరుగుతున్న ఘర్షణలేనని ఆయన స్పష్టంచేశాకఏమీ ఎరుగనట్లు బీరేన్ కూడా తలాడించారు. అయితే సమస్యపరిష్కారానికి ఆయన ప్రయత్నించినట్లుగా ఎటువంటి దాఖలాలులేవు. పైగా ఆయనే రెచ్చగొట్టారనే ఆడియోటేపులు బయటకు రావడంతో అప్పటికి పరిస్థితి పూర్తిగా చేయిదాటేసింది. ముఖ్యమంత్రి గట్టిచర్యలే తీసుకొంటున్నారనీ, ఆ రెండుతెగలు అనవసరంగా ఘర్షణపడుతున్నాయనీ అంటూ కేంద్ర హోంశాఖ కూడా ఒక దశలో చేతులు దులుపుకొనడానికే ప్రయత్నించింది. కానీ ఎన్నాళ్లు తప్పించుకొంటుంది! పార్టీ లోనే ఒకవర్గం బీరేన్ రాజీనామాకు డిమాండ్ చేయడం,అదేఅదనుగా ప్రతిపక్ష కాంగ్రెస్ జూలు దులపడం బీరేన్ మెడకి చుట్టుకున్నాయి. మణిపూర్‌ను విభజించి తాముండేప్రాంతాలనుకేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించాలనే కుకీల డిమాండ్‌ను కొందరు సమర్థించగా, మరికొందరు మణి పూర్ సమగ్రతను కాపాడాలని కోరుతూవచ్చారు. బీరేన్ రాజీనామా డిమాండ్ చేసేవారి సంఖ్య పెరగడంతో, పార్టీలో పెరిగిన అసమ్మతిని తట్టుకోలేని పరిస్థితిలో చివరికి ఆయన రాజీనామా చేశారు. అయితే ఆయన స్థానాన్ని భర్తీ చేయగల నేతలే పార్టీలో కరవయ్యారు. అయితే ఆయన రాజీనామాగాని, రాష్ట్రపతి పాలనగాని అసలుసమస్యను పరిష్కరించ గలవా? కుకీలు, మైతీలను ఒక్క చోటుకు తెచ్చిసామరస్య ధోరణితో చర్చలు జరిపేట్లు ఎవరు చేయగలరు? 60సీట్లున్న అసెంబ్లీలో అధికార పార్టీకి 43మంది సభ్యుల బలం ఉంది. దానిలో బిజెపికి స్వయంగా 37 మంది ఉన్నారు. అంటేపూర్తి మెజారిటీ ఉంది. సమస్యను అధికార పార్టీచాలా తేలికగానే పరిష్కరించగలదు కానీ, నరమేధం జరుగుతుంటే ఎందుకో మరి వేడుక చూస్తోంది. ఇప్పటికైనా కళ్లు తెరచి పరిస్థితిని శాంతింపచేయడానికి అధికార పార్టీయే గట్టిగా ప్రయత్నించాలి. మరికొన్ని తెగలు కూడా ఘర్షణ మార్గంపట్టకుండా ఇప్పటికైనా శాంతిచర్యలకు అన్ని పార్టీలు పూనుకోవడం అవసరం. ●

---

ఉక్రెయిన్

# పద్మవ్యూహంలో జెలెన్‌స్కీ

**గన్ని మోహన్**

అమెరికా అధ్యక్షుడుగా రెండోసారి పదవీ బాధ్యతలు స్వీకరించిన డొనాల్డ్ ట్రంప్ మొట్టమొదటగా దృష్టి సారించింది విదేశీ దిగుమతులపైసుంకాలు, అక్రమ వలసదారుల ఏరివేత, మూడో అంశం ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధాన్ని నిలిపివేయడం. మొదటి రెండు అంశాలు పూర్తిచేసిన ట్రంప్ ఇప్పుడు మూడో అంశంపై ఫోకస్ పెంచారు. బాధ్యతలు స్వీకరించిన వెంటనే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌తో సుమారు గంటన్నరసేపు ఫోన్‌లోనే సంభాషించారు. తర్వాత ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీతో కూడా చర్చలు జరిపినట్లు ఆయనే స్వయంగా ప్రకటించారు. రెండోసారి బాధ్యతలు స్వీకరించిన ట్రంప్ తనశైలిని మొత్తం మార్చేసారు. రష్యాతో ఉప్పునిప్పుగా సాగినా తొలిసారి కంటే ఈసారి కొంత రష్యా డిమాండ్లకు తలొగ్గినట్లే విమర్శలు కూడా ఎదుర్కొన్నారు. ఉన్నట్లుండి హఠాత్తుగా ట్రంప్‌చేసే వ్యాఖ్యలు ఉక్రెయిన్ ప్రజలను కూడా గందరగోళంలోకి నెట్టివేస్తున్నాయి. రానున్న కాలంలో ఉక్రెయిన్ రష్యాలో అంతర్భాగం అయినా కావచ్చు, కాకపోవచ్చు అని చేసిన వ్యాఖ్యలు ఉక్రెయిన్ రాజకీయ నేతలను కలవరపాటుకు గురిచేసాయి. నాటోలో సభ్యత్వం కష్టమేనన్న సంకేతాలు పంపించడం, యూరోపియన్ యూనియన్ సభ్యత్వంపైనా తన వైఖరిని చెప్పకపోవడం వంటి అంశాలకు తోడు ఇటీవల జర్మనీనగరం మ్యునిచ్‌లో జరిగిన సదస్సులో అమెరికా విదేశాంగమంత్రి మార్కో రుబియో, నాటో రక్షణమంత్రుల సమావేశంలో అమెరికా రక్షణమంత్రి పీట్ హెగ్సెత్ చేసిన వ్యాఖ్యలు ఉక్రెయిన్‌కు ఎంతమాత్రం సానుకూలంగా లేవనే తెలుస్తోంది. ఉక్రెయిన్‌తో రష్యాయుద్ధాన్ని తక్షణమే నిలిపివేస్తామని, ఇందుకు తాను ఇరు దేశాలతో సంప్రదిస్తానని, సౌదీఅరేబియాలో ఇందుకు సమావేశం ఏర్పాటయితే తను సిద్ధమేనని ట్రంప్ ప్రకటించారు. దీనితో ఉక్రెయిన్ ప్రజలు ఎంతో సంతోషించారు. తీరా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ట్రంప్ ఆయన యంత్రాంగంలో తలెత్తిన పరిణామాలు ఉక్రెయిన్‌ను కలవరపాటుకు గురిచేస్తున్నాయి. బైడెన్ హయాంలో అమెరికా ఉక్రెయిన్‌కు పెద్దన్నగా నిలిచింది. దండిగా ఆయుధ సాయం అందించింది. అందువల్లనే ఉక్రెయిన్ రష్యాసేనలతో భీకరంగా తలపడింది. ఆక్రమించిన స్థానాలను వెనక్కిరాబట్టుకోగలిగింది. ఒక విధంగా చెప్పాలంటే జెలెన్‌స్కీ పద్మవ్యూహంలో చిక్కుకున్నట్లు కనిపిస్తోంది. పుతిన్‌తో చర్చించిన తర్వాత వివరాలనుట్రంప్ వెల్లడించకపోయినా నాటోలో ఉక్రెయిన్‌కు సభ్యత్వం ఇవ్వకపోవడం, నాటోసాయం,అమెరికా సాయం తక్షణమే నిలిపివేయడం వంటివి పుతిన్ కచ్చితంగా ముందుంచుతారు. ఇక ఉక్రెయిన్ పరంగాచూస్తే రష్యా స్వాధీనం చేసుకున్న తమ భూభాగాలను మొత్తం అప్పగించడం, నాటో సభ్యత్వం, యూరోపియన్ యూనియన్ సభ్యత్వం అన్న అంశాలే కీలకంగా ఉంటున్నాయి. శాంతి నెలకొల్పేందుకు తాము సిద్ధమేనని, అగ్రరాజ్యాలు చర్చలకుపిలిస్తే తాము తప్పక వస్తామని




వోలోదిమిర్ జెలెన్‌స్కీ

చెప్పిన ఉక్రెయిన్ అధ్యక్షుడు మారిన ట్రంప్ వైఖరితో మీమాంసలో పడాల్సివస్తోంది. ఎప్పుడయితే క్రిమియా ప్రాంతాన్ని రష్యా ఆక్రమించుకుని దాడులకు పాల్పడిందో అప్పటినుంచి ఉక్రెయిన్‌కు యుద్ధసవాళ్లు ఎదురవుతూనే ఉన్నాయి. సుమారు మూడేళ్లుగా నడుస్తున్న ఈ యుద్ధాన్ని విరమించకపోతే ఉక్రెయిన్ ప్రజలకు మనుగడ సైతం కష్టం అవుతుంది. ఇప్పటికే ఇతర దేశాలకు వలసలు పోయిన ఉక్రెయిన్‌ప్రజలు ట్రంప్ స్వరంపై అంతగా విశ్వాసం చూపించలేకపోతున్నారు. పైగా రష్యాలో అంతర్భాగం కావచ్చున్న ట్రంప్ వ్యాఖ్యలు ఉక్రెయిన్ ప్రజలకు తీవ్ర ఆగ్రహం కలిగించాయి. ప్రత్యర్థులపై తీవ్ర స్వరంతో వ్యవహరించే ట్రంప్ ఈసారి మృదు స్వభావంతో వ్యవహరించడంపట్ల వారిలో అనుమానాలు మరింత తీవ్రమయ్యాయి. దేశ ప్రయోజనాలు అటుంచితే ట్రంప్‌పూర్తిగా రష్యా ఒత్తిడికి తలొగ్గి వ్యవహరిస్తున్నారన్న ప్రచారం ప్రపంచ దేశాల్లో పెరిగిపోయింది. ఇప్పటికీ ఎక్కడా యుద్ధ ఛాయలు తొలగిపోలేదు. ఉక్రెయిన్‌పై డ్రోన్ల సాయంతో రష్యా దాడులుచేస్తూనే ఉంది. 180కి పైగా డ్రోన్లు ఏకకాలంలో దాడులు చేసాయని వాటిలో 150వరకూ కూల్చివేసామని ఉక్రెయిన్ రక్షణ అధికారులు చెప్పకనే చెప్పారు. చెర్నోబిల్ అణువిద్యుత్‌ప్రాంతం కూడా భద్రత ముప్పును ఎదుర్కొంటున్నదంటే ట్రంప్ మధ్య వర్తిత్వం ఎంతమేరకు పనిచేస్తుందన్నది ఉక్రెయిన్ వాసులకు ప్రశ్నార్థకం అవుతున్నది. ఇప్పటికే ఉక్రెయిన్‌లోని 20శాతం భూభాగాన్ని రష్యా ఆక్రమించింది. కీలకనగరాలను కైవసం చేసుకుని సైనిక స్థావరాలను కొనసాగిస్తోంది. పుతిన్ డిమాండ్ చేస్తున్నట్లు ఉక్రెయిన్‌కు నాటో సభ్యత్వం ఇవ్వకపోతే రష్యాకు రాయితీలు ఇచ్చినట్లే అవుతుంది. దీనివల్ల అమెరికా హోదా ఐరోపా కూటమిలో మరింత బలహీనపడే ప్రమాదంకూడా లేకపోలేదు. అమెరికా, నాటోసాయం నిలిస్తే యూరోపియన్ కూటమి దేశాలిప్పుడు ఉక్రెయిన్‌కు మద్దతివ్వాల్సి ఉంటుంది. అలాకాకుండా ఉక్రెయిన్‌కు నాటో సభ్యత్వం ఇవ్వకపోయినా నాటో సైనిక సాయంఅందిస్తూ అటు యూరోపియన్ సాయం కూడా అందుతుంటే ఉక్రెయిన్ కొంత ధైర్యంగా రష్యాను ఎదుర్కొనే అవకాశంఉంటుంది. కేవలం చర్చలు సంప్రదింపులద్వారా మాత్రమే ఉక్రెయిన్ సమస్యకు పరిష్కారం లభించాలంటే ముందు పుతిన్‌ను దారిలో పెట్టాలి. ఆ శక్తి సామర్థ్యాలు డొనాల్డ్ ట్రంప్‌కు మాత్రమే ఉన్నాయని ఇప్పటికే విదేశాంగమంత్రి మార్కో రుబియో వెల్లడించారు. అయితే ట్రంప్ శైలి మాత్రం ఏకపక్షంగా పోతున్నట్లుందని ఉక్రెయిన్ మద్దతు దేశాలు పేర్కొంటున్నాయి. ఏది ఎలాఉన్నా అటు నాటోసభ్యత్వం, ఇటు నాటో సైనిక సాయం, అమెరికా ఆయుధ, నిధుల సాయంతోపాటు రష్యా దురాక్రమణలు వంటి వాటితో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పద్మవ్యూహంలో నిలిచారని స్పష్టం అవుతోంది. ఈ వ్యూహం నుంచి బయటపడాలంటే ట్రంప్ ధృఢసంకల్పం ఒక్కటే ఆయుధం అని నిస్సందేహంగా చెప్పుకోవచ్చు. ●


---

# నిరర్థక పథకంగా గుడ్ 'సమరిటన్' స్కీమ్!



డాక్టర్
నీలం సంపత్

దేశంలో లక్షల సంఖ్యలో జరుగుతున్న ఘోర రోడ్డు ప్రమాదాలలో ఏటా లక్షాఏభైవేల పై చిలుకు ప్రజలు ప్రాణాలను కోల్పోతుండడంతో పాటు లక్షల సంఖ్యలో ప్రమాద బాధితులు ప్రమాద స్థలాల్లో క్షతగాత్రులుగా మృత్యువుతో పోరాడుతున్నా సదరుప్రమాద స్థలాల్లో వుండి కూడా మెడికో లీగల్ కేసుల భయంతో, హాస్పిటల్లో వైద్యులు వేసే ఎదురు ప్రశ్నలకు జవాబు చెప్పలేక బై స్టాండర్స్‌గా వున్న ప్రజలు గాయపడిన వారిని సమీప ట్రామాకేర్ హాస్పిటల్స్‌కు చేరవేసే సాహసం చేయక పోవడం మూలాన ప్రమాద బాధితులు తమ విలువైన ప్రాణాలను కోల్పోతుండడం దురదృష్టకరం. ఈ పరిస్థితులను గమనించిన సేవ్ లైఫ్ ఫౌండేషన్ అనే యన్.జి.ఓ.2016లో భారత సర్వోన్నత న్యాయ స్థానంలో మోటారు వాహనాల చట్టాన్ని సవరిస్తూ మెడికో లీగల్ అవరోధాలను తొలగించాలంటూ సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేయడం గమనార్హం. ఆ ప్రజాప్రయోజనాల వ్యాజ్యాన్ని విచారించిన సర్వోన్నత న్యాయ స్థానం ఎవరైనా మంచి ఉద్దేశ్యంతో ప్రమాద ఘటన స్థలాల నుండి గాయపడ్డ వారిని సమీప ట్రామాకేర్ సెంటర్లకు తరలిస్తే వారిని ప్రాణదాతలుగా పరిగణిస్తూ వారిని మెడికో లీగల్ కేసుల బారి నుండి విముక్తి కలిగించాలని సుప్రీం కోర్టు విస్పష్టమైన తీర్పు నిచ్చింది. ఆ ఉత్తర్వుల నేపథ్యంలో మార్చి 15, 2021వ తేదీన మోర్త్ మార్గదర్శకాలను రూపొందించి దేశంలోని అన్ని రాష్ట్రాలూ, కేంద్రపాలిత ప్రాంతాలకు వాటిని అమలు పరచాల్సిందిగా ఆదేశాలను జారీ చేసింది. ఈ మార్గదర్శకాలు మార్చి 31 2026 వరకు అమలులో వుంటాయని తేల్చిచెప్పింది. మోర్త్ మార్గదర్శకాలు ఏం చెబుతున్నాయి? మన దేశంలో ఏ రోడ్లపైనైనా మేజర్‌సర్జరీ, వెన్నెముకకు తీవ్రగాయం, తలకు లేదా మెదడుకు గాయంవల్ల మూడు లేదా అంతకంటే ఎక్కువ రోజుల పాటు హాస్పిటల్స్‌లో వైద్యం తీసుకోవాల్సిన అవసరమున్న ఘోర రోడ్డు ప్రమాదాలలో గాయపడ్డ వారిని బై స్టాండర్స్‌గా వున్న వారు ట్రామాకేర్ సెంటర్లకు గోల్డెన్ అవర్‌గా పరిగణించే గంటలోపు చేర్చితే వారిని గుడ్ సమారిటన్‌గా పరిగణిస్తారు. వారిని పోలీసులుగాని డాక్టర్లు గాని ఎలాంటి ఇబ్బందులకు గురిచేయడానికి వీల్లేదు. మార్గదర్శకాల ప్రకారం వారిగా వివరాలను సైతం పోలీసులు గానీ, డాక్టర్లు గానీ అడగడానికి వీల్లేదు. ఒకవేళ రివార్డును ఆశిస్తే మాత్రం ఘోర రోడ్డు ప్రమాదాల ఘటనలో బైస్టాండర్లు తమ వివరాలను పోలీసులకు తెలియ జేయాలి. తదనంతరం పోలీసులు ట్రామాకేర్ సెంటర్లలో వైద్యులను సంప్రదించి గుడ్ సమారిటన్ వివరాలను మోర్త్ మార్గదర్శకాలలోని అనెగుయూర్ ఏ లో పొందుపరిచి జిల్లా రవాణాశాఖ అధికారికి సమర్పించడంతో పాటు దాని నకలును గుడ్ సమారిటన్‌కు అందించాలి. జిల్లా రవాణాశాఖ అధికారి పోలీసుల చేత అందుకున్న సదరు ప్రతిపాదనను సమగ్ర విచారణ తదనంతర చర్యలకోసం జిల్లా అప్రైజల్ కమిటీకి పంపిస్తారు. జిల్లా యస్.యస్.పి, సి.యమ్. ఓ,హెచ్‌లతోపాటు ఆర్.టి.ఓలు సభ్యులుగా జిల్లా మెజిస్ట్రేట్ నేతృత్వంలో పనిచేసే ఈ అప్రైజల్ కమిటీ సమగ్ర విచారణ అనంతరం గుడ్ సమారిటన్ ప్రతిపాదనను ప్రతినెలా క్రమంతప్పకుండా రాష్ట్ర రవాణాశాఖ ముఖ్య కమిషనర్‌కు పంపాల్సి వుంటుంది. ఆ తర్వాత అర్హులుగా నిర్ధారించబడిన గుడ్ సమారిటన్లకు 5,000 రూపాయల పారితోషికాన్ని విడుదల చేస్తూ వారి బ్యాంకు ఖాతాకు జమచేయడం జరుగుతుంది. (జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ఈ పారితోషికాన్ని 25,000 కు పెంచినట్లు గౌరవ ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ మౌఖిక ఆదేశాలు జారీ చేయడం గమనార్హం.)నగదు పారితోషికంతోపాటు గుడ్ సమారిటన్‌లకు ధృవీకరణ పత్రం కూడా అందించడం జరుగుతుంది. జాతీయ స్థాయి గౌరవమూ దక్కుతుంది! ప్రతిఏటా అన్ని రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల నుండి రాష్ట్రస్థాయి అప్రైజల్ కమిటీ ముగ్గురు ఉత్తమ గుడ్ సమా



రిటన్‌ల జాబితాను తయారు చేసి కేంద్రప్రభుత్వానికి పంపడం జరుగుతుంది. తదనంతరం జాతీయస్థాయి అప్రైజల్ కమిటీ జాతీయ స్థాయిలో పదిమంది ఉత్తమ గుడ్ సమారిటన్‌లను ఎంపిక చేసి నేషనల్ రోడ్ సేఫ్టీ మీటింగ్‌లో 1,00,000 రూపాయల పారితోషికంతో పాటు ప్రధాన మంత్రి చేతుల మీదుగా ట్రోఫీని అందిస్తారు. ఇలా రాష్ట్ర స్థాయిలో, జాతీయస్థాయి గుడ్ సమారిటన్‌లను ఎంపిక చేసి పారితోషికం ప్రశంసాపత్రాలతో సత్కరించడం ద్వారా రాష్ట్రంలో, దేశంలో అన్నిరకాల రహదారుల పై జరుగుతున్న ఘోర రోడ్డు ప్రమాదాలలో మరణాల సంఖ్యను యాభై శాతానికి తగ్గించాలనేది మోర్త్ తన లక్ష్యంగా ప్రకటించింది. అసలేం జరుగుతోంది? మార్చి 15 తేదీ 2021 న మోర్త్ జారీచేసిన గుడ్ సమారిటన్ మార్గదర్శకాల విషయం జిల్లా స్థాయి రోడ్డు భద్రతా కమిటీతోపాటు దాని స్టేక్ హోల్డర్లయిన రవాణాశాఖ,పోలీసుశాఖ, వైద్య ఆరోగ్యశాఖ రహదారులు భవనాలశాఖలకు తెలుసో తెలియదో తెలియడం లేదు. ఎందుకంటే నిన్నటికి నిన్న ఎంతో కోలాహలంగా ముగిసిన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో ఆయా జిల్లాల కొనసాగుతున్న జిల్లా రోడ్డుభద్రత అప్రైజల్ కమిటీల వివరాలు గానీ, గుడ్ సమారిటన్ పథకం తాలూకు ఆనవాళ్లు కూడా ఎక్కడా కనపడకపోవడం ఆ పథకం అమలు పట్ల అనేక సందేహాలను రేకెత్తిస్తోంది. నిజానికి ఈపథకం ప్రారంభమై నేటికి దాదాపు నాలుగేళ్ల కాలం పూర్తయినా రహదారి భద్రతలో స్టేక్ హోల్డర్లయిన పోలీస్, రవాణా, వైద్యఆరోగ్య శాఖలు ఈ పథకం నియమ నిబంధనల గురించి ఎందుకు ప్రచారం చేయడం లేదనే ప్రశ్న మిలియన్ డాలర్ల ప్రశ్నగానే మిగిలిపోతోంది. తమకు విస్తృతంగా ఓటు బ్యాంకును సృష్టించే జనాకర్షక పథకాల గురించి రాజధాని నగరంతో సహా అన్ని జిల్లా కేంద్రాలలో పెద్ద, పెద్ద హోర్డింగ్‌లతో హోరెత్తిస్తున్న ప్రభుత్వాలు ఏటా లక్షల మంది ఘోర రోడ్డు ప్రమాదాల బాధితులకు ఊపిరులూదే ఈ పథకం గురించి ఆయా స్టేక్ హోల్డర్ల రాష్ట్ర,జిల్లాల ప్రధానకేంద్రాలతోపాటు, కనీసం సదరు ప్రమాదాలకు నెలవుగా కొనసాగుతున్న బ్లాక్ స్పాట్లలోనైనా ఎందుకు హోర్డింగ్‌లతో ప్రచారం చేయడం లేదనే ప్రశ్న యక్షప్రశ్నగానే మిగిలిపోతుంది. నాలుగేళ్ల పుణ్యకాలం గడిచిపోయినా గుడ్ సమారిటన్ పథకం పట్ల స్టేక్ హోల్డర్లయిన సంబంధిత ప్రభుత్వ శాఖలు ఈ పథకం అమలు పట్ల నిమ్మకు నీరెత్తుతుండడం బాధాకరం. ఫలితంగా గుడ్ సమారిటన్‌లుగా మారి ప్రభుత్వం ప్రమాద బాధితులకు ప్రాణంపోయాలని భావించే బై స్టాండర్‌లకు పోలీసుల వేధింపులు తప్పడంలేదు. వైద్యులసలే సహకరించడం లేదనే భావన సర్వత్ర వెల్లువెత్తుతోంది. అందుకే దేశంలో ఈపథకం అమలులోకి వచ్చిన 2021నుండి 2022 వరకు కేవలం 80 మంది బైస్టాండర్లకు మాత్రమే గుడ్ సమారిటన్ రివార్డు అందినట్లు గణాంకాలు తెలియజేస్తున్నాయి. ఇకపోతే 2022 నుండి నేటి వరకు ఈదేశంలో, రాష్ట్రంలో ఎంతమందికి పారితోషికాలు, ప్రశంసాపత్రాలు ట్రోఫీలు అందాయనే విషయం చిదంబర రహస్యంగా మిగిలిపోవడం అత్యంత దురదృష్టకరమే. గతేడాది డిసెంబర్‌లో తెలంగాణ రాష్ట్రంలో కొలువుతీరిన ప్రభుత్వం ఈరాష్ట్రాన్ని రోడ్డుప్రమాదాలకు ఆస్కారం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతామనే తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవడంలో భాగంగా ఘోర రోడ్డు ప్రమాదాలను నివారించడానికి డ్రంకెన్ డ్రైవ్‌తో,మితిమీరిన వేగంతో, ప్రమాదకర డ్రైవింగ్‌తో రోడ్డుయూజర్ల ప్రాణాలతో చెలగాట మాడుతున్న దాదాపు ఆరువేల పైచిలుకు డ్రైవర్ల లైసెన్సులను రద్దుచేయడంతోపాటు వారిని జరిమానాలతో, జైలు శిక్షలతో శిక్షిస్తున్న వైనం ఆహ్వానించదగినదే. దానితో తెలంగాణ రాష్ట్రంలోని ఎక్స్‌ప్రెస్‌వేలు, హైవేలకు చేరువలో కోట్ల రూపాయల వ్యయంతో మల్టీ స్పెషాలిటీ, క్రిటికల్ కేర్ హాస్పిటల్స్‌ని ఏర్పాటు చేయాలనే నిర్ణయం తీసుకోవడం అభినందనీయం. అంతేకాకుండ ప్రమాదాల నివారణకోసం రహదారుల నిర్మాణంలో లోపాలను తొలగించడంతో పాటు ఎన్ని చర్యలు చేపట్టినా ఘోర రోడ్డుప్రమాదాలు జరుగుతున్నప్పుడు అందులో గాయపడిన వారిని గోల్డెన్ అవర్ లో సమీప క్రిటికల్ కేర్ హాస్పిటల్లలో చేర్చడానికి ఎంతో ఉపయోగపడే గుడ్ సమారిటన్ మార్గదర్శకాలను రాబోయే మార్చ్ 2026 తో నిలిపివేయకుండా వాటిని నిరంతరం కొనసాగించాల్సిందే. అది చేయగలిగినప్పుడే ఘోర రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారిలో ఏభై శాతం మందికి ప్రాణం పోయవచ్చనే మోర్త్ ఆశయం నెరవేరుతుంది. ●

# ఇండియా కూటమి కొనసాగాల్సిందే!

## ఇండియా టుడే సీ ఓటర్ సర్వే..



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** కేంద్రంలో వరుసగా మూడు పర్యాయాలు అధికారం చేపట్టి 11 ఏళ్లుగా దేశాన్ని పాలిస్తున్న ఎన్డీయే ప్రభుత్వాన్ని గద్దెదించేందుకు దేశంలోని పార్టీలన్నీ ఒక్కతాటిపైకి వచ్చాయి. తమిళనాడు నుంచి ఢిల్లీవరకూ వివిధ రాజకీయ పార్టీలు ఇండియన్‌నేషనల్ డెవలప్‌మెంటల్ ఇంక్లూజివ్ అలయన్స్(ఇండియా) పేరుతో అన్ని పార్టీలు జట్టుకట్టాయి. ఈ పార్టీలన్ని కలిసి 2024లో ఎన్డీయేకు వ్యతిరేకంగా బరిలోకి దిగినా ఏమాత్రం విజయం సాధించలేకపోయాయి. అయితే చెప్పుకోదగిన సీటుమాత్రం సాధించాయి. ఆశించిన ఫలితాలు రాకపోవడంతో కూటమిలోని పార్టీలు వేరువేరు దార్లలో ఉన్నాయి. ఇండియా కూటమి ఉంటుందా బీటలు వారుతుందా అన్న చర్చలు ఇపుడు సాగుతున్నాయి. ఇండియా కూటమిపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకనేందుకు సి ఓటర్ ఇండియా టుడే సంయుక్తంగా మూడ్ ఆఫ్‌ది నేషన్ సర్వే నిర్వహించాయి. జనవరి 2 నుంచి ఫిబ్రవరి 9 మధ్య 1,25,123 మంది ఓటర్లను ఈ సర్వేలో ప్రశ్నించారు. పాల్గొన్న వారిలో 65శాతం మంది ప్రతిపక్షాలన్నీ కలిసి ఇండియా కూటమిలోనే కొనసాగాలని సూచించారు. 26శాతం మంది ఆ అలయన్స్ అనవసరం అన్నారు. ఇక ఈ కూటమికి రాహుల్ గాంధీ నాయకత్వం వహించాలని అత్యధికంగా 24శాతం మంది చెప్పారు. బెంగాల్ సీఎం మమతా బెనర్జీ నేతగా ఉండాలని 14 శాతం మాత్రమే స్పందించారు. ఆ తర్వాత స్థానాల్లో ఆప్ ఆధినేత అరవింద్ కేజ్రీవాల్ తొమ్మిదిశాతం, సమాజ్‌వాదిపార్టీ చీఫ్ అఖిలేష్‌యాదవ్ ఆరు శాతం మంది కోరుకుంటున్నారు. ఇదిలా ఉంటే తాజా సర్వేలో ఇప్పటికిప్పుడు లోక్‌సభ ఎన్నికలు జరిగితే ఎన్డీయేకు 343 సీట్లు వస్తాయని ఇండియా కూటమికి 188 సీట్లు వస్తాయన్నారు. అయితే కూటమికి గత ఎన్నికల్లో 232 సీట్లు వచ్చాయి. సర్వేలో కొందరయితే ప్రజాస్వామ్య పరిరక్షణ పూర్తిస్థాయిలో జరగాలంటే విపక్షాలు బలంగా ఉండాలని అందుకే ఇండియా కూటమికి బీటలు వారకుండా ప్రతిపక్షాలు జాగ్రత్తలు తీసుకోవాలని అందుకు సీనియర్లు నడుం బిగించాలని పలువురు ఈ సర్వేలో అభిప్రాయాలు వెల్లడించారు.


# అస్సోం-1 మేఘాలయ-2

## మద్యం సేవించే మహిళల్లో రికార్డు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** మద్యం సేవించడం అనేది ఒకప్పుడు పురుషుల్లోనే ఎక్కువగా ఉండేది. ఇపుడు మద్యం తాగే మహిళల సంఖ్యకూడా పెరుగుతోంది. దేశంలోని అన్ని రాష్ట్రాలకంటే అస్సాంలో మద్యంసేవించే మహిళల సంఖ్య ఎక్కువగా ఉంది. దేశంలో మద్యపాన వినియోగంపై కేంద్ర ఆరోగ్య కుటుంబసంక్షేమ మంత్రిత్వశాఖ ఇటీవల నిర్వహించిన సర్వేలో ఈ విషయం వెల్లడయింది. ఈ సర్వే పూర్తి వివరాలను ఇపుడు తెలుసుకోవాల్సిన అవసరం కూడా ఎంతోఉంది. మహిళలు ఎక్కువగా మద్యంసేవించే రాష్ట్రాల్లో ఈశాన్యరాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయి. ఇకమద్యం సేవించే మహిళల విషయానికి వస్తే అస్సాంలో మద్యం సేవించే మహిళల సంఖ్య అత్యధికంగా ఉందని తేలింది. దేశవ్యాప్తంగా చూసుకుంటే దేశంలో 15-49 సంవత్సరాల వయసుగల మహిళల్లో సగటు మద్యపానం 1.2శాతం ఉండగా అస్సాంలో ఈ సగటు 16.5శాతానికి దగ్గరగా ఉంది. అస్సాం తర్వాత స్థానంలో మేఘాలయలో మద్యంసేవించే మహిళలసంఖ్య ఎక్కువగా ఉందని తేలింది.అక్కడ 8.7శాతం మంది మహిళలు మద్యం తాగుతున్నారు. ఇక ఈజాబితాలో అరుణాచల్‌ప్రదేశ్ మూడోస్థానంలో ఉంది. పాశ్చాత్య సంస్కృతి ఎక్కువ ఉన్న ప్రాం తాలు రాష్ట్రాల్లో సహజంగా మహిళా మద్యం ప్రియులు ఎక్కువ ఉంటారు. ఎక్కడో కార్పొరేట్ నగరాల స్థాయి సంస్కృతి ఇపుడు పట్టణాలు, పల్లెలకు సైతం వ్యాపిస్తోంది. అందులోనూ ఈశాన్యరాష్ట్రాల్లో ఈ సంస్కృతి మరింత విచ్చలవిడిగా ఉంది. మద్యం పానం వల్ల కలిగే అన ర్థాలపై అవగాహన కల్పించకపోవడం వల్లనే ఇలా మద్యంప్రియులు పెరుగుతున్నట్లు కేంద్ర కుటుంబ ఆరోగ్యశాఖ నిర్వహించిన సర్వేలో వెల్లడి అయింది.

# మీర్జాపూర్ హైవేపై ప్రమాదం: పది మంది మృతి, 19 మందికి తీవ్రగాయాలు



**లక్నో, ఫిబ్రవరి 15:** రాష్ట్రంలోని ప్రయాగరాజ్ మీర్జాపూర్ హైవేపై శనివారంఉదయం ఘోరరోడ్డుప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 10 మందికిపైగా దుర్మరణం పాలయ్యారు. మరో 19 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. ప్రయాగరాజ్‌లో జరుగుతున్న మహాకుంభ్‌లో పుణ్య స్నానాలు చేసేందుకు వెలుతున్న భక్తులు ఆప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ప్రయాగరాజ్ మీర్జాపూర్ హైవేపై ఉన్న మీజా ఏరియా వద్ద బొలెరో వాహనం బస్సును ఢీకొట్టింది. ఛత్తీస్‌ఘడ్‌లోని కోర్బాజిల్లానుంచిభక్తులు సంగం స్నానాలకోసం ప్రయాగరాజ్ వెళుతున్నారు. మధ్యప్రదేశ్‌లోనిరాజ్‌ఘర్‌జిల్లానుంచి వస్తున్న బస్సును బొలెరో వాహనం ఢీకొట్టింది. ప్రమాదం పట్ల యుపిసిఎం యోగి ఆదిత్యనాథ్ ఆరాతీసారు. తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. గాయపడిన వారికి చికిత్స అందిస్తున్నారు. ఈవారం ప్రారంభంలోనే హైదరాబాద్‌నుంచి వెళ్లిన ఏడుగురు భక్తులు కూడా రోడ్డుప్రమాదంలో మృతిచెందిన సంగతి తెలిసిందే. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ జిల్లాలో ఒకట్రక్కును ఢీకొన్న ఘటనలో హైదరాబాదీభక్తులుప్రాణాలు కోల్పోయారు. కుంభమేళాలో జనవరి 29వ తేదీన జరిగిన తొక్కిసలాటలో 30మంది మృతిచెందగా 25 మందిని గుర్తించామని పోలీస్ అధికారి వైభవ్‌కృష్ణ తెలిపారు.ఆ తొక్కిస లాటలో 60 మంది గాయపడ్డారు.



# మహాకుంభమేళాను పొడిగించండి

## సమాజ్‌వాది అధినేత అఖిలేష్ యాదవ్

**లక్నో, ఫిబ్రవరి 15:** ప్రపంచంలోనే అత్యంత భారీ ఆధ్యాత్మిక సమ్మేళనం మరో 11 రోజుల్లో ముగియనుంది. ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాను ఇప్పటిదాకా 50కోట్ల మంది హాజరైనట్లు యుపి ప్రభుత్వం వెల్లడించింది. కుంభమేళాలో పవిత్ర స్నానాలు ఆచరించేందుకు ఇంకా కోట్ల మంది ప్రయాగ్‌రాజ్‌కు వస్తున్నారు. ఈ క్రమంలో కుంభమేళాను పొడిగించాలని సమాజ్‌వాది పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరుతున్నారు. గతంలో కుంభమేళా రద్దీ దృష్ట్యా 75రోజులపాటు నిర్వహించారని, ఇప్పుడు తక్కువ రోజులు నిర్వహిస్తున్నారని ఇంకా ఎంతో మంది ప్రయాగ్‌రాజ్‌వైపు వస్తు న్నారు. ఈ క్రమంలో వాళ్లను నిరాశపర్చడం సరికాదు. కుంభమేళాను మరికొన్ని రోజులు పొడిగించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా అని అన్నారాయన. కుంభమేళా కోసం క్యూ కడుతున్న భక్తుల సంఖ్య తగ్గడంలేదని, రైళ్లు, బస్సులు నిండి పోతున్నాయన్నారు. జనవరి 13న ప్రారంభమైన కుంభమేళా గ్రహాల స్థితి గతులు, శాస్త్రాలను అనుసరించి 45రోజుల పాటు కొనసాగుతాయి. ఈయేడాది కుం భమేళా ఫిబ్రవరి 26 శివరాత్రి పర్వదినంతో ముగియనుంది.

# అమెరికా విమానాలపై పంజాబ్ సిఎం అభ్యంతరం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** అక్రమ వలసదారుల తరలింపు నేపథ్యంలో అమెరికా నుంచి వస్తున్న విమా నాలు అమృత్‌సర్ విమానాశ్రయంలో దిగుతుండడంపై పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. పంజాబ్‌ను అప్రతిష్టపాలు చేయడానికే కేంద్రం ఈ పని చేస్తోందని ఆయన చేసిన ఆరోపణలను బిజెపి ఖండించింది. యుఎస్ నుంచి వచ్చే విమానాలకు అమృతసర్ దగ్గర కాబట్టే ఆ విమానాశ్రయాన్ని ఎంచుకున్నారని బిజెపి జాతీయ అధికార ప్రతినిధి ఆర్పీసింగ్ పేర్కొన్నారు. ఇటువంటి సున్నితమైన విషయాలను రాజకీయ లబ్ది గురించి వినియోగించుకోవడం సరైన చర్య కాదని అన్నారు. భగవంత్‌మాన్ ఈ అంశాన్ని రాజకీయం చేస్తున్నారని, ముఖ్యమంత్రి తన స్థాయికి తగ్గట్లుగా నడచుకోవాలని మండి పడ్డారు. ఈ విషయంపై అవగాహ లేని పం జాబ్ సిఎం కుట్ర సిద్ధాంతాలను ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు దేశ భద్రత గురించి ఎప్పుడూ పట్టించుకోరని రాజకీయాలు చేయడానికి ఎక్కడ అవకాశం దొరుకుతుందా అని ఎదురుచూస్తుంటారని బిజెపి ఎంపి ప్రవీణ్ ఖండేల్వాల్ విమర్శించారు. అక్రమ వలసదారులను తిరిగి పంపించే కార్యక్రమంలో భాగంగా అమెరికా మరో రెండు విమానాల్లో భారతీయులను భారత్‌కు పంపనుంది. తొలి విమానం 119 మందితో శనివారం అమృత్‌సర్‌లో దిగనుంది. రెండో విమానం అదివారం ల్యాండయ్యే అవకాశం ఉంది. తొలి విమానంలో రానున్న 119 మంది భారత వలసదారుల్లో 67 మంది పంజాబ్‌కు చెందిన వారు. మిగతా వారు హర్యానా (33), గుజరాత్ (8), ఉత్తరప్రదేశ్ (3), గోవా (2), మహారాష్ట్ర (2), రాజస్థాన్ (2), హిమాచల్ ప్రదేశ్ (1), జమ్మూకశ్మీర్‌కు చెందినవారు ఒకరు ఉన్నారు.

# మేయర్ ఎన్నికలకు ముందు ఆప్‌కు షాక్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాభవం చవిచూసిన ఆమ్ ఆద్మీపార్టీకిమరో షాక్ తగిలింది. ఢిల్లీమున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎన్నికలకు ముందు ఆప్‌కు చెందిన ముగ్గురు కౌన్సిలర్లు బిజెపిలో చేరారు. ఢిల్లీ బిజెపి అధ్యక్షుడు వీరేంద్రసచ్‌దేవ సమక్షంలో వారు పార్టీలో చేరారు. ఏప్రిల్‌లో మున్సిపల్ కార్పొరేషన్ ఢిల్లీలో మేయర్‌ఎన్నికలు జరగాల్సి ఉంది. అంతకుముందే ఈపరిణామం ఆప్‌కు గట్టిషాక్ అని చెప్పాలి. ఆప్ కౌన్సిలర్లు అనిత బసోయా, నిఖిల్ చాప్రాన, ధర్మవీర్‌లు బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం సచ్‌దేవ మీడియాతోమాట్లాడుతూ ఢిల్లీలో త్వరలో కేంద్రం అసెంబ్లీమున్సిపల్ స్థాయిల్లో ట్రిపుల్ ఇంజిన్ సర్కారు ఏర్పడనున్నదని మోడీ వికసిత్‌భారత్ లక్ష్యసాధనలో భాగంగా ఢిల్లీ అభివృద్ధికి ఇదే సరైన తరుణమని అన్నారు. ఢిల్లీని క్లీన్ అండ్ బ్యూటిఫుల్ సిటీగా మార్చేందుకు ఆప్ కౌన్సిలర్లు బిజెపిలో చేరారని చెప్పారు. షెడ్యూలుప్రకారం ఢిల్లీ మున్సిపల కార్పొరేషన్‌లో మేయర్ ఎన్నికలు రానున్న ఏప్రిల్‌లోజరగాలి. 2024 నవంబరులో మేయర్ ఎన్నికలు జరగ్గా మూడు ఓట్ల ఆధిక్యంతో ఆప్ గెలిచింది. ఎంసిడి మేయర్, డిప్యూటిమేయర్ ఎన్నికల్లో కైన్సిర్లతోపాటు ఏడుగురు లోక్‌సభ సభ్యులు,ముగ్గురు రాజ్యసభ సభ్యులు 14 మంది నామినేటెడ్ ఎమ్మెల్యేలకు ఓటింగ్ హక్కు ఉంటుంది. తాజాగా ముగ్గురు ఆప్ కౌన్సిలర్లు బిజెపిలో చేరడంతో ఆప్ సంఖ్యాబలాన్ని బిజెపి అధిగమించినట్లయింది. 2022లో జరిగిన ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో ఆప్ 134 వార్డులు, బిజెపికి 104 వార్డులు, కాంగ్రెస్‌కు తొమ్మిది వార్డులు, ఇండిపెండెంట్లకు 3 వార్డులు దక్కాయి. అయితేమేయర్ ఎన్నికల్లో లోక్‌సభ సభ్యులు నామినేటెడ్ ఎమ్మెల్యేల్లో కొందరు, ఇండిపెండెంట్ కౌన్సిలర్లు ముగ్గురు కాంగ్రెస్ కౌన్సిలర్లు బిజెపి అభ్యర్థికి అనుకూలంగా ఓటేసారు. దాంతో బిజెపి బలం 134 అయింది కానీ రాజ్యసభ సభ్యులు ముగ్గురు ఆప్‌కు ఓటేయడంతోమూడు ఓట్ల తేడాతో ఆప్ ఢిల్లీ మేయర్ పీఠం దక్కించుకుంది. ఈనెల 13న ఎంసిడి బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి రూ.17వేలకోట్లతో బడ్జెట్‌ను కార్పొరేషన్ ఆమోదించింది. పారిశుద్యానికి అత్యధికంగా 4907.11 కోట్లు కేటాయించడంపై సర్వత్రా ప్రశంసలు వస్తున్నాయి.

# క్యాబ్‌డ్రైవర్‌తో ఘర్షణ..ఆపై లాడ్జిలో మాజీ ఎమ్మెల్యే మృతి



**బెంగళూరు, ఫిబ్రవరి 15:** మాజీ ఎమ్మెల్యే కారు ఒక క్యాబ్‌ను వెనకనుంచి స్వల్పంగా ఢీకొట్టింది. ఈ క్రమంలో క్యాబ్‌డ్రైవర్ ఆయనకు మధ్య ఘర్షణ జరిగింది. ఒకరిపై ఒకరు చెంపలపై కొట్టుకున్నారు. ఈ ఘర్షణ తర్వాత అక్కడి లాడ్జిలోకి వెళ్లిన ఆ మాజీ ఎమ్మెల్యే కుప్పకూలి మరణించారు. సిసిటివిల్లో రికార్డయిన ఈ విడియోక్లిప్ సోషల్‌మీడియాలో వైరల్ అయింది కర్ణాటకలోని బెళగావిలో ఈసంఘటన జరిగింది. శనివారం మధ్యాహ్నం మహారాష్ట్రవాది గోమంతక్‌పార్టీకి చెందిన గోవా మాజీ ఎమ్మెల్యే లావూ మామ్లేదార్ కారులో వెళుతున్నారు. ఒక లాడ్జి సమీపంలో క్యాబ్‌ను ఆయన కారు ఢీకొట్టింది. ఈనేపథ్యంలో మాజీ ఎమ్మెల్యేకు క్యాబ్‌డ్రైవర్‌ల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఇది ముదిరి ఘర్షణకు దారితీసింది. దీనితో క్యాబ్‌డ్రైవర్ చెంపపై మామ్లేదార్‌కొట్టారు. ఈ క్రమంలో ఆడ్రైవర్ మరింత రెచ్చిపోయాడు. మాజీ ఎమ్మెల్యే చెంపపై పలుమార్లు కొట్టాడు. ఇంతలో అక్కడున్న జనం జోక్యంచేసుకుని ఇద్దరిని విడిపిం చారు. ఘర్షణ తర్వాత మాజీ ఎమ్మెల్యే అక్కడే ఉన్న లాడ్జిలోకి వెళ్లారు. మెట్లు ఎక్కి లోపలకు వెళ్లిన వెంటనే కుప్పకూలి పడిపోయారు. ఆయనను హాస్పిటల్‌కు తరలించగా అప్పటికే మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు క్యాబ్ డ్రైవర్‌ను అరెస్టుచేసారు. కాగా ఆ లాడ్జిలోని సిసిటివిలో రికార్డయిన విడియోక్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది.



# అదానీ అవినీతిని దాచిపెడుతున్న ప్రధాని మోడీ

## ఆరోపణలు చేసిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** ప్రముఖ వ్యాపారవేత్త గౌతం అదానీ చేసిన అవినీతిని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దాచా పెడుతున్నారని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఈ విషయం గురించి దేశంలో ఎవరైనా ప్రశ్నిస్తే మౌనం దాల్చే ప్రధానమంత్రి అదే ప్రశ్నను విదేశాల్లో ఎవరైనా అడిగితే అది వ్యక్తిగత విషయమని బదులిస్తారు అని రాహుల్ పేర్కొన్నారు. అదానీ అవినీతిని మోడీ అమెరికాలోనూ దాచిపెట్టారు అని ఆరోపించారు. అమెరికాలో జరిగిన ఒక ఉమ్మడి పత్రికా విలేకరుల సమావేశంలో అదానీ గురించి అడిగిన ప్రశ్నలకు బదులిస్తూ భారత్ ఒక ప్రజాస్వామ్య దేశం. వసుధైక కుటుంబకం అనేది మా సంస్కృతి. ప్రపంచం యావత్తు ఒకే కుటుంబమన్నది మా భావన. ప్రతి భారతీయుడు నా వాడేనని నేను నమ్ముతాను అని మోడీ సమాధానమిచ్చారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో జరిగిన చర్చల్లో అదానీ విషయం చర్చకు రాలేదని ఆయన మరో ప్రశ్నకు బదులిచ్చారు.

## దేవాలయ ఉత్సవాల్లో పటాశ్‌ల శబ్దానికి బెదిరిపోయిన ఏనుగులు


# కిందపడి ముగ్గురు భక్తులు మృతి

**కోజికోడ్, ఫిబ్రవరి 15:** కేరళలోని కోజికోడ్ జిల్లాలోని కోయిలాండి సమీపంలోని కురునంగడ్‌లోని మేనక్కులంగర భగవతి ఆలయంలో ఉత్సవ సందర్భంగా ఎక్కడి నుంచో తెచ్చిన రెండు ఏనుగులు బాణాసంచా శబ్దాలు విని అటు ఇటు పరుగెత్త సాగాయి. దానికి తోడు ఆ రెండు ఏనుగులు ఒకదానితో నొకటి తలపడ్డాయి. ఆ క్రమంలో పరిసరాల్లో ఉన్న భక్తులపైకి లంఘించుకున్నాయి. వారిలో ఆ ఏనుగుల దాడికి కొందరు పరుగెత్తగలిగినా మరికొందరు కిందపడి నలిగిపోయారు. చెలరేగిపోయి తొక్కిన ఘటనలో ముగ్గురు అక్కడిక్కడ మృతి చెందగా 24 మంది గాయపడ్డారు. భక్తుల మధ్య కూడా తోపులాట జరిగింది. చాలామంది కిందపడి లేవలేకపోయారు. ఏనుగులు తొక్కిసలాట, భక్తుల తోపులాటల్లో చిక్కుకున్న భక్తులు మృతి చెందిన సంఘటన ఇదే మొదటిది కాదు. వారం పది రోజుల నాడు కేరళలోని త్రిస్సూర్ జిల్లాలోని పైంగన్నికల్ దేవాలయ ఉత్సవాల కోసం తీసుకొచ్చిన ఏనుగొకటి స్నానం చేయిస్తుండగా మదమెక్కి గలాభా సృష్టించింది. ఈ దాడిలో 38 ఏళ్ల యువకుడొకడు ఆనంద్ ఎనుగు తొక్కగా చనిపోయాడు. మావటికి తీవ్రగాయాలయ్యాయి. జనం చూసి బెదిరినపుడు జంతువులు ఇలాగే పరుగులు తీస్తాయి. అందరూ భక్తులు చనిపోవడం తెలిసిందే!

దేవాలయ ఉత్సవాలకు ఏనుగులను తీసుకు రావడం ఊరేగింపులు నిర్వహించడం ఆనవాయితీ, ఇలాంటి వాటిపై కేరళ హైకోర్టు నిషేధించినా సుప్రీంకోర్టు స్టే ఇచ్చింది. డిసెంబరు 2024 తిరువంబాడి, పారమెక్కవు దేవస్థానాలు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా 'స్టే' దొరికింది. ఈ అంశం కోర్టు స్టే ఉన్నందున ఏనుగులు తీసుకు వచ్చి ప్రదర్శనలు నిర్వహించడంలో ప్రభుత్వాలకు వాటిని ఆపే అవకాశం లేకపోయింది.

# ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందనేది సబబుకాదు

## స్పష్టం చేసిన కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందనే వాదనతో తాను ఏకీభవించనని కేంద్ర విదేశాంగశాఖ మంత్రి ఎస్.జైశంకర్ అన్నారు. ప్రజాస్వామ్య భారత్‌లో ఉన్న తామంతా అద్భుతంగా జీవిస్తున్నామని ఓటింగ్‌లో పాల్గొంటున్నామని పేర్కొన్నారు. ఇందుకు గుర్తుగా ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తాను ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తన వేలికి ఉన్న సిరా చుక్కనుచూపించారు. ప్రజాస్వామ్య దిశపై ఆశావాదంతో జీవిస్తున్నామన్నారు. భారత ఎన్నికల ప్రక్రియపై తనకు విశ్వాసం ఉందని అన్నారు. భారత్‌లో ఎన్నికల ఫలితాలు విడు దలైన తర్వాత ఎలాంటి వివాదాలు ఉండవని వివరించారు. మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జైశంకర్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజాస్వామ్యం కష్టాల్లో కూరుకుపోయిందా అని అడిగిన ప్రశ్నపై ప్రసంగించారు. ప్రజాస్వామ్యం మన అవసరాలు తీర్చదని ఓ సెనెటర్ అన్న మాటలకు జైశంకర్ బదులిస్తూ ప్రజాస్వామ్య భారత్ దాదాపు 800 మిలియన్ల మందికి పోషకాహార సహాయాన్ని అందిస్తోందని అన్నారు. అయితే కొన్ని ప్రాంతాల్లో ప్రజాస్వామ్యం సమర్థంగా పనిచేస్తుండగా మరికొన్ని ప్రాంతాల్లో సవాళ్లు ఎదురవుతాయనే విషయాన్ని తానుఅంగీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. దీనిని అన్ని ప్రాంతాల్లో ఒకే విధంగా పరిగణనలోకి తీసుకోవద్దని సూచించారు. భారత్ బలమైన ప్రజాస్వామ్య దేశమని జైశంకర్ అన్నారు. దేశంలో రాజకీయ నిరాశావాదం ప్రబలంగా ఉందన్న వాదనలను ఆయన ఖండించారు. దేశంలో జరుగుతున్న ఎన్నికలపై విదేశీ జోక్యం గురించి పేర్కొన్నారు. ఫిబ్రవరి 14 నుంచి 16 వరకు జర్మనీలోని మ్యూనిచ్‌లో 61వ మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్ జరుగుతోంది.

## ఓ వైపు బర్డ్‌ఫ్లూ కేసులు పైపైకి..

# అయినా 'డిసీజ్ డిటెక్టివ్స్'పై ట్రంప్ సర్కారు వేటు



**వాషింగ్టన్, ఫిబ్రవరి 15:** ప్రభుత్వ వ్యవస్థలో సమూల మార్పులు, ప్రభుత్వ శాఖల్లో వృథా ఖర్చులు తగ్గించడమే లక్ష్యంగా పనిచేస్తోన్న డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం ఉద్యోగాల్లో భారీగా కోతలు పెడుతోంది. తాజాగా డిసీజ్ డిటెక్టివ్స్‌పై వేటు వేసిందని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. అంటువ్యాధుల (మహమ్మారి) నియంత్రణ, నిర్మూలన కార్యక్రమాల కోసం పనిచేసే వారినే 'డిసీజ్ డిటెక్టివ్స్'గా పిలుస్తారు. బర్డ్ ఫ్లూ కేసులు పెరుగుతోన్న తరుణంలో వారిని తొలగించడంపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. ప్రొబేషన్‌లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులందరినీ సాగనంపాలని డొనాల్డ్ ట్రంప్ సర్కారు గురువారం ఆదేశించిన విషయం విదితమే. దీంతో యేడాది కాలంగా ప్రొబేషన్‌లో ఉండి ఇంకా పర్మనెంటు కాని లక్షల మంది ఉద్యోగులపై వేటు పడనుంది. నిరుడు మార్చి నాటికి యేడాది కన్నా తక్కువ కాలం ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్న ప్రొబేషనరీ ఉద్యోగుల సంఖ్య 2,20,000. విద్యా శాఖలో, వినియోగదారుల ఆర్థిక ప్రయోజనాల పరిరక్షణ సంస్థలో ప్రొబేషనరీ ఉద్యోగులకు ఉద్వాసన ఈ వారమే మొదలైంది. వృద్ధులకు కేన్సర్ చికిత్స, మాదకద్రవ్యాలకు బానిసైన వారిని మామూలు పరిస్థితికి తీసుకురావడం వంటి కార్యక్రమాల్లో నిమగ్నమైన పరిశోధక సిబ్బందినీ తీసేస్తున్నారు. ట్రంప్ రెండోవిడత పాలనలో ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కీలకంగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయనకు ట్రంప్ మరిన్ని అధికారాలు కట్టబెట్టారు. ఆయన నిర్వహిస్తోన్న డోజ్ విభాగానికి ప్రత్యేక అధికారాలిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై అధ్యక్షుడు తాజాగా సంతకం చేశారు. ఇకపై ఫెడరల్ ఏజెన్సీలు డోజ్ సహకారం, సంప్రదింపుల తర్వాతే ఉద్యోగుల ఉద్వాసన, నియామకాలపై నిర్ణయం తీసుకోవాలని తాజా ఉత్తర్వుల్లో ట్రంప్ ఆదేశించారు. ప్రతి ఏజెన్సీ ఉద్యోగుల తగ్గింపునకు ప్రణాళికలు చేపట్టాలని, అవసరమైన మేరకు మాత్రమే నియామకాలు చేపట్టాలని అందులో పేర్కొన్నారు.

# భూమిపైకి తిరిగొచ్చాక సునీతా విలియమ్స్‌కు గ్రావిటీ ఇబ్బందులు

## పెన్సిల్ లేపినా వర్కౌట్ చేసినట్టే..



**వాషింగ్టన్, ఫిబ్రవరి 15:** అనుకోని పరిస్థితుల్లో అంతరిక్ష కేంద్రంలో ఉండిపోవాల్సి వచ్చిన ఇద్దరు నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ తిరుగుప్రయాణం దాదాపు ఖరారైంది. ఎనిమిది నెలల ఎదురు చూపుల తర్వాత మార్చి 19న వారు భూమి మీదకు బయల్దేరనున్నారు. జీరో గ్రావిటీ నుంచి గురుత్వాకర్షణ కలిగిన వాతావరణంలోకి రానున్న వారికి సమస్యలు తప్పవట. పెన్సిల్ లేపినా వర్కౌట్ చేసినట్టే ఉంటుందట. ఈ విషయాన్ని విల్మోర్ మీడియాకు వెల్లడించారు.

'గ్రావిటీలో చాలా ఇబ్బందిగా అనిపిస్తుంది. భూమిపై పరిస్థితులకు సర్దుకుపోయే క్రమంలో అసౌకర్యంగా ఉంటుంది. శరీరమంతా భారమైన భావన కలుగుతుంది. పెన్సిల్ ఎత్తినా వర్కౌట్‌తో సమానమవుతుంది' అని విల్మోర్ వెల్లడించారు. స్పేస్‌లో తెలియాడుతూ ఉండే వ్యోమగాములు.. భూమి మీదకు వచ్చిన 24 గంటల్లో ఆ ప్రత్యేక అనుభూతికి దూరమవుతూ ఉంటారు.

ఇదేగాకుండా అంతరిక్షంలో ఎక్కువ కాలం ఉండటం కూడా వారి ఆరోగ్య పరిస్థితిపై ప్రభావం చూపుతుంది. ఒక వ్యోమగామి అంతరిక్షంలోకి ప్రవేశించిన వెంటనే శరీరం స్పేస్ ఎనీమియాకు గురవడం మొదలవుతుందని నాసా నివేదిక చెబుతోంది. ఎర్ర రక్తకణాలను నాశనం చేయడం ద్వారా మైక్రోగ్రావిటీ పరిస్థితుల్లో శరీరం ఆక్సిజన్ అవసరాలను తగ్గించుకుంటుంది. శరీరంలో సమతుల్యతను కాపాడే క్రమంలో వాటి సంఖ్య తగ్గిపోతూ ఉంటుంది. దాంతో అలసట, నిస్సత్తువ, శారీరక, మానసిక పనితీరు దెబ్బతినడం వంటి లక్షణాలు కనిపించొచ్చు. అలాగే గుండె పనితీరు దెబ్బతినే అవకాశమూ ఉంది. ఎముకల సాంద్రత తగ్గిపోతుంది. బోయింగ్ క్రూ ఫ్లైట్ టెస్ట్‌లో భాగంగా నాసా గత జూన్‌లో ఈ ప్రయోగాత్మక పరీక్ష చేపట్టింది. అయితే వారంలోగా వ్యోమగాములు భూమిపైకి తిరిగి రావాల్సి ఉంది. కానీ, ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈ యాత్రలో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. వాహక నౌక థ్రస్టర్లలో లోపాలు తలెత్తటంతో పాటు హీలియం లీకేజీ సమస్యగా పరిణమించింది. దీంతో అందులో ప్రయాణిం చడం సురక్షితం కాదని నాసా తేల్చింది. దాంతో ఎనిమిది నెలలుగా వారు అంతరిక్ష కేంద్రంలోనే ఉండిపోయారు. స్పేస్‌ఎక్స్‌కు చెందిన డ్రాగన్ వ్యోమనౌకలో వారు తిరిగి భూమి మీదకు బయల్దేరనున్నారు.

16-02pg6exHMNWJQE.qxd:16-02pg6exHMNWJQE.qxd 1/1/02 6:50 AM Page 1



# రీసర్వే రద్దు చేసి పాత వెబ్‌ల్యాండ్‌ను పునరుద్ధరించాలి

**విజయవాడ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో ఐవిఆర్ఎస్ , సర్వే పేరిట రీసర్వేలను రద్దు చేసి 2019కు ముందున్న వెబ్‌లాండ్ పద్ధతిని పునరుద్దరించాలని రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్రాధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిం ఎం అప్పలనాయుడులు డిమాండ్ చేశారు. గ్రామ సభలు, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ఫిర్యాదులను పిజిఆర్ఎస్‌లో అప్‌లోడ్ చేసి వెంటనే పరిష్కరించాలని చెప్పిన అధికారులు పరిష్కారం చేసిన వాటిపై ఐవిఆర్ఎస్ సర్వే ద్వారా ఫిర్యాదుదారుడుకు ఫోన్ చేసి మీ పిర్యాదు పరిష్కారమయిందా, మీ వద్ద డబ్బులు తీసుకున్నారా అని విఆర్ఓల మనోభావాలు దెబ్బతినేలా ప్రశ్నిస్తున్నారని , ఫిర్యాదుదారుడు తెలిసీ తెలియక ఆప్షన్ ప్రెస్‌చేస్తే దాని ఆధారంగా విఆర్ఓలను సస్పెండ్ చేస్తామని అధికారులు మెమోలు ఇవ్వడం పై భూపతిరాజు, అప్పలనాయుడులు మండిపడ్డారు. ఈ రీసర్వేపై ప్రభుత్వం పునరాలోచించి నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ఐవిఆర్ఎస్ సర్వే పేరిట ఉద్యోగులపై చర్యలు తీసుకుంటే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేస్తామని హెచ్చరించారు.

# రాష్ట్రంలో వచ్చే ఎన్నికల నాటికి అధికారంలోకి వస్తాం

## - బిఎస్పీరాష్ట్ర అధ్యక్షుడు బందెల గౌతమ్ కుమార్

**విజయవాడ.ఫిబ్రవరి15,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో బహుజన సమాజ్ పార్టీ శక్తివంతమై కార్యకర్తలున్నారని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బందెల గౌతమ్ కుమార్ అన్నారు.బిఎస్పీకి రాష్ట్రంలో బలీయమై ఓటింగ్ ఉందనే విషయాన్ని నిరూపించే దిశలో తమ పార్టీ నిర్మాణాన్ని చేపడతామన్నారు.బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం శనివారం ప్రెస్ క్లబ్ లో జరిగింది. జాతీయ అధ్యక్షురాలు కుమారి మాయవతి చేత రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన బందెల గౌతమ్ కుమార్ . రాష్ట్ర కో ఆర్డినేటర్ గా నియమితులైన బి. పరం జ్యోతి రాష్ట్ర నాయకులు శాలువాలు కప్పి అభినందనలు తెలియచేసారు. అనంతరం బందెల గౌతమ్ కుమార్ మాట్లాడుతూ....తన మీద నమ్మకంతో రాష్ట్ర అధ్యక్షుడుగా నియమించిన బి. ఎస్. పి జాతీయ అధ్యక్షురాలు కుమారి మాయా వతి అందుకు సహకరించిన జాతీయ కో ఆర్డినేటర్ ఆకాష్ ఆనంద్ రాజ్యసభ సభ్యులు, రాష్ట్ర ఇంచార్జి రాంజీ గౌతమ్ కి ధన్యవాదములు తెలిపారు. బహుజన మహా పురుషులు పూలే, అంబేద్కర్, కాన్షిరాం ఆశయాల సాధన కోసం పనిచేస్తూ... రానున్న ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ లో అధికారం చేపట్టడమే ఆశయం గా పార్టీ శ్రేణులను సమాయాత్తం చేస్తానన్నారు.' పార్టీ కార్యకర్తలకు ఒక రక్షణ కవచంగా నిలబడుతానని, పార్టీలో పెద్దల సహకారంతో




బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ప్రసంగిస్తున్న అధ్యక్షుడు గౌతమ్

ఆంధ్రప్రదేశ్ లో అధికారం సాధిస్తామన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గౌతమ్ కుమార్ తెలిపారు. సెంట్రల్ కో ఆర్డినేటర్ బాలయ్య, రాష్ట్ర కో ఆర్డినేటర్ లు జె పూర్ణ చంద్రరావు,మరో కో ఆర్డినేటర్ పరంజ్యోతి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ లో బీసీ కులగణన కొరకు మా పార్టీ పోరాడుతుందని, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై తమ పార్టీ నిరంతరం పోరాడుతుందని, నూతన అధ్యక్షులు గౌతమ్ కుమార్ సారద్యంలో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు తమవంతు కృషి, సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు లకే రాజారావు,వందన్ కుమార్ బచ్చులకూర పుష్పరాజు, మల్లికల్,చిత్ర సేను, గురప్ప,తిరుపతి రావు, సత్యం తదితరులు పాల్గొన్నారు.



చంద్రబాబు,పవన్ కల్యాణ్‌లకు స్వాగతం చెబుతున్న నారా భువనేశ్వరి

# ఎన్టీఆర్ ట్రస్ట్ అంటే పేదవారి ముఖంలో చిరునవ్వు!

## ప్రజాసేవే పరమావధిగా ఎన్టీఆర్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు - ఆపన్నులకు ఉచిత వసతితో కూడిన బ్లడ్ రీసెర్చ్ సెంటర్ - యుఫోరియా మ్యూజికల్ నైట్ లో మంత్రి నారా లోకేష్

**విజయవాడ,ఫిబ్రవరి15,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ ట్రస్ట్ అంటే పేదవారి ముఖంలో చిరునవ్వు, ఎన్టీఆర్ ట్రస్ట్ అంటే భరోసా, ఎన్టీఆర్ ట్రస్ట్ అంటే నమ్మకం. విశ్వ విఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ ఎన్టీఆర్ గారి స్ఫూర్తి, చంద్రబాబు ఆలోచన, భువనేశ్వరి ఆచరణే ఎన్టీఆర్ ట్రస్ట్ అని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ 28వవార్షికోత్సవం సందర్భంగా తలసేమియా బాధితుల కోసం విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించిన యుఫోరియా మ్యూజికల్ నైట్ లో మంత్రి నారా లోకేష్ ఎన్టీఆర్ ట్రస్టు గురించి వివరించారు. తలసీమియా బాధితులకు సహాయం చెయ్యడానికి ముందుకు వచ్చిన అందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. మీరు ఇచ్చిన ప్రతి రూపాయి ఒక ప్రాణాన్ని కాపాడుతుంది. 1997 లో ఒక్క అడుగుతో ఎన్టీఆర్ ట్రస్ట్ ప్రయాణం ప్రారంభమైంది. 28 ఏళ్ల ప్రస్థానంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించింది ఎన్టీఆర్ ట్రస్ట్. విద్య, వైద్యం, స్వయం ఉపాధి, సురక్షిత త్రాగునీరు ఇలా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ తెలుగు ప్రజల మనస్సు గెలుచుకుంది ఎన్టీఆర్ ట్రస్ట్. ప్రకృతి వైపరీత్యాలు వస్తే ప్రజల్ని అందరి కంటే ముందు పలకరించేది, సాయం అందించేది ఎన్టీఆర్ ట్రస్ట్. స్త్రీ శక్తీ తో మహిళలు సొంత కాళ్ళ పై నిలబడే శక్తిని ఇచ్చింది ఎన్టీఆర్ ట్రస్ట్. ఫ్యాక్షన్ బాధిత కుటుంబాలకు అండగా...ఫ్యాక్షన్ హింసకు గురైన అనేక కుటుంబాలకు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆశాజ్యోతిగా నిలిచింది, వారికి విద్య, ఆర్థిక మద్దతును అందిస్తోంది. నా పాదయాత్రలో, ట్రస్ట్ చాలా మంది చిన్న పిల్లల జీవితాలను ట్రస్ట్ ఎలా మార్చేసిందో నేను ప్రత్యక్షంగా చూశాను.అనంతపురానికి చెందిన శ్రావణి అనే యువతి నన్ను కలిసింది. వీరి తండ్రి తగరకుంట ప్రభాకర్ ఫ్యాక్షన్ హింసలో మృతి చెందారు. శ్రావణి, ఆమె ఐదుగురు తోబుట్టువులు ఎన్టీఆర్ మోడల్ స్కూల్ నుండి విద్యను అభ్యసించారు, వారిలో నలుగురు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు అయ్యారు. చిన్నవారైన శ్రావణి ఇప్పుడు బెంగుళూరులో పని చేస్తోంది, ఇది ట్రస్ట్ యొక్క సానుకూల ప్రభావానికి నిదర్శనం. మోనిక అనే యువతి నన్ను అనంతపురంలో కలిసింది. ఫ్యాక్షన్ హింసలో ఆమె తండ్రి శ్రీనివాస్ గౌడ్ చనిపోయారు. మోనిక, ఆమె సోదరి, నాగమణి, ఎన్టీఆర్ మోడల్ స్కూల్‌లో చదువుకున్నారు, నాగమణి హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా మారింది. మోనిక



బాలకృష్ణ దంపతులను ఆహ్వానిస్తున్న లోకేష్

వ్యవసాయ శాస్త్రంలో ఎంఎస్సీ పూర్తి చేసింది. అధికారంతో సంబంధం లేకుండా ఎన్టీఆర్ ట్రస్ట్ చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయం.వరదబాధితులకు ఆపన్నహస్తం2013 ఉత్తరాఖండ్ వరదల్లో 510 మంది తెలుగు ప్రజలు అక్కడ చిక్కుకుపోయారు. ఆ సమయంలో విదేశీ పర్యటనకు వెళ్లి తిరిగి వచ్చిన చంద్రబాబునాయుడు జెట్ లాగ్ లో ఉన్నప్పటికీ వేగంగా స్పందించారు. ఉత్తరాఖండ్ లో చిక్కుకుపోయిన తెలుగు ప్రజలను రక్షించి స్వదేశానికి తీసుకురావడానికి ప్రత్యేక విమానాన్ని ఏర్పాటు చేశారు. వరద బాధితులను విమానాశ్రయం నుండి వారి వారి గ్రామాలకు చేర్చడానికి ప్రత్యేక బస్సులను కూడా ఏర్పాటు చేశారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో స్పందించడంలో ఎన్టీఆర్ ట్రస్ట్ చురుకైన పాత్ర పోషిస్తోంది. ఉత్తరాఖండ్ వరదలు, హుద్ హుద్ తుఫాన్, తిత్లీ, గత ఏడాది విజయవాడ వరదలు, కర్నూలు వరదలు, గోదావరి వరదల సమయంలో బాధితులకు అండగా నిలిచింది. అన్నమయ్య డ్యామ్ కొట్టుకపోయిన సమయంలో 48 బాధిత కుటుంబాలకు 48 కుటుంబాలకు లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఆపన్నులకు అండగా నిలుస్తూ సహాయక చర్యల్లో ఎన్టీఆర్ ట్రస్ట్ ఎల్లప్పుడూ ముందుంటుంది. అవసరమైన వారికి సకాలంలో సమర్థవంతమైన సేవలను అందిస్తోంది. ఆరోగ్యసేవల్లో మేటి ఎన్టీఆర్ ట్రస్ట్ప్రపంచాన్ని వణికించిన కోవిడ్19 మహమ్మారి బాధితులను ఆదుకోవడాన్ని ఎన్టీఆర్ ట్రస్ట్ సవాలుగా స్వీకరించింది. క్లిష్టమైన సమయంలో అవసరమైన వారికి అండగా నిలిచింది. మాస్కులు, మందులు, ఆక్సిజన్‌ను పంపిణీ చేశాం. కోవిడ్ బాధితుల ప్రాణాలను రక్షించడానికి ట్రస్ట్ కార్యకర్తలు అహారాహం శ్రమించారు. మా ప్రయత్నాలు అక్కడితో ఆగలేదు. కోవిడ్19 కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి అంత్యక్రియల కోసం కూడా మేము సాయం అందించాం. దానాలన్నింటిలో కీలకమైన రక్తదానంలో ఎన్టీఆర్ ట్రస్ట్ కీలకపాత్ర వహిస్తోంది. ఇప్పటివరకు 8.70 లక్షల మంది రోగులకు రక్తాన్ని అందించడం ద్వారా ట్రస్ట్ లక్షలాది బాధితల ప్రాణాలను కాపాడింది. తలసేమియా, జన్యుపరమైన రుగ్మతతో బాధపడుతున్న 200 మంది పిల్లలు ట్రస్ట్ నుండి రక్తాన్ని పొందుతున్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తూ మందులను కూడా అందిస్తోంది. ఇప్పటివరకు 13వేల ఆరోగ్య శిబిరాలు, రూ.23 కోట్ల విలువైన మందులను పంపిణీ చేసింది. ట్రస్ట్ ఆధ్వర్యాన సంజీవని ఆరోగ్య క్లినిక్‌లు, నాలుగు మొబైల్ బస్సులను నడుపుతున్నాం. అవసరమైన వారికి ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తున్నాం. 2,020 మంది అనాథలు పూర్తిగా ఉచిత వసతి, విద్యను ఎన్టీఆర్ ట్రస్ట్ అందిస్తోంది. స్త్రీ శక్తి కార్యక్రమం కింద టైలరింగ్ శిక్షణ ద్వారా 7,531 మంది మహిళలు ప్రయోజనం పొందారు. త్వరలోనే మరిన్ని బ్లడ్ బ్యాంకులు, బ్లడ్ రీసెర్చ్ సెంటర్ కూడా ఏర్పాటు చేస్తాం. నిరంతరం ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తున్న ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ భువనేశ్వరిగారు, ట్రస్ట్ టీమ్, సంగీత దర్శకుడు తమన్, హాజరైన వారందరికీ మంత్రి లోకేష్ ధన్యవాదాలు తెలిపారు. తమన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాని సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్,పద్మ భూషణ్ నందమూరి బాలకృష్ణ హాజరయ్యారు.వారిని ట్రస్టు కీ ఆర్గనైజర్ నారా భువనేశ్వరి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమానికి హాజరైన వారంతా స్వచ్ఛంధంగా టిక్కెట్లు తీసుకుని రావడం మంచి పరిణామని ఈ సందర్భంగా ఆమె వారితో వ్యాఖ్యానించారు.వాళ్ళలో మేము ఉన్నామంటూ చంద్రబాబు.పవన్ కల్యాణ్,బాలకృష్ణ వ్యాఖ్యానించారు.మంచి సమాజం కోసం నిరంతరం తపించిన వ్యక్తి ఎన్టీఆర్ అని సీఎం చంద్రబాబు,పవన్ కొనియాడారు. బాలకృష్ణ బసవతారకం పేరుతో క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా, భువనేశ్వరి ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా సేవలందిస్తున్నారని అన్నారు. చంద్రబాబు మాట్లాడుతూ భువనేశ్వరి ఎన్టీఆర్ ట్రస్ట్‌ను సమర్థంగా నిర్వహించగలరనే నమ్మకం ఈ కార్యక్రమం ద్వారా నిరూపితమైందని అన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్‌కు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రూ.50లక్షల విరాళం ఇవ్వడం అభినందనీయమని అన్నారు.

# సంత్ శ్రీ సేవాలాల్ ఆలయ నిర్మాణానికి రూ.5 లక్షలు

## బోడె రామచంద్ర యాదవ్

**పుంగనూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త** బంజారాల సంక్షేమానికి ప్రభుత్వాలు కట్టుబడి ఉండాలని, వారి ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి రూ. 5 లక్షలు, శనివారం ఆయన పుంగనూరు మండలం సుగాలి మిట్టలో జరిగిన శ్రీసంత సేవాలాల్ 286వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుంగనూరు నియోజకవర్గంలో పలు తండాల నుంచి పాల్గొన్న గిరిజన ప్రజలందరూ వారి సాంప్రదాయ సంత్ సేవాలాల్ మహారాజ్ వారి దేవాలయంలో బంజారాలు పూజలు నిర్వహించి ప్రజలకు ప్రసాదం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారాల జీవితంలో కాంతులు నింపిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని పుంగనూరులో ఇంత ఘనంగా నిర్వహించిన పెద్దలకు కమిటీ సభ్యులకు అక్క చెల్లెళ్లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం ప్రజలందరి ఆదర్శవంతమైనదని, వనవాసీలు అనగానే గుర్తొచ్చేది వారి వేషం, భాష, కళలు వీటన్నింటిలనూ వారి తీరు వైవిధ్యంగా ఉంటుంది. వీరి జీవనవిధానం, సంస్కృతి అనేక ఆచారాలు, కట్టుబాట్లతో కూడి ఉన్నప్పటికీ వాటిని రక్షిస్తూనే హైందవ ధర్మం గొప్పదనం, విశిష్టతలను తెలిపి, గిరిపుత్రులకు దశదిశను చూపిన వారు సంత్ సేవాలాల్ మహారాజ్, అందుకే వనవాసీలు వీరిని దేవుడిగా భావించి పూజిస్తారన్నారు. 1739 ఫిబ్రవరి 15న అనంతపురం జిల్లా రాంజీ నాయక్ తండాలో తల్లి ధర్మిణి, తండ్రి భీమానాయక్‌లకు సేవాలాల్ మహారాజ్ జన్మించారని, వీరికి చిన్నప్పటి నుంచి అమ్మవారంటే భక్తి ఎక్కువన్నారు. చిన్నప్పటి నుంచే గోపోషణ, గో సంరక్షణ చేసే సంత సవాలాల్ మహారాజ్ హిందూ సమాజ ధర్మాన్ని కాపాడడంలో కీలకంగా వ్యవహరించారన్నారు. చిన్న వయసు నుంచే ఎన్నో కష్టాలను ఎదుర్కొన్న ఆయనకు, వాటినుంచి లభించిన అనుభవాలే ఆయనను శక్తివంతుడిని చేశాయనీ, ప్రజలు కష్టాలు తన కష్టాలుగా భావించటం వల్లే ప్రజల గుండెల్లో దేవుడి స్థానాన్ని పొందారన్నారు. సంత్ సేవాలాల్ బంజారాల హక్కులు కాపాడడానికి కృషి చేసారని, దేశంలో ఎన్నో ప్రాంతాలలో ఉన్న బంజారాలలో చైతన్యం తీసుకుని వచ్చారన్నారు. బంజరాల ఐక్యతకు కృషి చేయడమే కాక, జాత్ పంచాయితీ అనే పేరుతో హోలీ రోజున అందరూ కలిసేలా ఏర్పాటు చేశారన్నారు. సేవాలాల్ దీక్ష అనే పేరుతో 21 రోజుల పాటు దేవీదీక్షను ప్రోత్సహించారని, నేటికి ఈ దీక్ష కొనసాగుతోందని, హిందూ పండుగల పై అవగాహన కల్పించి, బంజారాల్లో ఉండే హిందూ సాంప్రదాయ నిష్ట, ప్రమాదాలను, ఎదుర్కొనే సాహసం, సామాజిక చైతన్యం లాంటి ఫలితంగానే వారి సంస్కృతి సంప్రదాయాలు,



మతవిశ్వాసాలు ధ్వంసం కాలేదన్నారు. బ్రిటీషర్లు బంజారాలను భారతీయ సమాజం నుంచి విడదీసే ప్రయత్నాలు అనేకం చేసిన కీలకమైన సమయంలోనే సేవాలాల్ మహారాజ్ అవతరించి బంజారాలలో హిందూ చైతన్యాన్ని తీసుకువచ్చారని అన్నారు. బంజారాల జీవిత విధానంలో ఆధునిక పద్ధతుల్లో చైతన్యాన్ని తీసుకువచ్చిన ఘనత సంత్ సేవాలాల్ దేనని, ప్రజా సమస్యపైన పోరాటాలు చెయటమే కాకుండా ప్రజల్లో అనేక అంశాల్లో అవగాహన కల్పించారన్నారు. అటువంటి సంత్ సేవాలాల్ దేవాలయాన్ని పఉుంగనూరు ప్రాంతంలో నిర్మిస్తున్నందుకు కమిటీ సభ్యులకు ప్రజలకు ధన్యవాదాలు తెలిచేస్తూ గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ దేవాలయ నిర్మాణానికి ఐదు లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బిసివై పార్టీ రాష్ట్ర నాయకుల చెనకంటి సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# భారత్ టెక్స్ 2024లో పారిశ్రామిక వేత్తలను ఆకర్షిస్తున్న ఆంధ్రప్రదేశ్ పెవిలియన్

## పెట్టుబడిదారులతో చేనేత జౌళి శాఖ కమీషనర్ రేఖా రాణి కీలక చర్చలు

**విజయవాడ, ఫిబ్రవరి 15,ప్రభాతవార్తప్రతినిధి:** న్యూఢిల్లీలో నిర్వహించిన భారత్ టెక్స్ 2024 లో ఆంధ్రప్రదేశ్ పెవిలియన్ పెట్టుబడిదారులు, పరిశ్రమ ప్రముఖుల దృష్టిని ఆకర్షించిందని చేనేత జౌళి శాఖ కమిషనర్ కార్యాలయం శనివారం విజయవాడలో ప్రకటన విడుదల చేసింది. చేనేత జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి నేతృత్వంలో, ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు ప్రతినిధులు పలు పెట్టుబడిదారులతో కీలక చర్చలు జరిపినట్లు వివరించింది.. రాష్ట్రం అందించే పెట్టుబడి అనుకూల వాతావరణం, అత్యాధునిక మౌలిక సదుపాయాలు, అనుకూల విధానాలను హైలైట్ చేశారు. ప్రపంచ పెట్టుబడిదారులకు ఆంధ్రప్రదేశ్ నూతన జౌళి విధానం గురించి రేఖా రాణి పరిచయం చేసారు. రాష్ట్ర టెక్స్టైల్ అపారెల్, గార్మెంట్స్ పాలసీ 2024- 29కు పలువురు పెట్టుబడిదారుల నుండి విశేష స్పందన వచ్చింది. ఈ సందర్భంగా రేఖా రాణి ఆంధ్రప్రదేశ్ పెట్టుబడిదారులకు ప్రోత్సాహకాలను మాత్రమే కాకుండా, సమగ్ర మౌలిక సదుపాయాలను కూడా అందిస్తుందని చెప్పారు. మెరుగైన రవాణా వ్యవస్థ, ప్రపంచ స్థాయి పోర్ట్ కనెక్టివిటీ, పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం వంటి అంశాలను వివరించారు. టెక్స్టైల్ పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తుందని హామీ ఇచ్చారు. ప్రత్యక్ష పెట్టుబడులు, అంతర్జాతీయ భాగస్వామ్యాలకు బలమైన ప్రాధాన్యంపై సదస్సులో పలు కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. కర్ణాటకకు చెందిన పెట్టుబడిదారులు ఆంధ్రప్రదేశ్‌లో టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపారు. రాష్ట్ర భౌగోళిక ప్రాధాన్యత, పెట్టుబడి అనుకూల విధానాల వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో ఇంటిగ్రేటెడ్ టెక్స్టైల్ పార్క్ స్థాపనపై చర్చలు జరిపారు. ఈ పార్క్ ఏర్పాటు వల్ల ప్రాంతీయంగా టెక్స్టైల్ ఉత్పత్తి పెరగడంతో పాటు, ఎగుమతులకు మరింత తోడ్పాటు కలుగుతుందన్న అంచనాలు ఉన్నాయి. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ ప్రతినిధులతో రేఖా రాణి సమావేశమై, హస్తకళల కార్మికులకు కొత్త డిజైన్లు, మార్కెట్‌ఓరియెంటెడ్ ఉత్పత్తులను పరిచయం చేయడం, అంతర్జాతీయ మార్కెట్లలో వారి ఉత్పత్తులకు గిరాకీ పెంచడం గురించి చర్చించారు. అంతర్జాతీయ విస్తరణలో భాగంగా,



నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ ప్రతినిధులతో చేనేత జౌళి శాఖ కమీషనర్ రేఖా రాణి

హస్తకళల ఎగుమతి ప్రోత్సాహక మండలి ద్వారా రష్యా ప్రతినిధి బృందంతో కూడా ఆంధ్రప్రదేశ్ అధికారులు సమావేశమయ్యారు. హస్తకళల ఉత్పత్తులను రష్యా మార్కెట్‌కు ఎగుమతి చేసే అవకాశాలను ఈ సమావేశంలో చర్చించారు. ఇది రాష్ట్ర హస్తకళ పరిశ్రమకు ఒక కొత్త దశగా మారనుంది. భారత్ టెక్స్ 2024లో తమ ప్రాబల్యాన్ని ప్రదర్శిస్తూ, ఆంధ్రప్రదేశ్ తనను ప్రపంచ స్థాయి టెక్స్టైల్ హబ్‌గా అభివృద్ధి చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. రేఖా రాణి పెట్టుబడులను ఆకర్షించడంలో, కొత్త భాగస్వామ్యాలను ప్రోత్సహించడంలో, పరిశ్రమ లో వినూత్న అభివృద్ధికి తోడ్పడడంలో కీలక భూమిక పోషించారన్నారు.

# పెద్దగట్టు జాతర సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు

**విజయవాడ క్రైం,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర రెండవ అతి పెద్ద జాతర దురాజుపల్లి పెద్దగట్టు జాతర నేటి నుండి ఈ నెల 20 వరకు జరుగనున్న సందర్భంగా భక్తుల సౌకర్యార్థం జాతీయ రహదారి నెం.65పై వాహనాలను మళ్ళించినట్లు సిపి రాజశేఖరబాబు వెల్లడించారు. జాతర జరుగు ప్రదేశం సూర్యాపేట పట్టణానికి 3 కిలోమీటర్ల దూరంలో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి-65పై ఉంటుంది కావున వాహనాల మళ్ళింపు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. 16వ తేదీ తెల్లవారుజాము నుండి ఈ ట్రాఫిక్ ఆంక్షలు అమలవుతాయని ఆయన తెలిపారు. నార్కట్ పల్లి వద్ద హైదరాబాద్ నుండి విజయవాడ వైపు వెళ్ళే వాహనాలను నార్కట్‌పల్లి వద్ద మళ్ళించి నల్గొండ వైపుగా మిర్యాలగూడ, హుజూర్నగర్, కోదాడ మీదుగా విజయవాడకు పంపడం జరుగుతుంది. కోదాడ వద్ద:

విజయవాడ నుండి హైదరాబాద్ వెళ్ళే వాహనాలను

కోదాడ వద్ద మళ్ళించి హుజూర్నగర్,నేరేడుచర్ల, మిర్యాలగూడ, నల్గొండ,నార్కట్‌పల్లి మీదుగా హైదరాబాద్‌కు మళ్ళించడం జరుగుతుందని తెలిపారు.

# దుర్గమ్మఆలయంలో సామూహిక స్తోత్ర పారాయణ

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 15, ప్రభాత'వార్త' :** దుర్గమ్మవారి ఆలయంలో శనివారం హైదరాబాద్‌కు చెందిన సులోచన ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామూహిక స్తోత్ర పారాయణలను నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపకురాలు శైలజ తో పాటు పలు ప్రాంతాలకు చెందిన మహిళా భక్తబృందాలు పాల్గొని శ్రీ లలితా సహస్ర నామం, ఖడ్గమాల, తదితర శ్రీ అమ్మవారి స్తోత్రాలను భక్తితత్పరతతో పారాయణ చేశారు.



# స్వచ్ఛ ఆంధ్రా దివస్ కార్యక్రమంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ సిబ్బంది

**విజయవాడ,ఫిబ్రవరి15,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాలనే ముఖ్యమంత్రి గారి పిలుపు మేరకు మూడో శనివారం ఈరోజు స్వచ్ఛ ఆంధ్రస్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ సిబ్బందితో కలిసి నిర్వహించినట్లు ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. ఫిబ్రవరి నెల సోర్సు రిసోర్సు థీమ్ లో భాగంగా రాబోవు వేసవి కాలం దృష్ట్యా నీరు వృధా కాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వాటర్ బాటిల్స్ లో త్రాగి వదిలేసే మిగిలిన నీటిని వృధాగా పారబోయకుండా వాటిని మొక్కలకు అందించారు. ఇందులో భాగంగా విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయ ప్రాంగణం, పరిసరాల పరిశుభ్రం చేశారు. చెత్త నిల్వలను శుభ్రపరచి , తిరిగి ఆప్రదేశంలో వ్యర్థాలు వేయకుండా మొక్కలు పెంపకం నిర్వహించాలన్నారు. తడిచెత్త, పొడిచెత్త వేరు చేయడం, పేపర్లు, కంప్యూటర్ వేస్టేజ్ రీయూజ్ పై సూచలు ఇచ్చారు. భవిష్యత్ తరాల వారికి పర్యావరణ పరిశుభ్రతపై అవగాహన కల్పించడం,ఇదే సంప్రదాయాన్ని మునుముందు వారు కొనసాగించడానికి స్వచ్ఛ ఆంధ్రస్వచ్ఛ దివస్ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.

# ఆకాశవాణి విశ్రాంత ఎనౌన్సర్, రచయిత ఎ.బి.ఆనంద్ కన్నుమూత!

## - పలువురి నివాళి

**విజయవాడ,ఫిబ్రవరి15,ప్రభాతవార్తప్రతినిధి:** ఆకాశవాణి విజయవాడ, విశాఖలలో అనౌన్సరుగా సుదీర్ఘకాలం పనిచేసి పదవీ విరమణ పొందిన ఏ.బి.ఆనంద్ శనివారం ఉదయం విజయవాడ మాచవరంలోని తన నివాసంలో గుండెపోటుతో మరణించారు. ఆయన వయసు 86 సంవత్సరాలు. ఆయనకు భార్య అరుణకుమారి, కుమారుడు ఎ.రమేష్, కుమార్తె సి.పద్మజ వున్నారు. ఏబి ఆనంద్ గారి వివాహం గోరా గారి సారధ్యంలో జరిగింది. ఏ.బి.ఆనంద్ అనౌన్సరుగానే కాక నటుడిగా, సంపాదకుడిగా, రచయితగా ఎంతో ప్రఖ్యాతి గాంచారు. నాటక విభాగంలో నండూరి సుబ్బారావుతో కలిసి శిఫార్సు, హరహర మహదేవ, భక్త శబరి, వివేకానంద, రారాజు వంటి ఎన్నో నాటికల్లో ముఖ్యపాత్రలు పోషించారు. రచయితగా అనేక పుస్తకాలు రాశారు. ఎంతోమంది నటులను, రచయితలను ఆకాశవాణికి పరిచయం చేశారు. 8వ దశకంలోఅభిరుచి పేరుతో ఒక సాహిత్య కార్యక్రమం నిర్వహించారు. మొదట రెడ్డిజ్యోతిఖి, ఆ తర్వాత ఆ పత్రిక పేరును మనజ్యోతిగా మార్చి మాసపత్రికగా నడిపారు.

# అన్ని వర్గాలకు మేలు చేసేలా కేంద్ర బడ్జెట్

## కూటమిలో విభేదాలు లేవు: మంత్రి సత్యకుమార్ యాదవ్

**అనంతపురం సిటి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** దేశంలో అన్ని వర్గాలకు మేలు చేసేలా కేంద్ర బడ్జెట్ ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో విలేకరుల సమావేశంలో అనంతరం నగరంలోని ఒక ప్రవేట్ హోటల్ లో వ్యాపార వర్గాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ సముతుల్యంగా ఉందని,రాష్ట్రాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూనే మౌలికసదుపాయం,వ్యవసాయం,వైద్య ,విద్య, టెక్నాలజీ రంగాల్లో నూతన మార్పులు తెచ్చేలా కేంద్రం ప్రణాళికను రచించిందన్నారు.అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో రూ.2.5లక్షల కంటే మించిన ఆదాయంపై పన్ను వసూలు చేసేదని, కానీ మోదీ ప్రభుత్వం ఆ మొత్తాన్ని ఐదురెట్లు పెంచి రూ. 12 లక్షలు చేసి మధ్యతరగతి కుటుంబాలకు ఊరట కలిగించిందన్నారు.అదే విధంగా వ్యవసాయ రంగానికి పెద్దపీట వేశారని,ఉపాధి హామీ పథకంలో పనిదినాలు పెంచి కూలీలకు ఉపాధి పెంచమని,ప్రజల తలసరి ఆదాయం పెంచే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తోందన్నారు.విద్యా రంగంలో పెనుమార్పులకు శ్రీకారం చుట్టి యువతకు ఉపాధి,ఉద్యోగ అవకాశాలు పెంపొందించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. దేశంలో వైద్య విద్యకు పెద్దపీట వేస్తూ 75 వేల మెడికల్ సీట్లు ఐదేళ్లలో పెంచే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు.రాష్టంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని,వైద్యులు సమయ పాలన పాటించాలని ఆదేశించామన్నారు.రాష్టంలో కింది స్థాయిలో స్థానిక నేతల మధ్య కొన్నిచోట్ల విభేదాలు ఉండవచ్చుని,రాష్ట్ర ముఖ్య నేతల మధ్య ఎటువంటి విభేదాలు లేవని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, ప్రధాన కార్యదర్శి కార్యదర్శి అశోక్ రెడ్డి,సీనియర్ నేతలు సంధి రెడ్డి శ్రీనివాసులు,చిరంజీవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్.



## విశాఖ ఎంపీ శ్రీ భరత్‌కు ఘన స్వాగతం



విశాఖపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల కోరిక అయిన వాల్తేరు డివిజన్ ను నూతన సౌత్ కోస్ట్ రైల్వే జోన్ లోనే ఉంచేందుకు కృషి చేసి శనివారం విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ కి రైల్వే ఉద్యోగులు ఎయిర్పోర్ట్ వద్ద ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రైల్వే యూనియన్ సీనియర్ విశ్రాంత నాయకులు చలసాని గాంధీ, రైల్వే నాయకులు ఆర్.వి.ఎస్.ఎస్ రావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



నగరంలోని ఒక వివాహ కార్యక్రమంలో పాల్గొనేందుకు శనివారం విశాఖ చేరుకున్న ఐటీ శాఖ మంత్రి , తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు ఎయిర్ పోర్టులో మంత్రి ఘనస్వాగతం పలికారు. లోకేషన్ స్వాగతించిన వారిలో ఎంపీ శ్రీభరత్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, కోళ్ల లలిత కుమారి, పీల శీను, కూటమి నాయకులు ఉన్నారు.

# విశాఖ లో రైల్వే అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తాం

### సౌత్ కోస్ట్ రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటాం - విశాఖ ఎంపీ శ్రీభరత్ వెల్లడి

విశాఖపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: డివిజన్ తో కూడిన రైల్వే జోన్ సాధించినందుకు రైల్వే యూనియన్ తరుపున ఎంపీ శ్రీభరత్ కృతజ్ఞతలు తెలిపేందుకు రైల్వే ఉద్యోగులు, స్థానిక నాయకులు అధిక సంఖ్యలో శనివారం సాయంత్రం లాసన్ బే కాలనీ వద్ద ఎంపీ శ్రీభరత్ నివాసం వద్దకు వచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ, ఎవరి పనిని వారు సక్రమంగా చేస్తే ఇటువంటి ఫలితాలు ఉంటాయి అని అన్నారు.. రాష్ట్ర కూటమి నాయకులు, కేంద్ర ప్రభుత్వం కి పలు మార్లు వాల్తేరు డివిజన్ గురించి విన్నవించారని అనుకు ప్రతిఫలం ఈరోజు డివిజన్ తో కూడిన జోన్ సాధ్యమైంది అని ఆయన అన్నారు.. విశాఖ లో రైల్వే అభివృద్ధి కోసం ఖచ్చితంగా కృషి చేస్తానని అందుకు రైల్వే ఉద్యోగుల సహకారం ఎంతో అవసరం అని ఆయన ఈ సందర్భంగా అన్నారు.. సౌత్ కోస్ట్ రైల్వే జోన్ కార్యకలాపాలను ప్రారంభించే దిశగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరతాం అని ఆయన అన్నారు . రైల్వే యూనియన్ నాయకులు చలసాని గాంధీ మాట్లాడుతూ ఒక కేబినెట్ నిర్ణయాన్ని మళ్ళీ వెనక్కు తీసుకొని కొత్త డివిజన్ ఏర్పాటు చేశారు అంటే అది శ్రీభరత్ గారి కృషి వల్లనే అని ఆయన్ను కొనియాడారు. శ్రీభరత్ గారు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అని, రైల్వే సమస్యలను మరింత కేంద్రం దృష్టి కి తీసుకువెళ్ళాలి అని ఆయన కోరారు.



## కేజీహెచ్ ఆక్సిజన్ ప్లాంట్ వద్ద పటిష్ట భద్రత

### సూపరిండింటెంట్ డాక్టర్ శివానంద



విశాఖపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: కింగ్ జార్జ్ ఆసుపత్రిలో ఆక్సిజన్ ప్లాంట్ వద్ద ఇక్కడ ఎటువంటి ఇబ్బంది లేకుండా పటిష్ట భద్రత చర్యలు తీసుకున్నట్లు ఆసుపత్రి సూపర్డెంట్ పి.శివానంద తెలిపారు. ఇటీవల ఆక్సిజన్ ప్లాంట్ వద్ద ఉన్న పైపులను కొంతమంది వ్యక్తులు కోతకు పూరి చేయడంతో ఆయా ప్రాంతంలో ప్రత్యేకంగా ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేసి చర్యలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు శనివారం డీసీఎస్ ఆర్ఎంవో డాక్టర్ మెహర్, డిప్యూటీ సూపరిండింటెంట్ డాక్టర్ వాసవీలత సీఎ స్ఆర్ బ్లాక్ వద్ద ఉన్న ఆక్సిజన్ ప్లాంట్ పరిసరాలను తనిఖీ చేశారు. అక్కడ బయట వ్యక్తులు లోపలికి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు, ప్లాంట్ వాల్వు వద్ద కూడా పూర్తిస్థాయిలో భద్రతా చర్యలు చేపట్టారు. ఆక్సిజన్ ప్లాంట్ల వద్ద ఆసుపత్రికి సంబంధించిన సెక్యూరిటీని 24 గంటలు ఉండే విధంగా పటిష్టం చేస్తున్నా మన్నారు. ముఖ్యంగా ఆసుపత్రిలో రాత్రి సమ యాల్లో మరింత మంది సెక్యూరిటీ గార్డులను సైతం అదనంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

**జిబిఎస్ రోగులకు మెరుగైన వైద్యం**

ఇదిలా ఉండగా కింగ్ జార్జ్ ఆసుపత్రిలో జిబిఎస్(గులియన్ బారే సింద్రోమ్) అనే అరుదైన వ్యాధితో బాధపడుతున్న ఐదుగురు రోగులు జనరల్ మెడిసిన్ వార్డులో చికిత్స పొందుతున్నారని,వీరందరికీ ప్రత్యేకంగా వైద్యులను ఏర్పాటు చేసి మెరుగైన వైద్య చికిత్సలు అందజేస్తున్నట్లు సూపర్డెంట్ డాక్టర్ పి. శివానంద తెలిపారు. శనివారం డిప్యూటీ సివిల్ సర్జన్ ఆర్ ఎం ఓ డాక్టర్ మెహర్, డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ వాసవిలతతో కలిసి వార్డులో చికిత్స పొందుతున్న రోగుల వద్దకు వెళ్లి పరామర్శించి వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడే వైద్యులు నర్సింగ్ సిబ్బందికు వైద్యం విషయంలో ఎక్కడ ఎటువంటి ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## స్వచ్ఛాంధ్ర లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్కరం భాగస్వాములు కావాలి

### ఏపీఈపీడీసీఎల్ సిఎండి పృథ్వీతేజ్



విశాఖపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: స్వచ్ఛాంధ్ర లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్కరం భాగస్వాములు కావాలని ఏపీఈపీడీసీఎల్ సిఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్పోరేట్ కార్యాలయంలో 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఇందులో భాగంగా సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ను స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఉద్యోగులందరి చేత సిఎండి పృథ్వీతేజ్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జరిగిన పరిసరాల పరిశుభ్ర కార్యక్రమంలో సంస్థ అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు వి విజయలలిత, బి రామచంద్రప్రసాద్, సీజీఎం లు డి సుమన్ కళ్యాణి, జె శ్రీనివాసరావు, అచ్చి రవికుమార్, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకుందాం

### ఆరోగ్యకర వాతావరణంలో పని చేద్దాం
### జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



విశాఖపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందామని, ఆరోగ్యకర, ఆహ్లాదకర వాతావరణంలో పని చేద్దామని స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఫిబ్రవరి నెల మూడో శనివారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలలు, పాఠశాలలు, ఇతర సంస్థల పరిధిలో అధికారులు, సిబ్బంది, విద్యార్థులు స్వచ్ఛందంగా పరిసరాల పరిశుభ్రతా చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డీఆర్వో, అధికారులు, సిబ్బంది స్వచ్ఛందంగా పాల్గొని కలెక్టరేట్ పరిసరాలను శుభ్రం చేశారు. చెత్తాచెదారం తొలగించారు. గార్డెన్ లోని పిచ్చి మొక్కలను తీసేశారు. తడిచెత్త, పొడిచెత్తను వేర్వేరు చేస్తూ డస్ట్ బిన్లలో వేశారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ ఆవశ్యకతను తెలుపుతూ పోస్టర్ను

తరువాయి 8లో..

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్**

అనకాపల్లి, ఫిబ్రవరి 15, ప్రభాత వార్త : మనం నివశిస్తున్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ తెలిపారు. శనివారం తుమ్మపాల గ్రామంలో నిర్వహించిన స్వర్ణఆంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టరు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా చెత్తను తడి, పొడి విడిదీసే విధానంపై అధికారులు స్థానికులకు కల్పిస్తున్న అవగాహన కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రతి ఇంటినుండి చెత్తను తడి, పొడిగా విడదీసి పారిశుద్య సిబ్బందికి అందించాలని జిల్లా కలెక్టరు ప్రజలకు తెలియజేసారు. గ్రామం పరిశుభ్రంగా ఉంచుకోవడంలో స్థానికుల సహకారం ఉండాలని, వారు స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలో పారిశుద్యం పరిస్థితులను పరిశీలించి రోడ్డుపై చెత్తకుప్పలు ఉండటంపై అసంతృప్తి వ్యక్తంచేసారు. దుకాణదారులు, హెూటళ్లు చెత్తను డస్ట్ బిన్ లలో వేసి గ్రామ పంచాయతీ సిబ్బందికి అందించాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వాటిని మూసివేయించడం జరుగుతుందని హెచ్చరించారు. వారం రోజులలో గ్రామంలో మొత్తం చెత్తకుప్పలు తొలగించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో భాగంగా రెవిన్యూడివిజినల్ అధికారి షేక్ ఆయిషా, ఎస్.డి.సి. మరియు మండల ప్రత్యేక అధికారి సుబ్బలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి ఆర్. శిరీషారాణి, జిల్లా పరిషత్ డిప్యూటీ సి.ఇ.ఒ. కె. రాజుకుమార్, ఎం.పి.డి.ఒ. కె.వి.నర్సింహరావు, ఇ.ఒ. పిఆర్డి. మరియు గ్రామ వార్డు సచివాలయఅధికారి ఇ. నాగలక్ష్మి గ్రామంలో పర్యటించి షాపులు, ఇండ్ల లోని చెత్తను కాలువలలోను, రోడ్డుపైన వేయకూడదని, ప్రతి ఒక్కరు చెత్తబుట్టలను వినియోగించాలని అవగాహన కల్పించారు.

## వైద్య విద్యార్థులు భావితరాలకు ఆదర్శం కావాలి

### జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్



పాడేరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త : ప్రథమ సంవత్సరం వైద్య విద్యార్థులు భావితరాల విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ స్పష్టం చేసారు. విద్యతో పాటు సామాజకి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ శనివారం స్థానిక ప్రభుత్వ మెడికల్ కళాశాలను సందర్శించారు. అనాటమీ విభాగంలోని బయోకెమిస్ట్రీ, హిస్టోలజీ ల్యాబ్, బోధనా తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థులతో మాట్లాడుతూ సామాజిక సేవా క్లబ్, సాంస్కృతి కార్యక్రమాల క్లబ్, డ్రాయింగ్ క్లబ్లు ఏర్పాటు చేయాలని విద్యార్థులకు సూచించారు. వైద్య విద్యార్థులకు ఫోటో గ్రఫీ, వీడియో గ్రఫీలో ఆశక్తి ఉంటే ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేద్దామన్నారు. క్లబ్బులు, సామాజిక సేవా కార్యాక్రమాలు నిర్వహణకు నిధులు మంజూరు చేస్తామని చెప్పారు.

**భవన నిర్మాణాలు వేగంగా పూర్తి చేయండి**

అనంతరం మెడికల్ కళాశాల నిర్మాణ సంస్థ ప్రతినిధులు, ఇంజనీరింగ్ అధికారులతో భవన నిర్మాణాల పురోగతిపై సమీక్షించారు. అదనపు వర్కర్ల ను నియమించి నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పంచాయతీ అధికారులు, గ్రామీణ నీటి సరఫరా విభాగం, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సందర్శించి మురుగు కాలువల చర్యలు చేపట్టాలన్నారు. సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుపై ఆరా తీసారు. బ్లాక్1 ఏప్రిల్ లోను, బ్లాక్ 2 ఆగస్టు, బ్లాక్ 3 జూన్ నెలలో పూర్తి చేస్తామని ఇంజనీరింగ్ అధికారులు వివరించారు. వసతి గృహాలను ఏప్రిల్ నెల నాటికి పూర్తి చేస్తామని పేర్కొన్నారు. వైద్య విద్యార్థినీ, విద్యార్థుల వసతి గృహాలను సిబ్బంది నివాస గృహాలను మే నెలలో పూర్తి చేయడం జరుగుతుందన్నారు. నెట్ వర్కు కవరేజి, కాలేజీ బస్సులు ఆడిటోరియం, ఆట స్థలం ఏర్పాటు చేయాలని వైద్య విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డి. హేమలతా దేవి, వైస్ ప్రిన్సిపాల్ కె. లక్ష్మి కుమారి, ప్రొఫెసర్ డా. శిరీషా, ఈ ఈ అచ్చంనాయుడు, డి. ఇ.లు. జి.ఎస్. ఎన్. వర్మ, ఎ. ఫణికుమార్, జె. ఇ. సురేష్, డిజి ఎం, మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను శుభ్రంగా ఉంచుకుందాం

(7వ పేజీ నుంచి తరువాయి)

ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని, దాని ఆవశ్యకతను గుర్తించి ఇతరులకు తెలియజేయాలని సూచించారు. భాగంగా ప్రతి ఒక్కరూ సేకరించిన వ్యర్థాలను వేర్వేరు డబ్బాల్లో వేసి తరలించాలని పేర్కొన్నారు. తడి, పొడి చెత్త, ప్రమాదకర వ్యర్థాలను వేరు చేసి తరలించటంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని చెప్పారు. స్వచ్ఛ విశాఖ సాధనలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ తమ పరిధిలో పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. అనంతరం అందరి చేతా స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేయించారు.

## వ్యర్థ రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దుదాం.

**విశాఖ జిల్లా కలెక్టర్ మరియు జీవీఎంసీ ఇన్ చార్జ్ కమిషనర్ ఎమ్.ఎన్.హరేంధిర ప్రసాద్**

విశాఖపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:



వ్యర్థ రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దుదామని విశాఖ జిల్లా కలెక్టర్ మరియు జీవీఎంసీ ఇన్ చార్జ్ కమిషనర్ ఎమ్.ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు . శనివారం ఆయన రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 2025 జనవరి నుండి డిసెంబర్ వరకు ప్రతినెల 3వ శనివారం స్వర్ణ ఆంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో భాగంగా 2వ జోన్ ఎండాడ ప్రాంతంలో ఆర్.ఆర్.ఆర్ సెంటర్ ప్రాంగణంలో ఫిబ్రవరి 15 శనివారం వ్యర్థాల విభజన, సేంద్రీయ ఎరువు తయారీ వాటి వినియోగముపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఇంటిలోని నిత్యం ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను కాలువలలో, బహిరంగ ప్రదేశాలలో పడవేయకుండా వాటిని తడి ,పొడి ,ప్రమాదకరమైన వ్యర్థాలుగా విభజించి పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలన్నారు.అలాగే తడి వ్యర్థాలనుండి ఇంటి వద్దే సేంద్రియ ఎరువును తయారు చేసుకుని మిద్దె తోటలపై, కమ్యూనిటీ గార్డెన్లలో కూరగాయలు, పండ్లు, పూల మొక్కలకు వినియోగించుకోవాలని తద్వారా ఆర్థిక లాభం చేకూర్చుకోవడమే కాకుండా , ఆహ్లాదకరమైన పర్యావరణం చేకూరి ఆరోగ్య జీవనానికి దోహదపడుతుందని తెలిపారు. అలాగే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులకు స్వస్తి పలికి ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించాలన్నారు.ప్లాస్టిక్ వ్యర్థాలు, బహిరంగ ప్రదేశాల్లో,కాలువలలో పడవేయడం వలన కాలువలలో అడ్డంకులు ఏర్పడి పొంగిపొర్లుతున్నాయన్నారు. తద్వారా జీవీఎంసీ కి ఎంతో ఆర్థిక నష్టం కలుగుతోందని, దోమలు వృద్ధి చెంది సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు అనారోగ్యానికి గురవుతారన్నారు.వ్యర్థాల పునర్వినియోగ ప్రక్రియకు నివాసిత సంక్షేమ సంఘాలు , ఎస్ హెచ్ జి మహిళా సభ్యులు , ఆర్పీలు సహకరించినట్లయితే వ్యర్థ రహిత నగరంగా విశాఖను ప్రజల సహకారంతో తీర్చిదిద్దవచ్చునన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన స్వర్ణ ఆంధ్ర ,స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను నెలరోజుల పాటు ప్రజలందరూ పాటించి అవగాహన కలిగి ఉండాలని తద్వారా స్వచ్ఛ విశాఖను మనం అభివృద్ధి చేసుకోవచ్చుని కలెక్టర్ సూచించారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు రాష్ట్రమంతటా , స్వచ్ఛ విశాఖ లక్ష్యంగా నగరంలో గల అన్ని వార్డులలో అన్ని ప్రాంతాలలో ప్రజల సహకారంతో జరుగుతున్నాయన్నారు. అనంతరం జీవీఎంసీ అదనపు కమిషనర్ ఆర్.సోమన్నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా 3వ శనివారం సేంద్రియ ఎరువు తయారీ దాని వినియోగం పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నగరంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కమీషనర్లు డి.వి.రమణమూర్తి, ఎస్.ఎస్.వర్మ, ప్రధానవైద్యాధికారి డాక్టర్ .ఇ.ఎన్.వి.నరేష కుమార్, కార్యనిర్వహక ఇంజినీరు శాంతిరాజ్, ఎ.ఎం.ఒ.హెచ్. డాక్టర్ ఎన్.కిషోర్, ఉద్యానవనం అధికారులు, శానిటరీ సూపర్ వైజర్లు, శానిటరీ ఇన్ స్పెక్టర్లు, ఎపిడిలు, నివాస సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప రవాణా శాఖ కార్యాలయంలో స్వచ్ఛఆంధ్ర - స్వచ్ఛ దివాస్

మాధవధార ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:



ఉప రవాణా శాఖ కార్యాలయంలో శనివారం "స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్" కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ ఉప రవాణా కమీషనర్ ఆర్ సి హెచ్ శ్రీనివాస్ సిబ్బందితో కలిసి కార్యాలయ ప్రాంగణంలో పరిశుభ్రత చేపట్టారు.అనంతరం సిబ్బంది కలిసి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసారు.ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమం చేయడం జరుగుతుందన్నారు.మన చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.కార్యక్రమంలో ఆర్ టి ఓ దేవి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బుచ్చి రాజు, సిబ్బంది ఉన్నారు.

## వాస్తవాల్ని వెలుగులోకి తెచ్చే.. మీడియాను బెదిరిస్తారా?

### నోటీసులు వెనక్కు తీసుకోకపోతే ఉద్యమం చేపడతాం

**ఆర్డీవో శ్రీలేఖ నిరంకుశత్వంపై గళమెత్తిన దళిత, మహిళ ప్రజా సంఘాలు, జర్నలిస్టు యూనియన్లు హెచ్చరిక**



విశాఖపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:

[illegible]

## ఆనందపురం మండలంలో డిపీవో పర్యటన

### స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ పై ప్రజలకు అవగాహన

ఆనందపురం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త





[illegible]

# 10వ వార్డులో ఆదర్శ ఫ్యామిలీ క్లినిక్ ప్రారంభించిన ఎమ్మెల్యే వెలగపూడి

ఆరిలోవ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం స్థానిక పదో వార్డ్ సుందర్ నగర్ లో ఆదర్శ ఫ్యామిలీ క్లినిక్ ను శనివారం తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వార్డ్ లో పేదలు ఎక్కువగా ఉన్నారని వీరికి ఉపయోగపడేలా క్లినిక్ నుండి సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, క్లినిక్ డైరెక్టర్లు డాక్టర్ అఖిలేష్ మధు, డాక్టర్ హారిక చౌదరి, వార్డ్ కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్, బుడుమూరి గోవింద్ , బలగ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## జీవీఎంసీ ఉన్నతాధికారులతో విశాఖ జిల్లా కలెక్టర్ సమీక్ష

విశాఖపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :



విశాఖ నగర ప్రజలకు మౌలిక వసతుల కల్పనలో జీవీఎంసీ అధికారులు సమిష్టిగా పనిచేయాలని విశాఖ జిల్లా కలెక్టర్ మరియు జీవీఎంసీ ఇన్ చార్జ్ కమిషనర్ డా.ఎమ్ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో తన చాంబర్లో జీవీఎంసీ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలో ఇంటింటి నుండి శతశాతం విభజించిన వ్యర్థాల సేకరణ జరగాలని, నగరంలో డ్రైనేజీలలో ఎక్కువగా వ్యర్థాలు ( డ్రైనేజ్ వల్నరబుల్ పాయింట్స్) వేస్తున్న ప్రదేశాలను గుర్తించి పరిశుభ్రత చర్య చేపట్టాలని, అలాగే వ్యర్థాలు వేసే వారిని గమనించి వారి వద్ద నుండి అపరాధ రుసుములను వసూలు చేయాలని , బహిరంగ ప్రదేశాలలో అధికంగా వ్యర్థాలు వేస్తున్న ప్రదేశాలను (గార్బేజ్ వల్నరబుల్ పాయింట్స్) గుర్తించి పరిశుభ్రతా చర్యలను సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు ప్రత్యేక కార్యచరణ చేపట్టాలని ఆదేశించారు. స్టీల్ ప్లాంట్ ప్రాంతంలో పారిశుద్ధ్య పనులు నిర్వహించుకునేలా , దోమలు వృద్ధి చెందకుండా పరిశుభ్రత చర్యలు చేపట్టేలా స్టీల్ ప్లాంట్ యాజమాన్యానికి తెలియపరిచి చర్యలు చేపట్టాలని, సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా , మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రజలకు సంభవించకుండా నిత్యం అవసరమగు ప్రాంతాలలో ఫాగింగ్, స్ప్రెయింగ్ మొదలైన చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా ప్లానింగ్ కార్యదర్శులు, వీఆర్వోలు, జోన్ల కమిషనర్లు సంయుక్తంగా ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నిత్యం పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైతే సంబంధిత ప్లానింగ్ కార్యదర్శులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బీచ్ రోడ్డు లోని విశ్వప్రియ ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలాన్ని నగరంలో గల డెబ్రిస్ తో కప్పి వేసి విస్తరణ చేసేందుకు చర్యలు చేపట్టాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. మురుగు కాలువల గుండా వెళ్లే తాగునీటి పైపులను గుర్తించి తాగునీరు కలుషితం కాకుండా చూడాలని,నిత్యం ప్రజలకు అందించే తాగునీరును శతశాతం అందేలా చర్యలు చేపట్టాలని, నగరంలో భూగర్భ మురుగునీటి కనెక్షన్లను గృహ యజమానులు తీసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రధాన కాలువలు భూగర్భ డ్రైనేజీలోని అడ్డంకులను గుర్తించి మురుగునీరు పొంగిపొర్లకొండ కాలువలలోని పూడికలను ఎప్పటికప్పుడు తొలగించాలని జీవీఎంసీ ప్రధాన ఇంజనీరును ఆదేశించారు. . అన్ని వార్డులలో నిత్యం జోనల్ కమిషనర్లు పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు.

# అక్రమంగా తరలిస్తున్న ఆవుల పట్టివేత

## ఇద్దరిపై కేసు నమోదు చేసిన ఆరిలోవ పోలీసులు

ఆరిలోవ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



అక్రమంగా వ్యాన్లో తరలిస్తున్న ఆవులను శనివారం ఆరిలోవ పోలీసులు పట్టుకున్నారు. ఆరిలోవ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... ఆరిలోవ బాలాజీ నగర్ మెయిన్ రోడ్ లో టాటా ఏసీఇ వ్యాన్ ను పోలీసులు ఆపి తనిఖీలు నిర్వహించారు. దీంతో గోవులు వాన్లో ఉన్నట్టుగా గుర్తించి కబేలాకు తరలిస్తున్న దు ఆవులను పోలీసులు రక్షించారు. వ్యాన్ డ్రైవర్ను సువ్వాడ గణేష్ ను (24) అదుపులో తీసుకొని పోలీసులు విచారించగా.. మొహమ్మద్ రఫీ అనే వ్యక్తి సూచనల మేరకు కబేలాకు తరలిస్తున్నట్లు డ్రైవర్ తెలపడంతో మొహమ్మద్ రఫీ ని అదుపులో తీసుకొని కేసు నమోదు చేశారు. ఐదు ఆవులను గోశాలకు పంపించనున్నట్లు ఆరిలోవ పోలీసులు తెలిపారు. ఈ కేసు సిఐ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో శాంతి భద్రతల ఎస్సై రాందాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కోరమాండల్ సంస్థ సౌజన్యంతో మహిళలకు స్వయం ఉపాధి శిక్షణకు ఏర్పాట్లు

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి...ఆర్థికంగా ఎదగాలి

గాజువాక,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త:




మహిళలు అన్ని రంగాలలో రాణించాలని,స్వయం ఉపాధి తో ఆర్థికంగా ఎదగాలని కరోమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ శ్రీహరిపురం యూనిట్ డిజిఏం (హెచ్ ఆర్) రెడ్డిపల్లిశ్రీనివాసరావు పేర్కొన్నారు. కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారు మహిళలకు స్వయం ఉపాధిలో భాగముగా 58 వార్డ్ లో అన్ని గ్రామాల నుంచి మహిళలకు స్వయం ఉపాధి పొందే నిమిత్తం 3 వీలర్స్ (ఆటో ), 4 వీలర్ (కార్ )లకు డ్రైవింగ్ నందు శిక్షణ ఇచ్చి డ్రైవింగ్ లైసెన్స్ ఏర్పాటు చేసి వారికి ఉపాధి కల్పించే ఉద్దేశం తో ఫెమి రైడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ అను సంస్థ తో ఒప్పంద భాగస్వామ్యం చేసుకొని సుమారు 4 లక్షలు వ్యయం తో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శనివారం సంస్థ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిధిగా కోరమాండల్ సంస్థ డీజీ ఏం హె చ్ ఆర్ రెడ్డిపల్లి శ్రీనివాస్ రావు , జె. మహేష్ , ఫైనాన్స్ హెడ్, ఎస్. వెంకటరమణ , సీయస్సార్ మేనేజర్ ,కోరమాండల్ లేడీస్ క్లబ్ మెంబెర్స్,సీయస్సార్ ప్రతినిధి వేణు గోపాల్ రెడ్డి, ఫెమి రైడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ డైరెక్టర్ రాధిక బెహరా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో సుమారు 22 మంది మహిళలు కు శిక్షణ ఇవ్వనున్నారు.

# మార్ఫింగ్ ఫొటోలతో బెదిరిస్తున్న వ్యక్తి అరెస్టు

**ఇన్స్టాగ్రామ్ ద్వారా మహిళకు బెదిరింపులు - సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు**

**నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన పోలీసులు**

విశాఖ క్రైం : ఫిబ్రవరి15 ప్రభాత వార్త



ఫేక్ ఇన్స్టాగ్రామ్ అకౌంట్ లను క్రియేట్ చేసి బాధితురాలు యొక్క ఫొటోస్ మార్ఫ్ చేసి బాధితురాలను న్యూడ్ వీడియో కాల్ చేయమని వేధిస్తున్న ముద్దాయిని విశాఖ పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు.మూడు తెలియని ఇన్స్టాగ్రామ్ ఎకౌంటు క్రియేట్ చేసి ఒక మహిళ యొక్క ఫొటోస్ న్యూడ్ గా మార్ఫ్ చేసి న్యూడ్ వీడియో కాల్ చేయాలనీ లేదంటే తన ఇన్స్టాగ్రామ్ ఫాలోవర్స్ అందరికి పోస్ట్ చేస్తానని బెదిరించిన ముద్దాయిను సాంకేతిక సహాయంతో గుర్తించారు. విశాఖ కంచరపాలెంకు చెందిన వ్యక్తి గా అతనిని గుర్తించి అరెస్ట్ చేశారు. కేసు దర్యాప్తులో బాగంగా అతనిని రిమాండ్ కి తరలించారు. వివరాల్లోకి వెళ్తే.. విశాఖజి నగరానికి చెందిన ఒక మహిళకు, గుర్తు తెలియని ఫేక్ ఇన్స్టాగ్రామ్ అకౌంట్ల నుంచి తన ఫేస్ తో అశ్లీలంగా మార్ఫ్ చేసిన ఫొటోస్ వచ్చాయి, అలాగే ఇన్స్టాగ్రామ్ ద్వారా న్యూడ్ వీడియో కాల్ చేయాలనీ లేదంటే తన యొక్క అశ్లీలంగా మార్ఫ్ చేసిన ఫొటోస్ బాధితురాలు యొక్క ఫాలోవర్స్ అందరికి ఇన్స్టాగ్రామ్ ద్వారా ఫార్వర్డ్ చేస్తానని బెదిరింపు మెసేజ్ లు కూడా వచ్చాయి. దీంతో బాధితురాలు భయానికి గురై సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసిన దర్యాప్తు ప్రారంభించారు. సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ సాంకేతిక సహాయంతో బాధితురాలు యొక్క సాధారణ ఫొటోస్ ను ఆమె యొక్క ఇన్స్టాగ్రామ్ ఎకౌంటు స్టోరీస్ నుండి డౌన్లోడ్ చేసుకుని టెలిగ్రామ్ అప్లికేషను ఉపయోగించి సాధారణ ఫోటోలను అశ్లీలంగా మార్ఫ్ చేసి బాధితురాలు ఇన్స్టాగ్రామ్ కి పంపించింది కంచరపాలెంకు చెందిన వ్యక్తి గా గుర్తించి, సదరు వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించారు.

**అప్రమత్తంగా ఉండాలి..**

ఎవరికైన అపరిచిత వ్యక్తుల నుంచి సోషల్ మీడియాలో ముఖ్యంగా టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్, వాట్సప్ నందు రిక్వెస్ట్ వచ్చిన యాక్సెప్ట్ చేయకుండా ఉండాలని హెచ్చరించారు. అలానే సోషల్ మీడియా ఎకౌంటు లను ప్రైవేటులో పెట్టుకోవాలని, అపరిచిత వ్యక్తులు పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తులతో సాంగత్యం పనికి రాదని సూచించారు. తెలియని లింక్ పై క్లిక్ చేయవద్దని పేర్కొన్నారు. సైబర్ క్రైమ్ పిర్యాదుల కొరకు సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్, లేదా టోల్ ఫ్రీ నెంబర్: 1930 లేదా కమిషనర్ ఆఫ్ పోలీస్ వారి నెంబరు 7995095799 కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలియజేసారు.

## ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిని గెలిపించండి.. ఎమ్మెల్యే యం. శిరీషాదేవి



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి గా పోటీచేస్తున్న పేరాబత్తుల రాజశేఖరంకు మొదటి ప్రాదాన్యత ఓటు వేసి గెలిపించాలని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, నియోజకవర్గ ఇన్ చార్జి చెల్లుబోయిన శ్రీనివాసరావు, ఎన్నికల పరిశీలకులు డా. దాడి రత్నాకర్ ఓటర్లను కోరారు. శని వారం జడ్డంగి, రాజవొమ్మంగి గ్రామాలల్లో మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అధ్యక్షతన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, తెలుగు యువత అధ్యక్షులు యం. విజయ్ భాస్కర్, ఎన్నికల పరిశీలకులు, టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డా. దాడి రత్నాకర్, నియోజకవర్గ పరిశీలకులు చెల్లుబోయిన శ్రీనివాసరావు, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, కార్యదర్శి ముప్పన కేశవ్, తెలుగు యువత అధ్యక్షులు భారంగి అనుదీప్, గణజాల తాతారావు, వాసంశెట్టి గంగాధర్, అంకం రవికుమార్, కోపూరి రత్నం, చెక్కా పండు బాబు, చీడిపల్లి అప్పారావు, నల్లా సత్యనారాయణ, పెదిరెడ్ల సత్తిబాబు, బూత్ ఇన్ చార్జ్ లు చెక్కా లోవరాజు, వెచ్చం లోవరాజు, పి. నూకరాజు, పి. రాజబాబు, ఏ.చిన్నారావు, కూటమి పార్టీ నేతలు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాలకు సీఎం సహాయనిది ఓ వరం



పాయకరావుపేట ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :

అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందులతో సతమతవుతున్న బడుగు బలహీన వర్గాల కు సీఎం సహాయ నిధి ఓ వరం లాంటిదని మండల టిడిపి అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు అన్నారు. మండలంలోని మాసాహెబ్ పేట గ్రామంలో అనారోగ్యానికి గురై శస్త్ర చికిత్స చేయించుకున్న కంకిపాటి బాబురావు భార్య నాగ సత్యవతికి సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 1.62 లక్షల చెక్కును ఆయన టిడిపి శ్రేణులతో కలిసి బాధిత నాగ సత్యవతికి శనివారం అందచేశారు. అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల ఒక ప్రైవేట్ హాస్పటల్ లో శస్త్ర చికిత్స చేయించుకున్న బాధితురాలు నాగ సత్యవతి వైద్య ఖర్చుల నిమిత్తం రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత సిఫార్సు మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎం సహాయ నిధి నుండి రూ. 1.62 లక్షలు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు చింతకాయల రాంబాబు,క్లస్టర్ ఇంచార్జ్ కంకిపాటి వెంకటేశ్వరరావు, ఆపార్టీ నాయకులు పసగడుగుల వెంకటరమణ,బొలిశెట్టి అప్పారావు, పడ్డాది వాసు,కొంతం గంగారావు, కంకిపాటి గోవిందు,వెలుగుల నానాజీ,వెలుగుల గంగారావు, కంకిపాటి నానాజీ, కంకిపాటి గోవిందు,అడపా నర్సింగరావు,కంకిపాటి సూరిబాబు,కంకిపాటి వెంకట సంజీవి, గడ్డమూరి నాగేశ్వరరావు,వెలుగుల ప్రసాదు, వెలుగుల నూకరాజు,గంట నూకరాజు, కోమర్తి రామకృష్ణ,కంకిపాటి చక్రయ్య, కట్టా శ్రీను,బొలిశెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చోడవరంలో స్వర్ణాద్రా, స్వచ్ఛంద్రా కార్యక్రమాలు



చోడవరం,ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

చోడవరం మండలంలో శనివారం స్వర్ణా%శీ%ద్రా,స్వచ్ఛాంద్రా కార్యక్రమాలు అన్ని గ్రామాలలో నిర్వహించారు.దానిలో భాగంగా చోడవరం పంచాయితీ లో గల పూసర్ల పార్కు పరిశుభ్రం చేయడంతో పాటు మొక్కలు నాటారు. తామరచెరువు ఆంజనేయస్వామి గుడి వద్ద మహిళలందరికీ తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ర్యాలీ,మానవహారం. నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎంపీడీవో ఆంజనేయులు మహేష్ పంచాయతీ కార్యదర్శి నారాయణరావు పార్కులో మొక్కలు నాటారు అలాగే కార్యాలయాలు పరిశుభ్రం చేసారు. గ్రామ కార్యదర్శి నారాయణరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు.

## మత్స్య సంపద దోపిడి



దేవీపట్నం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం చిన్న రమణయ్యపేట పంచాయతీ ఏ వీరవరం వద్ద ఆగని చిన్న చేపల వేటగాళ్లు గతంలో ఇలాంటి అక్రమాలు జరగవని మండలంలో త్రిసభ్య కమిటీ ఏశామన్నారు కానీ పోచమ్మ గండి వీరవరం లంకలో దండిగా చిన్న చేపలను ఆరబోసిన పట్టించుకునే నాధుడే కొరువయ్యారు దీనికి తుని వద్ద నక్కపల్లి కి సంబంధించిన ఒక వ్యక్తి మండలంలో పార్టీలకు అతీతంగా కొందరు నాయకులు దీనిపై భారీగా ముడుపులు అందడం చేత పట్టించుకునే నాధుడే కరువయ్యారని కొందరు గిరిజనలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత శాఖ వారు స్పందిస్తారో లేదో వేచి చూడవలసి ఉంది

## తేనెతీగల దాడిలో ముగ్గురు గిరిజనులకు గాయాలు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



శనివారం ఉదయం వ్యవసాయ కూలీ పనులకు వెళ్లిన ముగ్గురు గిరిజనులపై తేనెటీగలు దాడి చేయడంతో తీవ్రగాయపడ్డారు. దోనెలపాలెం గ్రామానికి చెందిన కేదారి లక్ష్మి, కేదారి ఏడుకొండలు, కేదారి సింహాచలం లు జమ్మి చావిడి గ్రామంలో గల పామాయిల్ తోటలో పనికి వెళ్లగా తేనేటీగలు దాడి చేయగా జడ్డంగి పి.హెచ్.సి తీసుకొని వచ్చారు. డా.యామిని ప్రియ వైద్యసేవలను చేశారు. అనంతరం స్వగ్రామానికి వెళ్లారు.

16-02Pg3exHMNWJQECT:16-02Pg3exHMNWJQECT.qxd 2/16/2025 12:28 AM Page 1



## రాష్ట్రంలో బీసీ కుల గణన ప్రారంభం కావాలి

అనకాపల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



రాష్ట్రంలో బీసీ కుల గణన కార్యక్రమం ప్రారంభం కావాలని జ్యోతి రావ్ పూలే జ్యోతిరావు పూలే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సింగంపల్లి శ్రీరామమూర్తి కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కె విజయ్ ఆనంద్ ను శనివారం మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ఉన్న బడుగు బలహీన వర్గాలను జ్యోతిరావు పూలే ఆదర్శాలు ఆశయాలకు అనుగుణంగా తీర్చిదిద్దే బాధ్యత ఆంధ్రప్రదేశ్ సచివాలయం ముఖ్య కార్యదర్శి అయిన మీపై ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకి ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాలు ఫలితాలు నూటికి నూరు శాతం బీసీలకు అందాలని దీనిలో మీ పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. మీరు కూడా బీసీ అవ్వడం ఎంతో ఆనందకరమైన విషయమని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఒకటైన తెలంగాణలో దేశంలో మొట్టమొదటిసారిగా బీసీ కుల గణనా జన గణన సర్వే ప్రారంభమైందని, ఈ కులగణన కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీలు సహాయ సహకారాలు అందించారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో బీసీలకు సంక్షేమ పథకాలలో 100% న్యాయం జరిగే విధంగా ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. దేశంలోనే అత్యున్నతమైన ఐఏఎస్ ఐపీఎస్ లాంటి చదువులకు ఆంధ్రప్రదేశ్ లోనే బీసీ విద్యార్థులు చదువుకునే విధంగా ప్రణాళికలు రూపొందించాలని కోరారు. త్వరలో మా జాతీయ అధ్యక్షుడు పోతల ప్రసాద్ నాయుడు రాష్ట్ర కమిటీ ఇన్చార్జ్ ఆదారి కుమారస్వామి సూచన మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ మిమ్మల్ని కలవడానికి అవకాశం ఇవ్వాలని కోరారు.

## తల్లి జన్మనిస్తే హెల్మెట్ పునర్జన్మనిస్తుంది : జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

అనకాపల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



తల్లి జన్మను ఇస్తే హెల్మెట్ పునర్జన్మ ఇస్తుందని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అన్నారు. హెల్మెట్ ధారణ పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో అనకాపల్లి పట్టణంలో బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 16 వ తేదీ నుండి ఈనెల 15 వరకు జిల్లాలో పోలీస్, ఆర్టీఏ, రెవెన్యూ యంత్రాంగంతో కలిసి రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహించామన్నారు. జిల్లాలో సుమారు 94 కిలో మీటర్లు దాకా జాతీయ, 368 కిలోమీటర్లు రాష్ట్ర రహదారులు ఉన్నాయని అన్నారు. గత ఏడాది జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాలలో 313 మంది దాకా చనిపోయారు. 734 మంది దాకా గాయాలపాలయ్యారని అన్నారు. ఇందులో 36 శాతం ద్విచక్ర వాహనాల రోడ్డు ప్రమాదాలు ఉన్నాయని, హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపిన వారే అధికంగా రోడ్డు ప్రమాదాలకు గురై అర్థాంతరంగా చనిపోవడం, క్షతగాత్రులు కావడం జరిగిందని అన్నారు. ఈనేపథ్యంలో నాణ్యమైన హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ఉపయోగాల గురించి, హెల్మెట్ ధరించకపోవడం వల్ల కలిగే అనర్థాల గురించి ప్రజలకు అవగాహన కలిగించేందుకు అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎం.వెంకటనారాయణ ఆధ్వర్యంలో హెల్మెట్ ధరించి ఈ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. రోడ్డుపై వెళ్ళను వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని... ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణంలో నిర్వహించిన హెల్మెట్ ర్యాలీలో సి.ఐలు, ఎస్సైలు, ఆర్టీఏ అధికారులు, సిబ్బంది హెల్మెట్లు ధరించి రింగ్ రోడ్డు జంక్షన్ నుండి నాలుగు రోడ్ల జంక్షన్ మీదుగా డీఎస్పీ ఆఫీస్ కు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, ఆర్టీవో జి.మనోహర్, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి, ట్రైనీ డీఎస్పీ ఎం.వి.కె. చైతన్య, ఇన్స్పెక్టర్లు ఎస్.లక్ష్మణమూర్తి, ఎం.వెంకట నారాయణ, టీ.వీ.విజయ్ కుమార్, జి.అశోక్ కుమార్, ఏ.స్వామి నాయుడు, ఎస్సైలు శేఖరం, సత్యనారాయణ, ఈశ్వరరావు, సంతోష్ కుమార్, రవికుమార్, వెంకటేశ్వరరావు, అర్జునరావు ఇతర ఆర్టీఏ అధికారులు, అనకాపల్లి టౌన్, ట్రాఫిక్ సిబ్బంది, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## చోద్యం హైస్కూల్లో డీఈవో విచారణ

### వ్యాయామ ఉపాధ్యాయుడు తీరుపై కలెక్టర్‌కి నివేదిక

గొలుగొండ ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

చోద్యం హైస్కూల్లో విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యాయామ ఉపాధ్యాయుడు కుందూరు నూకరాజు పై శనివారం డీఈవో గిడ్డి అప్పారావు నాయుడు విచారణ నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యా కమిటీతో విడిగా విచారణ కొనసాగించారు. వ్యాయామ ఉపాధ్యాయుడు గత నెలలో చెన్నైలో నిర్వహించిన జాతీయ స్థాయి ఆటల పోటీలకు విద్యార్థిని విద్యార్థులను తీసుకెళ్లిన సమయంలో వారి వేదించడంపై ఎంఈఓ విచారణ ఆధారం చేసుకుని విచారణ చేశామని తెలిపారు. మహిళా ఉపాధ్యాయులతో మాట్లాడి ఈ ఆటల పోటీలకు ఎంత మంది విద్యార్థులు వెళ్లారు అందులో విద్యార్థినిలు ఎంతమంది పాల్గొన్నారు. తదితర అంశాలపై విచారణ కొనసాగించారు. తదుపరి నివేదికను జిల్లా కలెక్టర్కు అందజేస్తామని, కృష్ణ దేవి పేట పోలీసులను విద్యార్థుల తల్లిదండ్రులు తో మాట్లాడి వివరాలు సేకరించాలని ఆదేశించారు. ఈ అంశంపై ఎస్సై తారకేశ్వరరావు పాఠశాల, గ్రామంలో కూడా విచారణ కొనసాగించారు.

## ముగిసిన జిల్లాస్థాయి ఆటల పోటీలు

చోడవరం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న జిల్లాస్తాయి ఆటలు పోటీలు శనివారంతో ముగిసాయి. కళాశాల ప్రిన్సిపాల్ డా.పి కిరణ్ కుమార్ ఈ పోటీలు ప్రారంభించారు.రెండు రోజులపాటు జరిగిన ఆటల కార్యక్రమంలో క్రికెట్, వాలీబాల్, కోకో,100 మీటర్స్ రన్నింగ్ పోటీలలో బాల బాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో క్రికెట్ మొదటి స్థానము గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ చోడవరం, ద్వితీయ స్థానము ఉషోదయ డిగ్రీ కళాశాల, వాలీబాల్ మొదటి స్థానం విద్యార్థి డిగ్రీ కళాశాల, ద్వితీయ స్థానము గవర్నమెంట్ డిగ్రీ కళాశాల చోడవరం,కోకో పోటీలలో మొదటి స్థానం గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, ద్వితీయ స్థానం ఉషోదయ డిగ్రీ కళాశాల కైవాసం అలాగే రన్నింగ్ 100 మీటర్స్ మొదటి స్థానం ఎస్ గాయత్రి, ద్వితీయ స్థానం జి మోహిని ,ఆర్ మానస, బాలురు రన్నింగ్ లో మొదటి స్థానం బి శివ, ద్వితీయ స్థానం జి సాయి దుర్గ, ఈ. మనీష్ లు గెలుపొందారు. ఈ ఆటల పోటీల కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ మల్లిబాబు,జి వెంకటేష్ , ఇతర సభ్యులు కెమిస్ట్రీ సంతోష్, కామర్స్ శ్రీనివాసరావు, బోటనీ తాతారావు, గణేష్ నిర్వహణలో జరిగాయి.

## మండలంలోని పంచాయతీలలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్...




ఎలమంచిలి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో రాష్ట్ర ప్రభు త్వం ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల లోపల బయట పరిసరాలను శుభ్రపరచడం గ్రామంలో ఇంటింటి నుండి తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా తీసుకోవడంతో పాటు ప్రతి ఇంటింటికీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ర్యాలీ నిర్వహించి చెత్తకుప్పలు ఉన్న ప్రాంతాలలో స్థానిక ప్రజలతో కలిసి సిబ్బంది శ్రమదానం నిర్వహించి చెత్తకుప్పలను తొలగించారు. ఎస్ డబ్ల్యు పి సి వద్ద ఇంటింటి నుండి సేకరించిన చెత్తను తడి చెత్త పొడి చెత్తగా విడదీసి కార్యక్రమం అనంతరం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని సిబ్బందితో ప్రజలతోనూ స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు ఆశా కార్యకర్తలు, ఎస్ హెచ్ జి, వివో ఏలు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## వినోద్ రాజును పరామర్శించిన బోడపాటి

నక్కపల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర టిడిపి నాయకులు మాజీ ఎంపీపీ వినోద్ రాజును రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు పరామర్శించారు. వినోద్ రాజు ఇటీవల అనారోగ్యానికి గురై ఇంటి వద్ద చికిత్స పొందుతున్న విషయం తెలిసినదే.! త్వరగా కోలుకోవాలని శివ దత్తు ధైర్యం చెప్పారు. ఆయనతోపాటు కోటవురట్ల మండలం జనసేన పార్టీ నాయకులు జువ్విన బద్రి లను పరామర్శించారు.

## విద్యార్థులలో భాషానైపుణ్యాలను సాధించాలి: మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్

నక్కపల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



స్థానిక మండలంలో నక్కపల్లి, వేంపాడు చినదొడ్డిగల్లు,గొడిచర్ల హైస్కూల్ లలో ప్రాథమిక/ఉన్నత పాఠశాల ల్లో పనిచేసే ఉపాధ్యాయులకు విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ శిక్షణ తరగతులు మద్యాహ్నం ఒంటిగంట నుండి సాయంత్రం 5 గంటలవరకు నిర్వహించారు.ఈ సందర్భంగా చినదొడ్డిగల్లు హైస్కూల్ లో కాంప్లెక్స్ చైర్మన్ బి.కవిత, పరిశీలకులు డి సత్యారావులు తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా పదవతరగతి లో వెనుకబడిన విద్యార్థుల పై దృష్టిసారించి శతశాతం ఉత్తీర్ణత సాధించేలా ఈ శిక్షణ తరగతులలో చర్చించాలని అన్నారు. ప్రతీరోజూ పాఠశాలకు విద్యార్థులు హాజరయ్యేలా చూడాలని, డ్రాప్ అవుట్ లు లేకుండా చూడాలని వారు పేర్కొన్నారు. గుణాత్మకమైన విద్యనందించాలన్నారు. ఈ తరగతులలో విద్యాశాఖ రూపొందించిన సెషన్స్ ప్రకారం ఉపాధ్యాయులందరూ చర్చించాలని సూచించడం జరిగిందన్నారు.ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థుల కు గణితంలో చతుర్విధప్రక్రియలతోపాటు ,భాషలలో చదవడం రాయడంపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని, ప్రతీ ఉపాధ్యాయుడు తప్పనిసరిగా ఈ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.రిసోర్స్ పర్సన్ లుగా ఎన్.వి.ఎస్.ఆచార్యులు సుజనరంజని, వై.వి.రమణ, శేఖర్,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియమైన పద్ధతుల్లో పండించిన కూరగాయలు తింటే ఆరోగ్యం : ప్రత్యేక అధికారి ప్రసాద్

నక్కపల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



సేంద్రియమైన పద్ధతుల్లో కూరగాయలు తినడం వలన సంపూర్ణమైన ఆరోగ్యం పొందగలుగుతామని మండల పరిషత్ ప్రత్యేక అధికారి ప్రసాద్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న బాధ్యులైన వారితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలోపెరటి తోటలు పెంపకం కోసం లబ్ధిదారులను ఎంపిక కొరకు ప్రజల్లో ఎటువంటి చైతన్యం తీసుకురావాలని దానిపై పలు సూచనలు చేశారుఇంటి ముందు ఖాళీ ప్రదేశాల్లో ఎరువు తయారు కొరకు కంపోస్టు పిట్ ఏర్పాటు చేసుకోవడం వలన ఏర్పాటు చేసుకున్న ఎరువులు పెరటి తోటలు పెంచుకోవడానికి ఉపయోగపడుతుందని ఏరియా కోఆర్డినేటర్ సత్యవేణి తెలిపారు. కూరలుపెంచి సేంద్రియ పద్ధతుల్లో కూరగాయలు, ఆకుకూరలు పండించి తినడం ద్వారా మంచి ఆరోగ్యం సాధ్య మవుతుంది అనే ఉద్దేశ్యం ప్రజల్లో కల్పించాలని కోరారు. ఈనెల 20వ తేదీలోగా అన్ని ప్రాంతాల్లో అనుకున్న లక్ష్యాలు ప్రకారం పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. ఎండిఓ దెందుకూరి సీతారామరాజు ఏపిఎం శ్రీనివాసరావు ఎన్ఆర్జిఎస్ ఏపీవో భాగ్యలక్ష్మి ఆర్డబ్ల్యుఎస్ జేఈ నాగభూషణం ఇన్చార్జి ఈవో పి ఆర్ డి మజ్జి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## గంజాయి మొక్కలు వద్దు-ఔషధ మొక్కలు ముద్దు..ఏడిఆర్ డా.ఆళ్ల అప్పల స్వామి

చింతపల్లి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



తూర్పు కనుమల ప్రాంతాల్లో సహజ సిద్ధంగా అనేక రకాలైన ఔషధ మొక్కలు ఉన్నాయని అంతర్జాతీయ మార్కెట్లో ఔషధ సుగంధ మొక్కలకు మంచి గిరాకీ ఉందని చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏడీఆర్ డాక్టర్. ఆళ్ల అప్పలస్వామి అన్నారు. శనివారం ఆంధ్రప్రదేశ్ ఔషధ, సుగంధ మొక్కల బోర్డు ఆధ్వర్యంలో చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో ఎంపిక చేసిన గిరిజన రైతులతో ప్రత్యేక సదస్సు ఏర్పాటు చేశారు. ఔషధ సుగంధ మొక్కల బోర్డు సీఈవో డాక్టర్. మంజుల హస్మని ఆదేశాల మేరకు బోర్డు సిబ్బంది చింతపల్లిలో రైతులకు వివిధ అంశాలపై శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏడిఆర్ హాజరయ్యారు. మన్యంలో గిరిజనులు ఆదాయం కోసమని గంజాయి సాగును గతంలో చేపట్టే వారన్నారు గంజాయికి ప్రత్యామ్నాయంగా అత్యధిక లాభాలు ఇచ్చే పంటల్లో ప్రధానంగా అనేక ఔషధ సుగంధ మొక్కలు ఉన్నాయన్నారు. పాట్చత్య దేశాల్లో ఔషధ మొక్కల ఎగుమతుల ద్వారా కొన్ని వేల కోట్ల రూపాయల ఆదాయాన్ని పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఔషధ సుగంధ బోర్డ్ ఏ.డి. విజిష్ణ మాట్లాడుతూ మన్యంలో ఔషధ సుగంధ మొక్కల పెంపకాన్ని చేపట్టే రైతులు సంఘాలుగా ఏర్పడితే వారికి అనేక రాయితీలు కల్పిస్తున్నామన్నారు. గోదాములు ,నర్సరీలు వంటివి తమ బోర్డు ద్వారా సమకూరుస్తామన్నారు గిరిజన ప్రాంతాల్లో ఔషధ సుగంధ మొక్కల సాగుకు అనువైన వాతావరణం పొందని చింతపల్లి ఉద్యాన పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త బిందు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత డిఎఫ్ జానకిరావు, శివకేశవరావు, శాస్త్రవేత్తలు సందీప్ నాయక్, జోగారావు, ఏపీ ఔషధ సుగంధ మొక్కల బోర్డు సభ్యులు దుర్గాప్రసాద్, విజయ్ కుమార్ ,కృష్ణ శ్రీ, ప్రణీత, మన్య సీమ సంస్థ సీఈవో శ్రీనివాసరావు, ఆయుష్ వైద్యాధికారి రఘు మరియు చింతపల్లి గూడెం కొత్త వీధి మండలాల్లోని పలువురు గిరిజన రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంను గెలిపించాలి

రంపచోడవరం ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



రంపచోడవరంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్ అధ్యక్షతన ఎమ్మెల్సీ ఎన్నికల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రవణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27 తారీఖున ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఉన్నందున అందరూ బూత్ స్థాయిలో తిరిగి గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం ను గెలిపించుటకు కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు దాడి రత్నాకర్, నియోజకవర్గ పరిశీలకులు చెల్లుబోయిన శ్రీనివాసరావు,రంపచోడవరం మాజీ శాసనసభ్యులు చిన్నం బాబురమేష్, శీతంశెట్టి వెంకటేశ్వరరావు, వంతల రాజేశ్వరి, తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్, తెలుగుదేశం పార్టీ 11 మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, బూత్ ఇంచార్జీలు, పలువురు పాల్గొన్నారు.

## రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

రంపచోడవరం ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



రహదారిపై వాహనాలు నడిపే వాహనదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని రంపచోడవరం డివిజన్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆర్ . రాజేష్ కుమార్ తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు లో భాగంగా శనివారం పందిరిమామిడి వద్ద ఉన్న ఆర్టీవో ఆఫీస్ నందు రంపచోడవరం వాహన యజమానులు డ్రైవర్లు తో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజేష్ కుమార్ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ వాహనాలు నడిపే డ్రైవర్లు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. వాహన యజమానులు అందరూ వాహనాల రికార్డులు ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలని ఇన్సూరెన్స్ లు, ఫిట్నెస్, పొల్యూషన్, చేయించుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు 80 శాతం కారణం మానవ తప్పిదాలనే అన్నారు. వాహనాలు నడిపే వారు రహదారి భద్రతా నియమాలు పాటించకపోవడం వల్ల సరైన అవగాహన లేకపోవడం, నిర్లక్ష్యం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్లు ధరించాలని కోరారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలు పాటించాలన్నారు. రోడ్డు మధ్యలో ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేయవద్దని హాస్పిటల్స్ స్కూల్స్ ఉన్న ప్రదేశాలలో నెమ్మదిగా వెళ్ళమని కోరారు.

## ఘనంగా ఆలయ ప్రతిష్ట కార్యక్రమం.. వార్షికోత్సవం

నక్కపల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



నక్కపల్లి జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న చేనేత కాలనీ వద్ద అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన సుబ్రహ్మణ్య పంచముఖ ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వేలాది భక్తుల నడుమ ప్రత్యేక పూజా కార్యక్రమాలు హోమాలు అనంతరం శనివారం ఘనంగా జరిగింది. ఇది ఇలా ఉండగా శ్రీకృష్ణ విగ్రహం ఏర్పాటు వైభవం సాగింది. పలు ప్రాంతాల నుంచి వచ్చిన వేలాది మంది భక్తులు విగ్రహ ప్రతిష్ట కోసం ఆలయంపై బూరెలు వేశారు. ఈ మేరకు పక్కనే ఉన్న గణపతి ఆలయ ప్రథమ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఆలయ ప్రతిష్ట వార్షికోత్సవ సందర్భంగా ఆలయ ప్రాంగణం లో ఏర్పాటుచేసిన వారి అన్న సమారాధనకు వేలాది మంది భక్తులు హాజరై అన్న సమారాధనలో ప్రసాదం స్వీకరించారు.

## గిరిజనులు సంస్కృతి, సంప్రదాయం అనుగుణంగా రూపొందించినదే పీసా చట్టం..

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



గిరిజనులు సాంస్కృతి సాంప్రదాయలకు అనుగుణంగా రూపొందించిన చట్టమే పీసా అని ఏ.పి.ఎస్.ఐ.ఆర్.డి పరిశీలన అధికారి రమేష్ అన్నారు. శనివారం రాజవొమ్మంగి మండల పరిషత్, విద్యాధికారి వారి కార్యాలయాల్లో పీసా చట్టంపై అవగాహన కార్యక్రమం ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ 1996 సం. లో పీసా చట్టం అమలులోకి వచ్చిందని అన్నారు. గిరిజన సాం ప్రదాయలకు అనుగుణంగా పంచాయితీ రాజ్ వ్యవస్థ రూపొందించిన చట్టమని అన్నారు. పీసా గ్రామసభలు బలోపేతం చేసుకోవాలని తెలిపారు. పీసా చట్టం బలోపేతం దిశగా ముందుకు సాగాలన్నారు. ఎంపిడిఓ మాట్లాడుతూ ఈ చట్టం ద్వారా గిరిజనులకు ఎంతో మేలు కలుగుతుందని, విద్య, వైద్యం, ఉపాధి, త్రాగునీరు, అభివృద్ధి తదితర అంశాలలో పిసా గ్రామసభలు ద్వారా స్వయం నిర్ణయాలు తీసుకుని అభివృద్ధి ప్రణాళిక తయారు చేసి అమలు చేయవచ్చని అన్నారు. ఎంపిడిఓ ఎల్ యాదగిరేశ్వరరావు, వెలుగు ఏ.పి. యం. రామాంజనేయులు, ఎమ్ఓటిలు ఎ.కోటేశ్వరరావు ఇన్చార్జి (ఈఓఆర్టి), పంచాయితీ కార్యదర్శులు కోనేటి రాంబాబు, రొంగల కిషోర్, సుమర్ల రాంబాబు, గోవింద రాజు, కె.బాలురెడ్డి, 190మంది వార్డు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ముంపు కుటుంబాలను కాలనీలకు తరలించండి..

పాడేరు,ఫిబ్రవరి15,ప్రభాతవార్త



పోలవరం ప్రాజెక్టు ముంపు బాధిత కుటుంబాలను నూతనంగా నిర్మించిన కాలనీలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలవరం ప్రాజెక్ట్ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్‌కి సంబంధించిన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేయడం జరుగుతుందన్నారు. రంపచోడవరం డివిజన్లో రెండు, చింతూరు డివిజన్లో నాలుగు ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పోలవరం ప్రాజెక్ట్ ముంపునకు గురైన గిరిజనులకు ల్యాండ్ టు ల్యాండ్ మంజూరుకు తగు చర్యలు తీసుకుంటున్నామనన్నారు. గిరిజనేతరులు గోకవరంలో చాలామందికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ గృహాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మిగిలిన అర్హులకు ఇంకా కొన్ని గృహాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. చింతూరు డివిజన్లో జులై, ఆగస్టు నెలలలో వచ్చే వరదలకు ముందుగానే కొన్ని ఆర్ అండ్ ఆర్ కాలనీల పనులను పూర్తిచేసే విధంగా తీసుకుంటున్న చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన ముంపు బాధితులను పూర్తిస్థాయిలో పరిశీలించి వారి అర్హతను బట్టి నివేదికల ప్రకారం ప్యాకేజీ రాని వారికి ప్యాకేజీ అమలు కొరకు తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వెలగపూడి కాలని నిర్మాణ పనులను వెంటనే ప్రారంభింహాలని ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి, సబ్ కలెక్టర్, ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఏర్పాటు చేసిన సమావేశాలకు ప్రత్యేక ఉప కలెక్టర్లు గైరు హాజరు కావడాన్ని తప్పు పట్టిన కలెక్టర్ ఇక నుండి గైరు హాజరైనవరిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కలెక్టరేట్ నుండి ప్రత్యేక కలెక్టర్ సరళ వందన, వర్చువల్‌గా పోలవరం ప్రాజెక్ట్ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అడ్మినిస్ట్రేటివ్ అధికారి వి.అభిషేక్, రంపచోడవరం సబ్ కలెక్టర్ కె అర్ కల్ప శ్రీ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అధికారులు, భూ సేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో మినీ షెడ్స్ ఏర్పాటుకు చర్యలు : కలెక్టర్ దినేష్ కుమార్

పాడేరు,ఫిబ్రవరి15,ప్రభాతవార్త



గ్రామాలలో ఎస్.డబ్ల్యు పిసిలకు బదులుగా మినీ షెడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మినుములూరు గ్రామంలో నిర్వహించిన పారిశుధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తుల తో మానవ హారం ఏర్పాటు చేసి వారితో స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా వారి వారి ఇళ్ళతో పాటు పరిసరాలు పరిశుభ్రం చేసుకోవాలని సూచించారు. కొన్ని ఇళ్ళకు వెళ్లి గృహస్తులకు అవగాహన కల్పించారు. తడి, పొడి చెత్తలను వేరు వేరుగా సేకరించాలని, వాటిని ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ చేపట్టాలని కోరారు. మినుములురులో ఉన్న ఎస్డబ్ల్యుపిసి ని పరిశీలించి, పూర్తి స్థాయి వినియోగంలోకి తీసుకు రావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ లవ రాజు, డివిజినల్ పిఒ పిఎస్ కుమార్, ఆర్ డబ్ల్యుఎస్ ఇఇ జవహర్ కుమార్, ఇఓపిఆర్డి రమేష్, సర్పంచ్ లంకెల చిట్టెమ్మ, కార్యదర్శులు, చిన్ని, అనూష, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణలో అమ్మవారి ఆలయానికి నష్టం వాటిల్లకుండా చర్యలు



పాడేరు,ఫిబ్రవరి15,ప్రభాతవార్త

516 జాతీయ రహదారి విస్తరణ లో భాగంగా పాడేరు శ్రీశ్రీ శ్రీ మోదకొండమ్మ వారి ఆలయానికి భక్తుల మనోభావాలను ఎటువంటి నష్టం వాటిల్లకుండా సహకరిం చాలని పాడేరు సబ్ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్‌ను పాడేరు ఎమ్మెల్యే,ఆలయ కమిటీ చైర్మన్ మత్స్యరాస విశ్వేశ్వర రాజు అభ్యర్థించారు. రోడ్డు విస్తరణ కారణంగా పాడేరు అమ్మవారి ఆలయం ముఖ ద్వారం షాపింగ్ కాంప్లెక్సు భవనం ఇతర భవనాలు పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉందని కావునా ఆలయానికి నష్టం వాటిల్ల కుండా చర్యలు తీసుకోవాలని సబ్ కలక్టర్ ను ఎమ్మెల్యే కోరగా శనివారం సబ్ కలక్టర్ శౌర్యమాన్ పటేల్ ఆలయానికి వచ్చి పరిశీలించారు.దీంతో ఆలయానికి ఈ విధంగా రోడ్డు వెడల్పు వలన నష్టం వాటిల్లో తుందో ఎమ్మెల్యే కలెక్టర్ కు వివరించారు.దీనికి సబ్ కలక్టర్ స్పందిస్తూ ఉన్నతాధికారులు,హైవే అథారిటీతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని సానుకూలంగా సబ్ కలెక్టర్ పేర్కొన్నారు. సబ్ కలెక్టర్‌తో చర్చిన వారిలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు, పాల్గొన్నారు.

ప్రభాత వార్త

రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖ జిల్లా గాజువాక స్టాఫ్ రిపోర్టర్, పెదగంట్యాడ, లక్కిరెడ్డిపాలెం, స్టీల్‌ప్లాంట్, అగనంపూడి, లంకెలపాలెం విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

– 35 ఏళ్ళ లోపు వయస్సు
– స్థానికంగా నివాసం
– ఇంటర్ లేదా డిగ్రీ
– ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో 20-02-2025 గురువారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము

జీవీఎంసీ ఎలిమెంటరీ స్కూలు ఎదురుగా, దుర్గా గణపతి గుడి వెనుక రోడ్డు, సీతమ్మపేట విశాఖపట్నం. ఫోన్ నెం. 98483 06312

# ప్రజా దర్బార్ నిర్వహించిన అదితి




విజయనగరం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త ప్రతినిధి

సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు విజయ నగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి రాజు శనివారం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్‌లు, పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆమె వినతులు స్వీకరించారు. ఆ యా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను ప్రజలు ఈ సందర్భంగా ఆమె దృష్టికి తీసుకొచ్చారు. రెవెన్యూ, రహదారులు, మంచినీరు, విద్యుత్, గృహాలు తదితర సమస్యలను ఆమెకు విన్నవించారు. ఆ యా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆమె ఈ సందర్భంగా ప్రజలకు తెలిపారు.

### వైసీపీ నుంచి చేరికలు

విజయనగరం మండలం పడాలపేటకు చెందిన పలువురు వైసీపీ నాయకులు శనివారం పార్టీ కార్యాలయంలో విజయనగరం శాసనసభ్యురాలు అదితి గజపతి రాజు సమక్షంలో టీడీపీలో చేరారు. సుమారు వందకు పైగా కుటుంబాల వారు అదితి సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారందరికీ కండువాలు కప్పి అదితి సాదరంగా ఆహ్వానం పలికారు.

### అశోక్ గజపతిని కలిసిన పెళ్ళకూరు

టీడీపీ జోన్-1 కో-ఆర్డినేటర్ పెళ్ళకూరు శ్రీనివాసులు రెడ్డి శనివారం జిల్లా కేంద్రానికి వచ్చారు. పార్టీ కార్యాలయంలో పొలిట్‌బ్యూరో సభ్యుడు అశోక్ గజపతి రాజు, విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతి రాజును ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీని బలోపేతం చేయడంతో పాటు పలు అంశాలపై ఈ సందర్భంగా కొద్దిసేపు ముచ్చటించారు. పార్టీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు కిమిడి నాగార్జున, పార్టీ నాయకులు ఐవీపీ రాజు, బొద్దల నరసింగరావు, ప్రసాదుల లక్ష్మీ వర ప్రసాద్, గంటా పోలినాయుడు, పిళ్ళా విజయ్‌కుమార్, అవనాపు విజయ్ తదితరులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# చెత్తతో సంపదను సృష్టించండి : ఎంపిడిఒ

చీపురుపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :



తడిచెత్త, పొడి చెత్తతో గృహ సముదాయాలలోనే సంపదను సృష్టించుకోగలరని చీపురుపల్లి ఇన్‌చార్జి ఎంపిడిఒ ఐ.సురేష్ అన్నారు. శనివారం నాడు ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా చీపురుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో పాత ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డులో గృహాలలో నివసిస్తున్న వారికి తడిచెత్త, పొడి చెత్తపై అవగాహన కల్పించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ పంచాయతీ ద్వారా అందజేస్తున్న ప్రత్యేక బుట్టలలో తడిచెత్త పొడిచెత్తలను నిల్వ చేసుకోవాలని ఆయన సూచించారు. నిల్వ చేసుకున్న చెత్తల ద్వారా సేంద్రియ ఎరువును తయారు చేసుకుని ఇళ్లల్లోనే కూరగాయలను పెంపుదల చేసుకోవచ్చని ఆయన వివరించారు. కార్యక్రమంలో ఎంపిడివో సురేష్‌తో పాటు, జిల్లా రీసోర్స్ పర్సన్ సుప్రియ ఎస్.బి.ఎం ఆర్.సి లక్ష్మణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్, రాము, గ్రామ పంచాయతీ సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయలేక వైఎస్సార్‌సిపి నాయకులపై తప్పుడు కేసులా



రామభద్రపురం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయలేక కూటమి ప్రభుత్వం నాయకులు వైఎస్సార్‌సిపి నేతలపై తప్పుడు కేసులకు తెగబడుతుందని వైఎస్సార్‌సిపి జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు విమర్శించారు. మండల పరిధిలో కొట్టక్కి జడ్పీటీసీ అప్పికొండ సరస్వతమ్మ, సర్పంచ్ అప్పికొండ అనురాధ ఇంట్లో జరుగుతున్న వివాహ వేడుకల్లో శనివారం ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సూపర్‌సిక్స్ సంక్షేమ పథకాలు ప్రజల దృష్టి మళ్ళించడానికి ఉద్దేశ్యపూర్వకంగానే వైఎస్సార్‌సిపి నేతలపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు అన్ని రంగాల్లో ప్రజలను మోసం చేసిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కుతుందని ఆయన అన్నారు. సంక్రాంతి పండుగ తరువాత నుంచి దాన్యం కొనుగోలు లేవని ఇప్పటికే రైతులు విక్రయించిన దాన్యం బిల్లు పడక రైతులు చేసిన పనులకు బిల్లులు పడక కాంట్రాక్టలు గగ్గోలు పెడుతున్నారని అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు తరువాత ఈ ఏడాది ఇవ్వలేమని చేతులేత్తేసిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చొక్కాపు లక్ష్మణరావు, వైఎస్సార్‌సిపి పార్టీ మండల అధ్యక్షుడు అప్పికొండ లక్ష్మంనాయుడు, మండల మహిళ ప్రతినిధి నిర్మలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ స్కూల్ విద్యార్థుల స్వచ్ఛ భారత్ ప్రతిజ్ఞ

సాలూరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త




సాలూరు పట్టణంలో ఉన్న నవోదయ అచ్యుతరామ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు మూడవ శనివారం స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా జాతీయ రహదారిపై ప్రజలకు అవగాహన కల్పించారు. అందులో భాగంగా తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న జాతీయ రహదారిపై నవోదయ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. అంతేకాకుండా ప్లే కార్డులు ప్రదర్శిస్తూ స్వచ్ఛ భారత్‌పై నినాదాలు చేస్తూ అందరిని ఆకర్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛభారత్‌లో అందరూ పాల్గొని పరిశుభ్రత పాటించే విధంగా ప్రజలందరికీ తెలియజేయాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నవోదయ పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు అలాగే విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మన పరిసరాలను మనమే శుభ్రపరుచుకోవాలి : ప్రిన్సిపాల్



శృంగవరపుకోట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మన పరిసరాలను మనమే శుభ్రపరుచుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్.కేశవరావు తెలిపారు. శుక్రవారం ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ ఆదేశాలు మేరకు స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. కళాశాల మైదానంలో ఉన్న చెత్తను ఏరివేసి శుభ్ర పరిచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎవరోవస్తారు ఏదో చేస్తారని వేచి చూడకుండా మన పరిసరాలను మనమే శుభ్ర పరుచుకోవడం మంచిదని ఆయన సూచించారు. ప్రతీ నెలలో మూడో శనివారం ఈ కార్యక్రమంలో నిర్వహించనున్నామని ఆయన తెలిపారు. అనంతరం నోడల్ అధికారి శ్రీనివాసరావు విద్యార్థులతో స్వచ్ఛంద్ర స్వర్ణాంధ్ర అంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కె.వాసుదేవ రావు, ఎన్‌సిఎస్ అధికారి జి.వీరన్న, అధ్యాపకులు లక్ష్మణ్, హైమావతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్‌లో వెంటనే సమస్యలు పరిష్కారం

కురుపాం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



ప్రజాదర్బార్ కార్యక్రమంలో వచ్చిన సమస్యలను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అధికారులతో చర్చించి వెంట వెంటనే సమస్యలు పరిష్కారం చేశారు. శనివారం గుమ్మలక్ష్మీపురంలో గల టీడీపీ క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కురుపాం నియోజకవర్గ ప్రజల తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. నియోజకవర్గంలో సుమారు 80 అర్జీలను ఎమ్మెల్యే స్వీకరించి పరిశీలించారు. ఇందులో భాగంగా కొమరాడ మండలం పూర్ణపాడు లాబేసు వంతెన నిర్మాణం పూర్తి చేయాలని కమిశెల గ్రామస్తులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. నాగావళి నదిపై వంతెన నిర్మాణం పూర్తయితే కొమరాడ మండలంలో సుమారు 40 గిరిజన గ్రామాలకు ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే విన్నవించారు. ఎమ్మెల్యే సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. అలాగే వినతి పత్రం ఇచ్చిన వెంటనే సంబందించిన అధికారులతో చర్చించి, పలు సమస్యలు పరిష్కరించారు.



# ముమ్మరంగా వాహన తనిఖీలు

మక్కువ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మండల కేంద్రలో చినబోగిలి వెళ్ల కూడలిలో ఎస్.ఐ ఎం.వెంకటరమణ వాహన తనిఖీలు నిర్వహించారు. వాహన దారులు అందరూ పత్రాలు ఉంచుకోవాలని సూచించారు, రోడ్డు సేఫ్టీపై అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కఊ హెల్మెట్‌ను దరించాలని సూచించారు. సరైన పత్రాలు లేని ఆర్టీఏ చట్టం కింద కేసులు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీ సమస్యల పరిష్కారం చేయాలి



పాచిపెంట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

అంగన్వాడీ కార్యకర్తలు సమస్యలు తక్షణమే పరిష్కరించాలని అంగన్వాడీ కార్యకర్తలు నాయకులు డిమాండ్ చేశారు. కనీస వేతనం చెల్లించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని మినీ అంగన్వాడీలను అంగన్వాడీ కార్యకర్తలుగా పదోన్నతి కల్పించాలని పాచిపెంట ఐసిడిఎస్ ప్రాజెక్టు అంగన్వాడీ కార్యదర్శి కె.పార్వతి అన్నారు. మార్చి గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను జీవోలు రూపంలో విడుదల చేయాలని కోరుతూ ఈ నెల 17న ఐసిడిఎస్ కార్యాలయం వద్ద దర్నా చేస్తున్నట్టు ఐసిడిఎస్ కార్యాలయం సిబ్బందికి పాచిపెంట ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యదర్శి కె.పార్వతీదేవి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. పై సమస్యల పరిష్కారం చేయకపోతే దశలవారీగా ఆందోళన చేస్తామని తెలిపారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు కె.రమ, సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు పాల్గొన్నారు.

# స్వచ్ఛఆంధ్ర స్వచ్ఛదివస్‌పై అవగాహన

బొబ్బిలి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



స్వచ్ఛఆంధ్ర స్వచ్ఛదివస్‌పై అవగాహన కల్పించిన మున్సిపల్ కమీనర్ ఎల్: రమాలక్ష్మి, మండలపరిసత్ అధికారి రవికుమార్, ఇఓఆర్‌డి అల్లుబాస్కరరావు, సచివాయల సిబ్బందికి తడిచెత్త, పొడిచెత్తను వేరు చేయుట, వాటిని ముస్పినల్ వాహానాలకు ఎక్కించి డంపింగ్‌యార్డుకు పంపింపించుట మొదలగు విషయాలపై అవగాహన కల్పించాలరు. ఇన్‌సైట్ కంపోంష్టింటింగ్, టెర్రేస్‌గార్డెనింగ్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. పట్టణం మండలంలో పలు ప్రాంతాలలో తయారు అయ్యే, గ్రూప్‌హష్టల్లో ఉత్పత్తి అయ్యే చెత్తను ఎరువులు తయారు చేయుటపై ఇరువురు అవగాహన కల్పించారు. పర్యావరణ ఇంజనేర్లు సిబ్బందికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు.

# ఘనంగా స్వచ్ఛంధ్ర స్వచ్ఛ దివాస్

పార్వతీపురం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమం ప్రారంభించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛంద్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. శనివారం రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు పార్వతీపురం మన్యం జిల్లాలో కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ అధ్యక్షతన కార్యాలయ సిబ్బంది అధికారులు, జిల్లా ఎస్పీ ఎస్.వి మాధవరెడ్డి అధ్యక్షతన జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది బందులుప్పి వైద్యాధికారి డాక్టర్ తిరుమలప్రసాద్, డాక్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందరూ స్వచ్ఛంద్ర కార్యక్రమంలో పాల్గొని పరిసర ప్రాంతాలు పరిశుభ్రం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన చుట్టుపక్కల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆహ్లాదకరమైన, ప్రశాంతమైన వాతావరణం నెలకొంటుందని అందువల్ల మనసు ప్రశాంతతతో కూడి ఆరోగ్యకర వాతావరణంలో, క్రమశిక్షణగా విధులు నిర్వర్తించొచ్చు అన్నారు. పారిశుద్ధ్య విధుల్లో విశేష సేవలు కనబరచిన పారిశుద్ధ్య కార్మికుడు బలగొడుగుల చిరంజీవికి కలెక్టర్ ఈ సందర్భంగా దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. పరిసరాల పరిశుభ్రతోనే ఆరోగ్యం పదలంగా ఉంటుందని ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ కోరారు. అనంతరం పారిశుద్ధ్య కార్యక్రమంపై జెసికి కలెక్టర్ పలు సూచనలు చేశారు. డాక్టర్లు తిరుమల ప్రసాద్, శ్రీకాంత్ మాట్లాడుతూ పరిసరాలు శుభ్రతగా ఉన్నప్పుడు ఎటువంటి ఆరోగ్య సమస్యలు రాకుండా ఉంటాయని, అందచేత ప్రతి ఒక్కరూ పరిసరాల్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు సూచించారు. అదేవిధంగా కాన్పులగది, ల్యాబ్ మందులు గది, ఓపి రూమ్ వార్డులు మొత్తం పరిశు భ్రత చేయించిన వైద్య సిబ్బంది కూడా సిహెచ్‌సి పరిశుభ్రంఆ ఉంచాలి వాటి వల్ల ఎటువంటి రోగాలు సోకవని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక, జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమలత, కె.ఆర.ఆర్సీ ప్రత్యేక ఉప కలెక్టర్ పి.ధర్మ చంద్రరెడ్డి, మున్సిపల్ కమిషనర్ సి.హెచ్.వెంకటేశ్వర్లు, కలెక్టర్లు కార్యాలయంలోని వివిధ విభాగాల సూపరింటెండెంట్‌లు, అధికారులు, ఉద్యోగులు, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రామ మందిరం నిర్మాణానికి శంకుస్థాపన




విజయనగరం ఫిబ్రవరి 15 ప్రభాతవార్త ప్రతినిధి

స్థానిక పూల్‌బాగ్, పి.జి కళాశాల రోడ్‌లో అయోధ్య బాలక్ రామ మందిరం నిర్మాణానికి శనివారం శంకుస్థాపన జరిగింది. అయోధ్య బాలక్ రామమందిర్ ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం ఉదయం 9.54 గంటలకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. విగ్రహ దాత తోట సత్యనారాయణ దంపతులు, ప్రముఖ వ్యాపారవేత్తలు బండారు చంద్రశేఖర్, పువ్వాడ శ్రీహరి దంపతులు మందిర నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ట్రస్టు అధ్యక్షుడు కుసుమంచి సుబ్బారావు పర్యవేక్షణలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రముఖ వక్త రామకృష్ణానంద చేసిన ఆధ్యాత్మిక ప్రవచనం శ్రీమద్రామాయణం భారతీయ తత్వం అందరినీ ఆకట్టుకుంది. ట్రస్టు ఏర్పాటు చేసిన రామ సంకీర్తనలు, భజన గీతాలు పలువురిని అలరించాయి. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కట్టమూరి చంద్రశేఖరరావు, ధవళ సర్వేశ్వరరావు, జి.సన్యాసినాయుడు, కార్పొరేటర్ బండారు ఆనంద్, కుసుమంచి ప్రకాష్, మాచర్ల చంద్రశేఖర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# పిహెచ్‌సికి డిఎంఅండ్‌హెచ్ఒ ఆకస్మిక తనిఖీ

కొత్తవలస, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్.జీవన్‌రాణి శనివారం ఆకస్మికంగా సందర్శించారు. వైద్యాధికారి డాక్టర్ సీతల్‌వర్మ, పిహెచ్‌సిలో రెండ వైద్యాధికారి డాక్టర సీతాలక్ష్మి ఓపిలో ఉన్నారు. ఓపి, ఐపి సిబ్బంది హాజరు రికార్డ్ పరిశీలించారు. వ్యాక్సిన్ రికార్డులను శీతలీకరణలో ఉన్న వ్యాక్సిన్ మందులు స్టాక్ పరిశీలించారు. ఆరోగ్య కేంద్రానికి వస్తున్న రోగులకు ఆధార్ కార్డుతో ఆన్‌లైన్‌లో వెంటనే నమోదు చేయాలన్నారు. గర్బవతులను త్వరగా గుర్తించి వారికి ఎబిహెచ్ గుర్తింపు సంఖ్య ఇవ్వాలని శనివారం 13 కేంద్రాల్లో జరుగుతున్న జాతీయ టీకాల కార్యక్రమంపై అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న క్యాన్సర్ స్క్రీనింగ్ సర్వే వంద రోజుల టిబి కార్యక్రమం జరుగుతున్న విధానంపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి సిహెచ్ఒ చంద్రశేఖర్‌రాజు పాల్గొన్నారు.

# పాచలవలస అంగన్వాడీ కేంద్రాలు పరిశీలన



దత్తిరాజేరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మండలంలోని పాచలవలసలో అంగన్వాడీ కేంద్రాలను సూపర్‌వైజర్ శ్యామలత శనివారం పరిశీలించారు. అంగన్వాడీ ఏంద్రంలో పిల్లలు గర్భిణీలు బాలింతలు ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవాటు పరిచేలా అవగాహన కల్పించారు. పిల్లలు ఎత్తులు బరువులను పరిశీలించారు. పిల్లలతో కాసేపు ముచ్చటించి వారికి అందిస్తున్న పౌష్టికాహార వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గర్భిణీ బాలింతలకు పౌష్టికాహార కిట్లను అందజేశారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా కేంద్రాలను క్వీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహిళా సంరక్షకులురాలు వరలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు సుజాత, రాములమ్మ హెల్పర్లు ఉమహేశ్వరి శకుంతుల పాల్గొన్నారు.

# ఎంఎల్ఏ నాగమాధవి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని రామతీర్థంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు

నెల్లిమర్ల, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



నెల్లిమర్ల ఎంఎల్ఏ లోకం నాగమాధవి జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని జనసేన పార్టీ జరజాపుపేటకు చెందిన పలువురు నాయకులు ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థంలో శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అర్చనలు నిర్వహించారు. మొక్కులు చెల్లించారు. అలాగే కొత్తపేట సమీపంలోని చిన్న అన్నవరంలో ఉన్న రమాసహిత సత్య నారాయణ స్వామి ఆలయంలో కూడా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఎం.ఎం.నాయుడుతో పాటు పాండ్రంకి సత్యనారాయణ, అవనాపు మురళీకృష్ణ, డొంక కృష్ణ, సుంకర ముత్యాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

# పరిశుభ్రతతోనే ఆరోగ్యకర సమాజం

గరివిడి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త




పరిశుభ్రతతోనే ఆరోగ్యకర సమాజం ఏర్పడుతుందని అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జెఎన్‌టియు జి.వి ఆదేశాలు మేరకు కళాశాల ఎన్‌ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో అవంతీస్ కళాశాల ప్రాంగణంలో శనివారం స్వచ్ఛంద్ర కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. చీపురు చేతపట్టి చెత్తను నిర్మూలించారు. ఆరోగ్యకర సమాజం కోసం ప్రతీ ఒక్కరూ నడుం బిగించాలని విద్యార్థులు, వాలంటీర్లు ప్రతినబూనారు. చెత్త నివాస ప్రాంతానికి దూరంగా వేయాలని ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పేర్కొన్నారు. తడి, పొడి చెత్త తొలగింపులో సమాజికులను విద్యార్థులు చైతన్యం చేయాలని కోరారు. విషపూరిత వాతావరణం లేకుండా చూసే బాద్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.వి.రమణ, పరిపాలనాధికారి జి.అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. చెత్తను తొలగింపులో ప్రతి ఒక్కఊ చేమటోడ్చారు.

# సరాయివలసలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

మక్కువ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



సరాయివలస గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శనివారం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గ్రామంలో ప్రజలతో పరిసరాలలో పరిశుభ్రత విషయంపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ గ్రామాలలో చెత్త పేరుకు పోకుండా శుభ్రపరిచి అదే ప్రాంతంలో చెత్త వేయకుండా చూసుకోవాల్సిన బాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు. తడి చెత్త పొడి చెత్త సేకరణ కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. చెత్త నుంచి సంపద తయారు కేంద్రాన్ని పరిశీలించి పలు సూచన చేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మక్కువ ఎంపిడొ డిసి స్వరూపరాని పాటు ఈవోపిఆర్‌డి దేవకుమార్ పంచాయతీ కార్యదర్శి సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వివాహ కార్యక్రమంలో మంత్రి, స్పీకర్



భోగాపురం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మండలంలోని సన్‌రే రిసార్ట్‌లో జరిగిన ఓ వివాహ వేడుకకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌బాబు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు శనివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరిద్దరూ వధూవరులను ఆశీర్వదించారు. తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యఓఉడు పల్లా శ్రీనివాస రావు, విశాఖ ఎంపి భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రజా దర్బార్‌లో ప్రజల నుంచి వినతులు వెల్లువ

లక్కవరపుకోట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



ఎస్.కోట నియోకవర్గ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి ఆధ్వర్యంలో శనివారం ఎల్.కోట పార్టీ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యేకి తమ సమస్యలను విన్నవించుకోవడానికి పెద్దఎత్తున ఐదు మండలాల ప్రజలు తరలి వచ్చారు. ఎస్.కోట నియోజకవర్గ ప్రజా సమస్యల కోసం నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి ప్రజల సమస్యల పరిష్కర దిశగా ఓ సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టగా దర్బార్‌లో ఎస్.కోట, వేపాడ, ఎల్.కోట కొత్తవలస, జాఇ మంలాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్, మండల పార్టీ అధ్యక్షుడు జి.ఎస్.నాయుడు చొక్కాకుల మల్లునాయుడు, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర మాకిరెడ్డి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మరక్షణ కరాటే ప్రతి ఒక్కరూ అలవరుచుకోవాలి



చీపురుపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :

ఆత్మరక్షణకు కరాటే విద్యను ప్రతి ఒక్క విద్యార్థి అలవరుచుకోవడం వల్ల శారీరక దృఢత్వాన్ని పంచుకోగలుతారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార అధ్యఓఉడు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు అన్నారు. శనివారం వలిరెడ్డి తన నివాసంలో కరాటే విద్యార్థులకు గ్రేడింగ్ బెల్ట్‌లు, సర్టిఫికేట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్మ, ప్రభాత్‌కమార్, శేఖర్‌మాస్టర్, వెంకి, మోహంతిమురళి, డబ్బాడ ఆనంద్ పాల్గొన్నారు.

# ఘనంగా ప్రతిష్ట మహోత్సవాలు

పార్వతీపురం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



మండలంలోని తాళ్లబురిడి గ్రామంలో శ్రీ నవగ్రహ సమేత శ్రీ గంగా విశ్వేశ్వర స్వామి వారి పున: ప్రతిష్ట మహోత్సవాలు చిలకలపల్లి వాస్తువ్యులు గురుస్వామి దీక్ష మందారం గ్రంథ సంకల్పన కర్త శ్రీవిద్యోపాసకులు బ్రహ్మశ్రీ అరవెల్లి శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో గ్రామ పురోహితులు శ్రీనివాస శర్మ సమోంలో ఆలయ కమిటీ గ్రామ పెద్దలు పురజనులు పర్యవేక్షణలో ఈ ప్రతిష్ట మహోత్సవాలు శనివారం ఉదయం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గురుస్వామి అరవెల్లి శ్రీనివాస శర్మ గ్రామ పురోహితులు శ్రీనివాసశర్మ మాట్లాడుతూ విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనం, పరిషత్, ప్రాయిశ్చితం, మండప అవాహన, అఖండ దీపారాధన, రక్షాబందన్‌తో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో శ్రీ నవగ్రహ సమేత శ్రీ గంఆ విఘే న్శ్వర స్వామి వారి దేవాలయం పున: ప్రతిషష్ట మహోత్సవాలు శనివారం ఉదయం నుంచి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ ప్రతిష్టా మహోత్సవాలు మూడు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఆదివారం ఉదయం త్రిచ అరుణ సౌర పూర్వక సూర్య నమస్కారాలు నిర్వహించడం జరుగుతుందని అలాగే విశేష హోమాలు క్షీరాభిషేకం పలు రకాల పూజ ఘట్టాలతో ఆదివారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే అదే రోజు సాయంత్రం మహాన్యాస పూర్వక రుద్రాబిషేకం నిర్వహించడం జరుగుతుందని పంచ సయ్యాదివాసం పుష్పాదివాసం వేద స్వస్తి కార్యక్రమంతో శుక్రవారం కార్యక్రమాలు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే సోమవారం ఉదయం శుభ ముహూర్త సమయానికి ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మహా పూర్ణాహుతి కార్యక్రమంతో ఈ ప్రతిష్ట కార్యక్రమాలు ముగించడం జరుగుతుందని తెలిపారు. వైభవంగా మేళ తాళాలు, వేద పండితులచే వేద పారాయణ పలు విశేష కార్యక్రమాలు నడుమ శ్రీ నవగ్రహ సమేత శ్రీ గంగా విశ్వేశ్వర స్వామి వారి దేవాలయ విగ్రహ, యంత్ర ప్రతిష్ట దేవత విగ్రహాల ఊరేగింపు నిర్వహించారు. మహిళలు కలశలతో ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 11 మంది రుత్వక్‌లు గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అమృత హస్తం పేదలకు వరం

చీపురుపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



మానవీత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పేదలకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించడం హర్షణీయమని చీపురుపల్లి ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుదీర్ అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న లోగిశ శ్రీనివాసరావు తన తండ్రి లోగిశ రాములు మాజీ ఎంపిటిసి తృతీయ వర్ధంతి సందర్భంగా ఆసుపత్రిలో రోగు సహాయకులకు శనివారం నాడు ఉచితంగా అన్నదానం ప్రసాదం అందజేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుదీర్ చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమంల వైద్యులు డాక్టర్ నాయక్, మోహనరావు మాస్టర్ సంస్థ నిర్వాహకులు అన్నదాత శ్రీనివాసరావు తదతరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



కంచిలి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని దీనిని విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలని ఎంఈఓ1 సప్పటి శివరాంప్రసాద్ అన్నారు. శనివారం బూరగాం ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రతి నెలలో మూడవ శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ఆయన పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు ముప్పన సోమేశ్వరరావు అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాఠశాల ఆవరణలోనే కాకుండా బడి గుడి వీధి, ఇల్లు, వాకిళ్ల ఎక్కడ చెత్త చెదారం కనిపిస్తే అక్కడ పరిశుభ్రత చేసే బాధ్యత విద్యార్థులకు ఉందని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేయించారు. తడిపొడి చెత్త వేరు వేరు చోట్ల ఉంచి మొక్కల పెంప కానికి ఉపయోగించాలని కోరారు. హెచ్ఎం విద్యార్థులచే మానవహారాన్ని చేయించి ప్రతిజ్ఞను చది వారు. గ్రామ పరిసరాలు విద్యాలయం, గ్రంథాలయం, దేవాలయం, రైల్వే స్టేషన్ రహదారులు, చెరు వులు, కార్యాలయాలు అలాగే వీధులల్లోని కాలువలన్నీ శుభ్రపరుస్తామంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. విద్యాధికారి పాఠశాలలో పని చేస్తున్న చేపలు ఉద్దేశించి పలు సూచనలు ఇచ్చారు. రోగాల విముక్తికి పరిశుభ్రత కారణమని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ ధర్మారావు, రోజారాణి, శంకరరావు, కాంతారావు, జగన్, నిరంజన్ ఖడంగా, శివరాం కుశరాజు, మోహన్ పాల్గొన్నారు.

## ఘనంగా రాధాకృష్ణ ఆలయ వార్షికోత్సవం

కంచిలి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



కంచిలి పంచాయతీ పరిధి మఠం కంచిలి సమీపంలో రాధాకృష్ణ మందిరంలో 16వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. శనిఆవరం ఎమ్మెల్సీ నర్తు రామారావు దంపతులచే ప్రత్యేకపూజలు ఆలయకమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో కవిటి ఎంపీపీ కడియాల పద్మప్రియ, వైఎస్సార్ పార్టీ యువ నాయకుడు నర్తు శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



సీతంపేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఐటీడీఏ కార్యాలయంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డీడీ అన్నదొర తెలిపారు. శనివారం సీతంపేట ఐటీడీఏ కార్యాలయ పరిసరాలను ఐటీడీఏ అధికారులు, సిబ్బంది శుభ్రం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వర్ణ ఆంధ్ర. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌ను తయారు చేయడానికి తమ వంతు సహకారం ఉంటుందని అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏఓ సునీల్, పీహెచ్ఓ ఎస్.వి.గణేష్, డీఈ సింహాచలం, డిప్యూటీ డీఈఓ కుమార్, ఎస్ఓ అప్పారావు, ఏఎంఓ కోటిబాబు, సీఎంఓ చిరంజీవిలు, రాములమ్మ, వసంత లక్ష్మి, హరి గోపాల్, మోహనరావు, ఉమామహేశ్వరరావు, త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో అభ్యసనా సామర్థ్యాలు మెరుగుకు కృషి చేయండి

కొత్తూరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలను పెంపొందించే దిశగా ఉపాధ్యాయులంతా కృషి చేయాలని నివగాం క్లస్టర్ ప్రధానోపాధ్యాయిని ఎస్.నిర్మల అన్నారు. ఎస్.సి.ఇ.ఆర్.టి నిర్దేశాల మేరకు నివగాం క్లస్టర్ పరిధిలోని పాఠశాలల ఉపాధ్యాయులకు నివగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షణా తరగతులు ఆమె అధ్యక్షతన నిర్వహించారు. శిక్షణా తరగతులను ప్రారంభించిన సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నిర్మల మాట్లాడుతూ క్లస్టర్ ఏర్పాటు ప్రక్రియలో మార్గదర్శక సూత్రాలను పాటించామని, 117 జీఓ రద్దు అనంతర పరిస్థితులను విశ్లేషించామని తగు నివేదికను జిల్లా యాజమాన్యానికి పంపామని అన్నారు. మాతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొంత వెంకట రమణ, కుంటిభద్ర జిల్లా పిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని ధర్మాన కృష్ణవేణి, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ పల్ల రాధిక, రిసోర్స్ పర్సన్లు ఉరిటి ఉమామహేశ్వరరావు, అందవరపు రాజేష్, వై.అప్పలనాయుడు, రామకృష్ణ బడిత్య, ఎం.మురళీకృష్ణ, బాలరాజు మహంతి, పి.రామరాజు, ఎం.దామోదర్, పి.ఋషిదాసులు శిక్షణా తరగతులను నిర్వహించారు. సెకండరీ గ్రేడ్ టీచర్లతో పాటు తెలుగు, హిందీ, ఆంగ్లం, గణితం, సామాన్య శాస్త్రం, సాంఘిక శాస్త్రోపాధ్యాయులం దరితో వీరంతా పలు విద్యాభివృద్ధికి దోహదపడు అంశాలను చర్చించారు. ఈ చర్చల్లో గొర్లె శంకరనారా యణ, కుదమ తిరుమలరావు, జె.లక్ష్మీకాంతం, కె.దయా నిధి, ఎన్.ఉషారాణి, గుర్రాల కృష్ణారావు, బూడిద సంతోష్‌కుమార్, పైసక్కి చంద్రశేఖరం, యిస్లై సౌజన్యవతి, బొమ్మాళి నాగేశ్వరరావు, పెయ్యల సుజాత తదితరులు పాల్గొని తగు నివేదికలు రూపొందించారు. అలాగే ఫిబ్రవరి నెల సిలబస్‌ను ఏ మేరకు పూర్తి చేసి రివిజన్ నిర్వహించి విద్యార్థులకు గుణాత్మక విద్యను అందజేయాలో శిక్షణార్థులంతా చర్చించారు.

## మాతలలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

కొత్తూరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



కొత్తూరు మండలం మాతల గ్రామంలో మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, సెక్రటరీ సుదర్శన రావు ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సచివాలయ కార్యాలయం పరిసర ప్రాంతం పరిశుభ్రం చేశారు. అలాగే రైతులు, సచివాలయ సిబ్బంది స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. దీంతో పాటు కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాన్ని సెక్రటరీ సుదర్శనరావు, రైతులకు, ఇతర సిబ్బందికి తెలియజేశారు. సెక్రటరీ సుదర్శనరావు, కుద్దిగాం, సెక్రటరీ శివకుమార్, కొత్తూరు డివిజన్ మాస్టర్ ట్రైనర్ ఎస్.సూర్య నారాయణ, వీఏఏ కిరణ్, హెల్పర్ హరి, యూనిట్ ఇన్‌చార్జ్ జనార్ధనరావు, సచివాలయం సిబ్బంది, రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది హాజరయ్యారు.

## పాఠశాల సముదాయాల సమావేశంను సద్వినియోగం చేసుకోవాలి



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

ప్రతి ఉపాధ్యాయులు తమ విజ్ఞానాన్ని పంచుకునే వేదికలుగా పాఠశాల సముదాయ సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలని బోరుభద్ర స్కూల్ కాంప్లెక్స్ చర్మన్ పి.రామకృష్ణ అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బోరుభద్ర పరిధిలోకి వచ్చే అన్ని పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయుల సముదాయ సమావేశం పాఠశాలలో శనివారం చైర్మన్ పి.రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా చదువులో వెనుకబడిన విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలు మెరుగుపర్చడానికి తీసుకోవల్సిన చర్యలు, బోధనా పద్ధతుల మీద ఉపాధ్యాయులు సవివరంగా చర్చించారు. వివిధ సబ్జెక్టులలో కఠిన అంశాలను పిల్లలకు అర్థమయ్యే రీతిలో ఎలా బోధించాలనే అంశం మీద విషయ నిపుణులు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భాస్కరరావు, ధనుంజయరావు, ఉపాధ్యాయులు లోకేశ్వరరావు, బాడాన రాజు, కె.త్రినాధరావు, వెంకటరెడ్డి, బాడాన ఉదయకుమార్, జనార్ధనరావు, వెంకటరమణ, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శుభ్రమైన జిల్లాగా తయారు చేద్దాం

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



మూడు రకాల చెత్తలను జిల్లా ప్రజలు వేరు చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం కింద శుభ్రం చేసే పనిలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే కార్యక్రమంలో కలెక్టర్ బంగ్లాలో శనివారం ఆయన తడి, పొడి, హానికరమైన చెత్తలను ఆయన వేరు చేసి మున్సిపల్ కార్పోరేషన్ వాహనంలో వేశారు. కలెక్టర్ బంగ్లాలో పని చేసే సిబ్బందికి తడి, పొడి, హానికరమైన చెత్తలపై ఆయన అవగాహన కల్పించారు. ఏఏ చెత్త ఏ డస్ట్‌బిన్‌లలో వేయాలో అక్కడ పని చేసే సిబ్బందికి తెలిపారు. తడి చెత్త నుంచి ఎరువులు తయారు చేయడం, కంపోస్టు, వర్మీ కంపోస్టు తయారు చేయడం, పొడి చెత్త రీసైక్లింగ్‌కు పంపిస్తామని చెప్పారు. హానికరమైన చెత్త అంటే డైపర్స్, శానిటరీ నాప్కిన్స్, మెడిసిన్స్, గాజు తదితర హానికరమైనవిగా తెలిపారు. ప్రతి ఒక్క ఇంటిలో సాధ్యమైనంత వరకు హోం కంపోస్టు చేయాలనే సూచనలు ఉన్నట్లు చెప్పారు. ఇప్పటికే ఈ ప్రోసెస్ జరుగుతుందని, ప్రజలు మరింత అవగాహన పెంచుకుని ఈ కార్యక్రమం కింది ఉపాధిహామీ నుంచి హోం కంపోస్టులు, కమ్యూనిటీ కంపోస్టు పిట్స్ కట్టడం శానిటేషన్‌లో ఒక భాగమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ పివివిడి ప్రసాదరావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియెట్ పరీక్షల్లో విద్యార్థులకు సంపూర్ణ ఏర్పాట్లు చేయండి

### రాష్ట్ర హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం

శ్రీకాకుళం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



వచ్చే నెల 1 నుంచి 20వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షలు జరగనున్నాయి. దీనిలో భాగంగా శ్రీకాకుళం జిల్లాలో ఈ పరీక్షల్లో హాజరు కానున్న విద్యార్థులకు ఎటువంటి సౌకర్యవంతమైన ఏర్పాట్లు చేస్తున్నారో తెలుసుకునేందుకు జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాశాఖాధికారులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం శనివారం పట్టణంలోని ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో గల ఆర్ఐఓ కార్యాలయంలో జిల్లా పర్యవేక్షణ అధికారి, పరీక్ష కమిటీ సభ్యులు, ప్రిన్సిపాల్లు, ఫ్లయింగ్ స్క్వాడ్, ఇతర అధికారులతో భేటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఆర్ఐఓ పి.దుర్గారావు సారధ్యం వహించారు. ఈ భేటీకి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం జిల్లా వ్యాప్తంగా ఈ విద్యా సంవత్సరంలో ఎన్ని పరీక్షా కేంద్రాలు, జోన్లు ఏర్పాటు చేశారు, హాజరవుతున్న విద్యార్థుల సంఖ్య ఎంత, వీరిలో బాలికలు, బాలురు ఎంత మంది, ఎన్ని ప్రభుత్వ కళాశాలలు, ఎన్ని ప్రైవేటువి కేటాయించారు, సంపూర్ణ సదుపాయాల ఏర్పాటులో భాగంగా త్రాగునీటి సదుపాయం, చక్కని వెలుతురు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, ఫ్యాన్లు, సరిపడినన్ని బెంచ్‌లు, కుర్చీలు ఏర్పాటు చేసేలా సంబంధిత కళాశాలల యాజామాన్యాలతో సమావేశం ఏర్పాటు చేశారా, పరీక్షలు జరగనున్న కేంద్రాల పరిధిలో విద్యుత్ సమస్యలు లేకుండా, సాంకేతిక సమస్యలు తలెత్తకుండా సంబంధిత శాఖాధికారుల దృష్టికి తెచ్చారా? తదితర అంశాలపై సుధీర్ఘంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ, వారి సంక్షేమంలో భాగంగా ఈ వార్షిక పరీక్షల్లో వసతుల లేమి, ట్రాఫిక్ నిబంధనల ఇక్కట్లు, అనారోగ్య సమస్యలు, రోడ్డు రవాణా ఇబ్బందులతో ఏ ఒక్క విద్యార్థి పరీక్షలను కోల్పోకుండా పూర్తి ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేస్తున్నామని అన్నారు. జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి పి.దుర్గారావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల నుంచి మొదటి, రెండో సంవత్సరం విద్యార్థిని, విద్యార్థులు మొత్తం 75 పరీక్ష కేంద్రాల నుంచి 40356 మంది, వీరిలో ఒకేషనల్ 2380 మంది హాజరవుతున్నారని, వీరిలో మొదటి ఏడాది 20389 మంది, రెండో ఏడాది 19967 మంది విద్యార్థులు ఉన్నారని వివరించారు. పర్యవేక్షణకు 1600 మంది ఇన్విజిలేటర్లు, 1480 సీసీ కెమెరాలు అమర్చుతున్నామని వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సూచనలు, ఆదేశాలు అమలులో భాగంగా అన్ని పరీక్షా కేంద్రాల వద్ద సంపూర్ణ ఏర్పాట్లు జరిగేలా ప్రణాళికాయుత చర్యలతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో పరీక్షలను విజయవంతం చేస్తామన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరీక్ష కమిటీ సభ్యులు భీమేశ్వరరావు, నారాయణరావు, సింహాచలం, శ్యాం, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల సభ్యులు ఎం.వాసుదేవ కుమార్, కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బెస్పోక్ ఏఐ ఫీచర్లు

టెక్కలి, పిబ్రవరి 15 ప్రభాతవార్త

దేశంలోని అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్ ఈ రోజు 330 లీటర్ మరియు 350 లీటర్ సామర్థ్య శ్రేణిలో దాని తాజా బెస్పోక్ ఏఐ రిఫ్రిజిరేటర్ సిరీస్‌ను విడుదల చేసింది. ఈ కొత్త శ్రేణి ఏఐ ఎనరనఈజ మోడ్, ఏఐ హోమ్ కేర్ మరియు స్మార్ట్ ఫార్వర్డ్ వంటి అధునాతన ఏఐ ఆధారిత లక్షణాలను సొగసైన డిజైన్‌లు మరియు బహుముఖ నిల్వ ఎంపికలతో అందిస్తోంది. భారతీయ వినియోగదారుల ప్రత్యేక అవసరాలను తీర్చడం లక్ష్యంగా పెట్టుకున్న ఈ సిరీస్, కార్యాచరణ, శైలి మరియు ఆవిష్కరణల సామరస్య పూర్వక మిశ్రమాన్ని అందిస్తుంది. కొత్త బెస్పోక్ ఏఐ రిఫ్రిజిరేటర్లు స్మార్ట్ ఎనర్జీ మేనేజ్‌మెంట్, మెరుగైన ఫ్రెష్‌నెస్ నిలుపుదల మరియు యాక్టివ్ ఫ్రెష్ ఫిల్టర్‌ను అందిస్తాయి. ఇది 99.9 శాతం వరకు హానికరమైన బ్యాక్టీరియాను తొలగిస్తోంది.

## టెక్ బీ కోసం హెచ్‌సీఎల్ ధరఖాస్తులాహ్వానం

గార, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

2023, 2024లో తమ 12వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు 2025లో తమ 12వ తరగతిని పూర్తి చేసేవారు తమ టెక్ బీ ప్రోగ్రాం కోసం ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రముఖ అంతర్జాతీయ టెక్నాలజీ కంపెనీ హెచ్‌సీఎల్ టెక్ ప్రకటించింది. 12వ తరగతి తర్వాత తమ కెరీర్లను ప్రారంభిం చడానికి ఇది విద్యార్థులకు అవకాశం ఇస్తుంది. ఈ ప్రోగ్రాం భారతదేశ వ్యాప్తంగా విద్యార్థులందరికీ అందుబాటులో ఉంటుంది. ఎంపిక చేయబడిన అభ్యర్థులు హెచ్‌సీఎల్ టెక్‌తో 12 నెలల శిక్షణ పొందు తారు. విజయవంతంగా ప్రోగ్రాం పూర్తి చేసిన వారికి కంపెనీతో ఫుల్-టైమ్ ఉద్యోగాలు కేటాయించ బడతాయి మరియు ప్రతిష్టాత్మకమైన సంస్థలైన బిట్స్ పిలానీ, ఐఐటి కొట్టాయం, శాస్త్ర యూనివర్శిటీ మరియు అమిటీ యూనివర్శిటీ ఆన్‌లైన్ వంటి సంస్థల నుంచి పార్ట్‌టైమ్‌లో ఉన్నత విద్యను కొనసాగించవచ్చు.

## ప్రజా సమస్యలు పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



ప్రజల నుంచి స్వీకరించే ప్రతి వినతిని పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శనివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామని ప్రజలకు వివరించారు. అలాగే విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయాలని పలువురు రైతులు మంత్రికి కోరగా త్వరలో రైతులకు విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయడం జరుగుతుందని రైతులకు చెప్పారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకులుగా పని చేస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి అచ్చెన్నాయుడును కోరారు. పలు గ్రామాలకు వైద్య సదుపాయాలు కల్పించాలని మంత్రిని కోరారు. గ్రామ మత్స్య సహాయకులుగా పని చేస్తున్న తమకు పదోన్నతులు కల్పించాలని కోరారు. ఎన్టీఆర్ వైద్య సేవల్లో విధులు నిర్వహిస్తున్న తమకు కనీస వేతనం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణ, నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే నందిగాం మండలం బోరుభద్ర పంచాయతీ కంచివూరు గ్రామానికి స్మశానవాటికలు, సీసీ రోడ్డు, వీధుల్లో డ్రైనేజీలు నిర్మించటంతో గ్రామస్తులు స్థానిక టీడీపీ కార్యాలయంనకు వచ్చి మంత్రి అచ్చెన్నాయుడుకు అభినందనలు తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

సీతంపేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



స్వర్ణఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సీతంపేట ఏరియా ఆసుపత్రి ఆవరణలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.శ్రీనివాస రావు స్పష్టం చేశారు. శనివారం సీతంపేట ఏరియా ఆసుపత్రి పరిసరాల్లో డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది పరిసరా లను పరిశుభ్రం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌ను తయారు చేయడానికి తమ వంతు సహకారం ఉంటుందని వైద్యులు ప్రతిజ్ఞ చేశారు. ఆర్ఎంఓ డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ మనోజ్‌కుమార్, డాక్టర్ నిరోష పాల్గొ న్నారు. అదే విధంగా మండ గ్రామంలో ఎంపీడీఓ గీతాంజలి ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఏపీఓ సాగర్ సచివాలయ సిబ్బంది, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## ఆరు కిలోల గంజాయితో వ్యక్తి అరెస్ట్

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలో 6.220 కిలోల గంజాయిని తరలిస్తున్న ఒడిషా గజపతి జిల్లాకు చెందిన మిలాన్ పరిచ్ఛ అనే వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు కాశీబుగ్గ డిఎస్పీ వి.వి.అప్పారావు చెప్పారు. గంజాయి వ్యాపారం చేసే ప్రేమానంద్ మల్లిక్‌తో పరిచయం పెంచుకుని ఒరిస్సాలో గంజాయిని తీసుకు వచ్చి బొంబాయినకు తరలించేందుకు 5వేల రూపాయలకు బేరం కుదరడంతో ఇచ్ఛాపురంనకు బస్సులో చేరుకుని అక్కడ నుంచి గంజాయి తరలించేందుకు సిద్ధంగా ఉండగా టౌన్ ఎస్సై ఎం.ముకుంద రావు అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పర్చినట్లు గంజాయిని సీజ్ చేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలో సీఐ ఎం.చిన్నంనాయుడు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## ఖైదీల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి

పాలకొండ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



ఖైదీల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు సూచించారు. ఆయన శనివారం పాలకొండలోని సబ్ జైలుకు వచ్చి చూస్తున్నారా అని ఆరా తీశారు. మీ బెయిల్ కోసం లాయర్‌ను పెట్టుకున్నారా అని ప్రశ్నించారు. లేని పక్షంలో లాయర్‌ను తామే ఏర్పాటు చేశామని తెలిపారు. మీ బంధువులు వస్తున్నారా లేదా అని ఆరా తీశారు. వేసవి దృష్టిలో ఉంచుకుని ఖైదీలకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా చూడాలని జైలు సూపరింటెండెంట్ బి.జోగులుకు సూచించారు. ఈ సందర్భంగా హెడ్ వార్డర్ విజయ్‌కుమార్ డిపిటి నాయుడు, లక్ష్మినాయుడు తదితరులు ఉన్నారు.

## అడ్డంగిలో వాతావరణ మార్పులు-విపత్తుల ప్రమాదాలపై సహభాగ అంచనా

కొత్తూరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని మారుమూల అడ్డంగి గిరిజన గ్రామంలో స్థానిక వెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో వాతావరణ మార్పులు-విపత్తుల ప్రమాదాలపై సహభాగ అంచనాపై మూడు రోజుల శిక్షణా కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఈ శిక్షణా కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా సవర ఆనందరావు వ్యవహరించారు. ముఖ్యంగా వాతావరణం అంటే ఏమిటి? గ్రీన్ హౌస్, ఎఫెక్ట్ యొక్క ప్రభావాలు, వాటి నష్టాలు, వాతావరణ ప్రభావాల గొలుసు ఫలితాలను చిత్రపటాలు ద్వారా పార్టిసిపెంట్స్‌కు తెలియజేశారు. కమ్యూనిటీ ప్రమాదాలు గుర్తించడం గ్రూపులుగా చేసి రైతులతో వనరుల మరియు ప్రమాద పటం గీయడం జరిగింది. ముఖ్యమైన వాతావరణ విపత్తులు సకాలంలో వర్షాలు పడకపోవడం, గాలి వానలు, తేనెమంచు, వడగళ్లు గుర్తించడం జరిగింది. అలాగే 20 సంవత్సరాలకు ముందు వాతావరణం, ప్రస్తుతం వాతావరణం మార్పుపై తేడాలను గ్రామస్తులతో కాలానుగుణ క్యాలెండర్ వేయించడం జరిగింది. హజార్డ్ ఇంపాక్ట్ మ్యాట్రిక్స్ అంచనా ద్వారా జీవనోపాధి వనరులు గుర్తించడం జరిగింది. అలాగే వాతావరణ మార్పులు-విపత్తుల ప్రమాదాలను తట్టుకునే అంచనా గ్రామస్తులతో పరిష్కార మార్గాలు, కుటుంబ స్థాయి చర్యలు, గ్రామస్థాయి చర్యలు, ఇతర సహకార కోసం కార్యాచరణ ప్రణాళిక తయారు చేయడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమానికి అడ్డంగి పంచాయతీ పరిధిలోని 8 గ్రామాలు నుంచి 42 మంది రైతులు హాజరయ్యారు. కార్యక్రమంలో వెలుగు అసోసియేషన్ ప్రతినిధి పి.నాగేశ్వరరావు, కార్యకర్తలు ఎస్.రామకృష్ణ, ఎస్.నారాయణ, ఎన్.జగదీష్, ఎస్.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను రైతులు నమోదు చేసుకోవాలి

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



రైతులు వారివారి గ్రామాల్లో గల రైతు సేవా కేంద్రాలను సంప్రదించి రైతు గుర్తింపు సంఖ్యను నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి కె.త్రినాధస్వామి అన్నారు. ఆయన శనివారం మండలంలో గల హరిశ్చంద్రపురం రైతు సేవా కేంద్రంను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర సంక్షేమ పథకాల లబ్ధి కోసం భూమి ఉన్న ప్రతి రైతు ఈ గుర్తింపు సంఖ్యను నమోదు చేసుకుంటే వారు రైతుకు 11 అంకెలతో కూడిన ఒక నెంబర్ ఇస్తారని ఆయన సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎస్.గోవిందరావు, రైతులు పాల్గొన్నారు.

## కాంప్లెక్స్ హాజరుతో ఉపాధ్యాయులు ఇబ్బంది



ఆముదాలవలస, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

కాంప్లెక్స్‌లో హాజరుతో ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వి.రమణ అన్నారు. శనివారం ఆముదాలవలసలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఆన్‌లైన్ హాజరుతో జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని 5.30 గంటల తర్వాత హాజరు వేసేందుకు అవకాశం లేకుండా చేయడం ఉన్నతాధికారులకు ఎంత మాత్రం తగదని ఉన్నతాధికారుల తీరును తప్పు పట్టారు. మరుచటి రోజు ఆదివారం సెలవు దినం అవ్వడం వల్ల ఉద్యోగులు సొంత ఊళ్లకు వెళ్లేవారు ఉంటారని అందువల్ల తీవ్ర అసౌకర్యానికి గురయ్యారని బయోమెట్రిక్ హాజరు కాని కారణంగా అందరూ అవస్థలు పడ్డారని భవిష్యత్తులో లోటుపాట్లు నివారించి 5 గంటల్లోపు కాంప్లెక్స్ సమావేశాలు ముగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు హితవు పలికారు.

## 124 సారా ప్యాకెట్లుతో వ్యక్తి అరెస్ట్



వీరఘట్టం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మండలంలోని హుస్సేన్‌పురం గ్రామ సమీపంలో 124 సారా ప్యాకెట్లుతో ఒక వ్యక్తిని పట్టుకుని అరెస్ట్ చేసినట్లు ఎస్సై జి.కళాధర్ శనివారం విలేకర్లకు తెలిపారు. తమకు వచ్చిన సమాచారం మేరకు దాడులు నిర్వహించి సారా ప్యాకెట్లును పట్టుకుని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. నాటుసారాను తయారు చేసిన విక్రయించినా, అలాగే సారా ప్యాకెట్లును విక్రయించిన బెల్టు షాపులు నిర్వహించినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## సోంపేట అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా బాబూరావు



సోంపేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మందస మండలం బెల్లుపటియా గ్రామానికి చెందిన దువ్వు జగన్నాయకులు (బాబూరావు) తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ కన్వీనర్‌గా గత ఐదు సంవత్సరాలు కార్యకర్తలకు అండగా ఉంటూ న్యాయపరమైన సేవలు అందిస్తున్నారు. ఆయన సేవలను గుర్తించి, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపీపీ)గా శనివారం నియమిం చారు. సోంపేటలోని అడిషనల్ జిల్లా కోర్టులో బాబూరావు నియమితులైన సందర్భంగా మందస మండల తెలుగుదేశం పార్టీ తరపున ఆయనకు అభినందనలు తెలిపారు. దువ్వు జగన్నాయకులు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులు కావడానికి కృషి చేసిన పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సూరాడ చంద్రమోహన్‌లకు వారు ధన్యవాదాలు తెలిపారు.




**జలుమూరు మండల పరిషత్ కార్యాలయం ఎంపీడీఓ అప్పలనాయుడు సైతం శానిటేషన్‌లో పాల్గొన్నారు. శనివారం గోటివాడ గ్రామంలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీలో ఎంపీడీఓ అప్పలనాయుడు, ఈఓపీఆర్‌డి ఉమామహేశ్వరరావు, వీఆర్వోలు, సెక్రటరీలు, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. ప్రభాతవార్త-జలుమూరు**

16-2pg 9 cheli.qxd:16-2pg 9 cheli.qxd 1/1/02 6:18 AM Page 1



# పతకాలు తెచ్చిన 'వీణ'



**ఆ అమ్మాయి ఇంజినీరింగ్ విద్యార్థిని. చదువుతూనే వీణ వాయించాన్నీ నేర్చుకుంది. తన ప్రావీణ్యంతో ఎంతో మంది ప్రశంసలు అందుకున్న అప్పికట్ల దీప్తి తాజాగా దేశనాయకులనీ మెప్పించింది.**

దీప్తిది మచిలీపట్నం విజయవాడ కేఎల్ యూనివర్సిటీలో ఇంజినీరింగ్ చివరి సంవత్సరం చదువుతోంది. తండ్రి అశ్వినీ కుమార్, తల్లి నాగలక్ష్మి ్మ ఈమెకో చెల్లి, నాన్న ప్రోత్సాహంతో ఇద్దరూ శాస్త్రీయ సంగీతంపై ఆసక్తి పెంచుకున్నారు. చెల్లి సంగీతాన్ని ఏంచుకుంటే.. దీప్తి వీణ నేర్చుకుంది. ప్రముఖ సంగీత గురువు శ్యామసుందర శిష్యురాలీమె తన ప్రతిభతో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో బహుమతులూ అందుకుంది. శ్రీ పొట్టి శ్రీరాములు విశ్వ విద్యాలయం సంగీత పరీక్షలో ప్రథమస్థానం సంపాదించింది. యూత్ ఫెస్టివల్స్, ఉగాది పురస్కారాలకు జిల్లా కలెక్టర్ల చేతుల మీదుగా... బాలోత్సవం, యువకెరటాలు, కళాశాలలు నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో మంత్రులు, నాయకుల చేతుల మీదుగా జ్ఞాపికలు అందుకుంది ఆల్ ఇండియా రేడియోలోనూ ఈమె కార్యక్రమం ప్రసారమైంది. తాజాగా రిపబ్లిక్ డే పరేడ్‌లో పాల్గొనే అవకాశం అందుకుంది. 10వ ఆంధ్రా బెటాలియన్ ఎన్సీసీ విద్యార్థుల్లో 10 వేలమందిలో దీప్తికి మాత్రమే ఢిల్లీ వెళ్లేందుకు అవకాశం లభించింది. రిపబ్లిక్ డే పరేడ్‌లో అనంతరం పాల్గొన్న దీప్తికి రాష్ట్రపతి. భవనంలో ప్రదర్శననిచ్చే అవకాశం వచ్చింది. తన ప్రదర్శనతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సంగ్లను మెప్పించింది. బృందంతోనూ కలిసి త్రివిధ దళాధిపతుల వద్ద దేశభక్తి గేయం, వాద్యగోష్టితో ప్రదర్శన ఇచ్చి, జ్ఞాపికనూ అందుకుంది. ప్రదర్శన అనంతరం ప్రధాని ఇంటికి ఆహ్వానం అందుకుంది. దీప్తి సంగీతమే కాదు... కరాటేలోనూ రాణిస్తోంది. రాష్ట్ర, జాతీయ స్థాయుల్లో బంగారు, వెండి పతకాలు అందుకుంది. 'దేశ నాయకుల ముందు వీణ వాయించడం ఆనందంగా ఉంది. ప్రధాని మోదీ ఇంటికి ఆహ్వానించడం నమ్మలేక పోతున్నా' అని సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు దీప్తి □



# కఠినమైన రోయింగ్ ఈవెంట్‌లో..



**ఎముకలు కొరికే చలి.. వేగంగా వీచే గాలుల.. చుట్టూ నీళ్లు.. 20 అడుగులకంటే ఎత్తులో ఎగసి పడే అలలు. ఇన్ని ప్రతికూలతల మధ్య వేలమైళ్ల అట్లాంటిక్ మహాసముద్రంలో ఒంటరిగా పడవ నడుపుకొంటూ ప్రయాణించడం అంటే మాటలేం కాదు. ఈ సాహసం చేస్తోంది బెంగళూరుకి చెందిన అనన్యప్రసాద్. ప్రపంచంలోనే అత్యంత కఠినమైన రోయింగ్ ఈవెంట్‌లో పాల్గొని ఔరా అనిపిస్తోంది.**

అనన్య ప్రసాద్ స్వస్థలం బెంగళూరు. ఆమెకు ఐదేళ్ల వయసున్నప్పుడు వారి కుటుంబం యూకేకి వెళ్లి స్థిరపడింది. చిన్నప్పటి నుంచి తనకు ప్రకృతి అందాలను ఆస్వాదించడం, సాహసాలు చేయడం అంటే ప్రత్యేకాసక్తి, ప్రపంచంలో అత్యంత ప్రమాదకరమైన సముద్ర పర్యటనలలో ఒకటైన 'వరల్డ్స్ టఫెస్ట్ రో ఈవెంట్'ను చాలాకాలంగా గమనించే వారట. మొదట్లో ఇది తనవల్ల అయ్యే విషయం కాదని ఆమె అనుకున్నారట. కానీ, 2018లో రేస్ గురించి మరింత తెలుసుకున్న తర్వాత ప్రయత్నించి చూడమన్న ఆలోచన వచ్చింది అంటారామె. మొదటి బృందంతో కలిసి పాల్గొనాలనుకున్నారు. కానీ సమయానికి తగ్గట్లు అందరూ సిద్ధం కాలేక ఒంటరిగా ఈ సాహసం చేయాలనుకున్నారట.



ఏటా డిసెంబర్ నెలలో అట్లాంటిక్ మహాసముద్రంలో 'వరల్డ్స్ టఫెస్ట్ రో ఈవెంట్ ' జరుగు తుంది. కనారీ దీవులలోని సాన్ సెబాస్టియన్ డి లా గోమేరా వద్ద మొదలై అంటిగ్వా వరకూ సాగుతుంది. ఇది 3,000 మైళ్ల (4828 కిలోమీటర్లు) దూరం ఉంటుంది. ఈ రేస్‌లో రోయర్లు తమకు కావలసిన సేవా సంస్థల కోసం నిధులను సేకరించేందుకు పాల్గొంటారు.


**ఎంత కష్టం...** ఈ పోటీలు డిసెంబరులో మొదలయ్యాయి. లక్ష్యాన్ని చేరుకునేందుకు సాధారణంగా బృందాలకు 30 రోజులు, సోలో రోయర్లకు 60 రోజుల సమయం పడుతుంది. అయితే, మానసికంగా, శారీరకంగా సిద్ధం కావడం పెద్ద సవాలు. చలికాలంలో ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల సెల్సియస్ కంటే దిగువన ఉంటాయి. దీనికితోడు 20 అడుగుల ఎత్తులో ఎగసిపడే సముద్ర అలల్ని దాటేయాలి. కొన్నిసార్లు ఊహించని ఉత్పాతాలు ఎదురుకావొచ్చు. అందుకే ఈ సముద్ర ప్రయాణానికి ప్రామాణిక ప్రమాణాలను నిర్ణయిస్తారు. ముఖ్యంగా పడవపై నిర్దిష్ట గంటల శిక్షణ తీసుకోవాలి. నెవిగేషన్, రేడియో సెక్యూరిటీ నేర్చుకోవాలి. ప్రతిదీ ఎలా పనిచేస్తుందో అవగాహన ఉండాలి. అయితే ఇదేమంత సులువు కాదు. ప్రత్యేకంగా రూపొందించిన 25 అడుగుల సముద్ర రోయింగ్ పడవలో ప్రతి చిన్న విభాగం, పరికరం గురించి కూడా తెలిసి ఉండాలి. ఈ నైపుణ్యాలన్నీ అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనే అవకాశం పెంచుతాయి.

**మానసిక ఆరోగ్యంపై అవగాహన...** అనన్య ప్రయాణిస్తోన్న పడవ పేరు ఒడిసి. ఇది ఏడుమీటర్ల పొడవు కలిగిన ఆర్25 ఫైబర్స్ బోట్ దీన్ని ఈ ప్రయాణం కోసమే అవసరమైన అన్ని సౌకర్యాలతో రూపొం దించారు. దీనికి ఇంజన్ ఉండదు కానీ... సోలార్ ప్యానెల్స్ అమర్చారు. ఇవి అందులోని రేడియో, శాటిలైట్ ఫోన్, జీపీఎస్, నీటిని తయారుచేసే యంత్రం... వంటి వాటికి కావలసిన శక్తిని అందిస్తాయి. ఈ ప్రయాణంలో రోజూ కనీసం 4000 నుండి 5000 కెలోరీల ఆహారం తీసుకోవాలి. దీనికి అనుగుణంగా... 60 రోజులకు సరిపడా డీహైడ్రేటెడ్ రేషన్ ప్యాక్స్‌ని భద్రపరచుకునే అవకాశం ఉంది. ఇప్పటివరకూ ప్రపంచవ్యాప్తంగా కేవలం పాతికమంది మహిళలు మాత్రమే ఒంటరిగా ఈ మహా సముద్రాన్ని దాటారట. ఇక, ఇప్పుడు ఈ ఘనత సాధిం చిన తొలి శ్వేతజాతీయేతర మహిళ అనన్య కావడం విశేషం. ఇది వ్యక్తిగత ప్రయాణం మాత్రమే కాదు... సాహస క్రీడల్లో సామాజిక మార్పునకు సంకేతం కూడా అంటారు అనన్య. 'కృత్రిమ కాంతి కాలుష్యం లేకుండా... రాత్రి వెలుగుల్లో కనిపించే అందమైన ఆకాశాన్ని చూస్తూ, ఆ వెలుతురుకి నీలి రంగులో కాంతులీనుతూ(బయోల్యూమినసెన్స్) ఎగసి పడే సముద్రంలో తాగడం కళ్లకే కాదు. మనసుకీ ఎంతో ఆనం దం కలిగిస్తుంది. మానసిక ఆరోగ్యానికి సరైన ప్రాధాన్యత లేదు. గురించి మరింత అవగాహన పెంచాలనుకుంటున్నా. ఈ యాత్రతో నేను కొన్ని నిధులనుసేకరించాలనుకుంటున్నా అనన్య. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఆమె యూకెలోని మెంటల్ హెల్త్ ఫౌండేషన్, మన దేశంలో తన మామయ్య నిర్వహిస్తున్న దీనబంధు ట్రస్ట్‌కి నిధులు సేకరించనున్నారు. □

## డార్క్ నెక్..వీటితో చెక్!

**అందంగాకనిపించాలని..**

ఎక్కువమంది ముఖ సౌందర్యంపైనే శ్రద్ధ పెడతారు. కాళ్లు, చేతులు, మెడ వంటి భాగాలను పట్టించుకోరు. దాంతో ఆయా ప్రదేశాలు నల్లగామారి.. అందవిహీనంగా



కనిపిస్తాయి. కాళ్లు, చేతులను కవర్ చేసినా.. మెడపై ఉండే నలుపు (డార్క్ నెక్)తో ఎక్కువ ఇబ్బంది పడుతుంటారు. అందంగా కనిపించాలని.. ఎక్కువమంది ముఖ సౌందర్యం పైనే శ్రద్ధ పెడతారు. కాళ్లు, చేతులు, మెడ వంటి భాగాలను పట్టించుకోరు. దాంతో ఆయా ప్రదేశాలు నల్లగా మారి.. అంద విహీనంగా కనిపిస్తాయి. కాళ్లు, చేతులను కవర్ చేసినా.. మెడపై ఉండే నలుపు (డార్క్ నెక్)తో ఎక్కువ ఇబ్బంది పడుతుంటారు. ఈక్రమంలో కొన్ని చిట్కాలు పాటిస్తే.. డార్క్ నెక్ సమస్యను ఇట్టే దూరం చేసుకోవచ్చని సౌందర్య నిపుణులు అంటున్నారు. నల్లగా మారిన చర్మాన్ని తెల్లగా మార్చడంలో టమాట, నిమ్మరసంలో ఉండే విటమిన్ సి సాయపడు తుంది. తేనెలో ఉండే సుగుణాలు.. చర్మాన్ని మృదువుగా మారుస్తాయి. ఒక చిన్న గిన్నెలో కొద్దిగా టమాటా రసం, రెండుమూడు చుక్కల నిమ్మరసం, కొంచెం తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని మెడపై నల్లగా మారిన ప్రదేశంలో అప్లయి చేయాలి. అర గంటపాటు అలాగే వదిలేసి.. ఆ తర్వాత చల్లటి నీటితో కడిగేయాలి. ఆలుగడ్డలు క్లెన్సర్‌గా పనిచేస్తాయి. నిమ్మ రసం.. అద్భుతమైన బ్లీచింగ్ ఏజెంట్ కూడా. డార్క్ నెక్‌ను తగ్గించడంలో ఈ రెండిటి మిశ్రమం సమర్థంగా పనిచేస్తుంది.

□

## కాఫీకి నో చెప్పండి

ప్రపంచవ్యాప్తంగా

**ఎక్కువమంది ఇష్టపడే పానీయం.. కాఫీ!** రోజును ప్రారంభించాలంటే.. వేడి వేడి కాఫీ ఉండాల్సిందే! ఉదయం లేచింది మొదలు.. రాత్రి పడుకునే దాకా రోజుకు రెండుమూడు కప్పులైనా లాగించాల్సిందే! అయితే.. ఇదంతా సాధారణ మహిళల విషయంలోనే! 'గర్భధారణ సమయంలోనూ ఇలా కప్పులకు కప్పులు కాఫీని జుర్రేస్తామంటే సమస్యే!' అంటున్నారు ఆరోగ్య నిపుణులు. కాబోయే తల్లులు అతిగా కాఫీ తాగడం.. అనేక ఆరోగ్య సమస్యలను తెచ్చిపెడుతుందని హెచ్చరిస్తున్నారు. కాఫీలో ఉండే 'కెఫీన్'.. నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. మితంగా తీసుకుంటే ఫరవాలేదు. ఎక్కువైతేనే ఇబ్బంది. అందులోనూ గర్భధారణ సమయంలో మహిళలు కెఫీన్‌ను ఎక్కువ మొత్తంలో తీసుకుంటే.. కడుపులోని బిడ్డపై ప్రత్యక్ష ప్రభావం పడుతుందట. కెఫీన్‌ను సమర్థంగా



విచ్ఛిన్నం చేయడానికి అవసరమైన ఎంజైమ్‌లు పిండంలో లేకపోవడమే ఇందుకు కారణమని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. అంతేకాకుండా.. అధిక మొత్తంలో కెఫీన్ కడుపులో చేరితే, శిశువు మెదడు అభివృద్ధికి ఆటంకం కలిగిస్తుందట. మెదడు సర్క్యూట్లకు కెఫీన్ అంతరాయం కలిగిస్తుందని న్యూరోఫార్మకాలజీ జర్నల్ పరిశోధనలో తేలింది. ఫలితంగా, భవిష్యత్‌లో బిడ్డ ఇబ్బందులు పడే ప్రమాదం కూడా ఉంటుంది. గర్భంలో అధిక స్థాయిలో కెఫీన్ చేరడం వల్ల.. శిశువులకు అటెన్షన్ డిజార్డర్స్, హైపర్ యాక్టివిటీ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని మరికొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. గర్భాశయంతోపాటు మావిలోని రక్త నాళాలు సంకోచించడానికి కెఫీన్ కారణ మవుతుందని పరిశోధకులు గుర్తించారు. ఫలితంగా, పిండానికి రక్త సరఫరా తగ్గించడంతోపాటు పెరుగుదలనూ నిరోధిస్తుందని హెచ్చరిస్తున్నారు. పిండంలో హార్మోన్లపైనా ప్రభావం చూపుతుందనీ, పుట్టిన తర్వాత పిల్లలు వేగంగా బరువు పెరిగే ప్రమాదం ఉందనీ అంటున్నారు. ఇక గర్భధారణ సమయంలో.. ప్రశాంతమైన నిద్ర అవసరం. కెఫీన్‌ను ఎక్కువగా తీసుకుంటే.. నిద్రకు ఆటంకం కలుగుతుంది. నిద్రలేమితో అలసట, ఒత్తిడితోపాటు ఇతర ఇబ్బందులూ కలిగే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. □

# మొక్కజొన్నతో ఎన్నో రుచులు

**మొక్కజొన్న పొత్తులను ఏదో అలా నిప్పుల మీద కాల్చుకునీ నీళ్లలో ఉడకబెట్టుకుని తింటే మన ప్రత్యేకత ఏముంటుంది చెప్పండి. మన సృజన నలుగురికీ అర్థం కావాలంటే..కనీవినీ ఎరగని మరెన్నో రకాలుగానూ వండి వార్చేయాలి. తిన్నవాళ్లను ఆశ్చర్యానందాల్లో ముంచేయాలి. మరెందుకాలస్యం.**

## పాయసం

**కావలసినవి** మొక్కజొన్నలు కప్పు నీళ్లు అర లీటరు, స్వీట్‌బర్న్ రెండు టేబుత్‌స్పూన్లు క్యారెట్, క్యాబేజీ తురుముమూడు టేబుల్ స్పూన్ చొప్పున, ఉప్పు సరిపోతుంది, వెనిగర్ టీస్పూన్, మిరియాలపొడిపూన్ చొప్పున, కార్న్ పంచ్ ఫ్లోర్ టీస్పూన్, ఇల్లిపాయ తరుగూ మూడు



**తయారీ** మెక్కజొన్న, గుజలను కూర్పవచ్చారా మిక్సీ పట్టాలి కడాయిలో నీళ్లు పోసి సందింది. మొక్కజొన్న చేను క్యాబేజీ తురుము చేసి పది నిమిషాలు ఉడికించాలి. ఇప్పుడు దపు మ్యాప్‌గా అవుతుంది. పేట్ల పోసిగా చేసి మిశ్రమాన్ని పోయాలి. ఉల్లిపారక తురుము జతచేసి బాగా కలపాలి తర్వాత ఎనిమోగా నాగేయడమ్వేరుగా ఉన్నప్పుడు ఏమీ తినాలనిపించదు కల లాబప్పుడు ఇది మహిగా ఉంటుంది. ఇరువు తగ్గాలనుకునేవాళ్ళ ఈ సూడక్కు తరచుగా తీసుకోవచ్చు.

## కార్న్ సూప్

**కావలసినవి** మొక్కజొన్నలు కప్పు నీళ్లు అర లీటరు, స్వీట్‌బర్న్ రెండు టేబుత్‌స్పూన్లు క్యారెట్, క్యాబేజీ తురుముమూడు టేబుల్ స్పూన్ చొప్పున, ఉప్పు సరిపోతుంది, వెనిగర్ టీస్పూన్, మిరియాలపొడిపూన్ చొప్పున, కార్న్ పంచ్ ఫ్లోర్ టీస్పూన్, ఉల్లిపాయ తరుగూ మూడు



**తయారీ** మెక్కజొన్న, గింజలను మిక్సీ పట్టాలి కడాయిలో నీళ్లు పోసి ఉడికొంచాలి. మొక్కజొన్న చేను క్యాబేజీ తురుము చేసి పది నిమిషాలు ఉడికించాలి. ఇప్పుడు మ్యాప్‌గా అవుతుంది. పేట్ల పోసిగా చేసి మిశ్రమాన్ని పోయాలి. ఉల్లి పారక తురుము జతచేసి బాగా కలపాలి తర్వాత ఎనిమోగా నాగేయడమ్వేరుగా ఉన్నప్పుడు ఏమీ తినాలనిపించదు కల లాబప్పుడు ఇది మహిగా ఉంటుంది. ఇరువు తగ్గాలనుకునే వాళ్ళ ఈ సూప్ తరచుగా తీసుకోవచ్చు.

## సమోసా



**కావలసినవి.** ఉడికించిన స్వీట్ కార్న్. రెండు కప్పులు, మైదా రెండు కప్పులు, ఉప్పు తగినంత, నూనెముంచడానికి సరిపడా, కారం, ధనియాలపొడి అరటీ స్పూన్ చొప్పున, జీలకర్రపొడి పావు టీ స్పూన్, చాట్‌మాసాల పొడి, గరంమసాల పొడి అర టీ స్పూన్ చొప్పున, కొత్తిమీర తురుము

**తయారీ**, వెడల్పు గిన్నెలో మైదాపిండి, తప్పు చేసి వీటితో గట్టి చపాతీ ముద్దల కలపాలి. దీంట్లో కాస్త వేసి నూనె వేసుకుంటే సమోసాలు కరకరలాడ తాయి. ఇప్పుడు చిన్నగా ఉండలు చేసుకుని మూతపెట్టి పది నిమిషాలు పక్కన పెట్టియాలి వెడల్పు గిన్నెలో మొక్కజొన్న గింజలు తర్వాత పైన చెప్పిన మసాలా పొడులన్నీ వేసుకుని బాగా కలపాలి మైదాపిండి ఉండలను చపాతీలా చేసుకుని పక్కన పెట్టుకోవాలి పాణీల మధ్యలో పిండివేస్తే అంటుకోకుండా ఇప్పుడు సమోసా మాల్టీల్లో వహతీ మిశ్రమం పెట్టి మధ్యలో కార్న్ మసాలా మిశ్రమంతో మరో గింజలు వేసుకోవాలి. దీనితో సమోసా చివర్లను అతికిస్తే విడిపోకుండా కషాయిలో నూనె పోసి బాగా వేడిచేసి సమోసాలు చేసి మధ్యస్తంగా ఉండేటటువంటి నాలుగైదు సమోసాలను గోధుమ రంగులోకి వచ్చే వరకు మంట వేసి తీయాలి చివరగా వేడి నూనెలో కొన్ని పచ్చిమిర్చిలను కూడా వేయించాలి. తీసుకంటే సమోసాలతో తిండే రుచిగా ఉంటాయి.

## అప్పాలు



**కావలసినవి.** మొక్కజొన్న గింజలురెండు కప్పులు, బెల్లంతురుము కప్పు, యాలకులపొడి, ఉప్పు, బేకింగ్ సోడా చిటికెడు చొప్పున నూనె వేయించడానికి సరిపడా.

**తయారీ:** మొక్కజొన్న గింజలు, బెల్లం తురుము, యాలకుల పొడిని మిక్సీజార్లో వేసి పేస్టులా చేసుకోవాలి. మిశ్రమం మరీ పలచగా ఉంటే కొంచెం బియ్యప్పిండి కలపాలి. ఇష్టమైతే ఎండు కొబ్బరి పొడి కూడా వేసుకోవచ్చు. ఇది వేస్తే రుచి కూడా పెరుగుతుంది అరచేతులకు నూనె రాసుకుని అప్పల్లా చేత్తోనే ఒత్తుకోవాలి. వీటిని పాలిథిన్ కవర్ మీద పక్కన పెట్టుకోవాలి. కడాయిలో నూనె పోసి వేడిచేసి ఇప్పుడు బంగారు రంగులోకి వచ్చేవరకూ మెంచాలి. మంట మరీ ఎక్కువ, తక్కువ కాకుండా మధ్యస్థంగా ఉంటే మాడిపోకుండా ఉంటాయి. పిండి మిశ్రమంలో కాస్త వెన్న కలిపితే మరించి మెత్తగా వస్తాయి. ఇలాగే ఎండిన మొక్కజొన్న గింజలతోనూ అప్పాలు చేసుకోవచ్చు.

## పులావ్




**కావలసినవి:** బాస్మతి బియ్యం గ్లాసు, స్వీట్‌బర్న్ కప్పు, నెయ్యి, నూనె టేబుల్‌స్పూన్ చొప్పున, జీలకర్రఅర టీ స్పూన్, బిర్యానీ ఆకులు రెండు యాలకులు మూడు, దాల్చిన చెక్క, చిన్నముక్క లవంగాలు ఆరు, మిరియాలు నాలుగు, సన్నగా కోసిన పచ్చిమిర్చి రెండు, పొడవుగా కోసిన ఉల్లి పాయ ఉప్పు సరిపడా, అల్లంవెల్లుల్లి పేస్టు టీ స్పూన్, చిన్నగా కోసిన క్యారెట్, బంగాళదుంప, టొమాటో ముక్కలు కప్పు, గరంమసాలా పావు టీ స్పూన్, టీ స్పూన్ నిమ్మరసం పావు టీ స్పూన్ **తయారీ** నానబెట్టాలి. ప్రెషర్‌కుక్కర్లో నూనె, నెయ్యి వేడిచేసి మసాలా దినుసులను ఒకదాని తర్వాత ఒకటి వేయాలి. తర్వాత ఉల్లిపాయ, పచ్చిమిర్చి ముక్కలు, అల్లం పేస్టు చేసి పచ్చిన పోయే వరకూ వేయించాలి. క్యారెట్, బంగలలాదుంప ముక్కలు, స్వీయాల్నీ, ఉప్పు వేసి మూత పెట్టి కాసేపు ఉడికించాలి. కడిగిన బియ్యం, గరం మసాలా వేసి బాగా పోసి కొద్దిగా కొత్తిమీర తురుము వేసి, అరచెక్క నిమ్మరసం కలపాలి. దీనివల్ల పులావ్ పొడి పొడిగా వస్తుంది. ఒక్క విజిల్ రాగానే స్టాఫ్ ఆఫ్ చేసి మూత తీస్తే పులావ్ అంతా పొడి పొడిగా ఉంటుంది.

□

## నిర్లక్ష్యపు భక్తిజీవితం వద్దు..

**'ఒకసారి వెలిగించబడి, పరలోక సంబంధమై వరమును రుచి చూచి, పరిశుద్ధాత్మలో పాలివారై!** దివ్యవాక్యమును రాబోవు యుగసంబంధమైన శక్తుల ప్రభావమును అనుభవించిన తరువాత తప్పిపోయినవారు, తమ విషయములో దేవుని కుమారుని మరల సిలువవేయుచు, బాహాటముగా ఆయనను అవమానపరచుచున్నారు గనుక మారుమనస్సు పొందునట్లు అట్టివారిని మరల నూతన పరచుట అసాధ్యము' (హెబ్రీ 6:4,5,6). దేవుడిని వెంబడించేవారికి ఇదొక హెచ్చరిక. ఒకసారి దేవుడిని విశ్వసించి, మారుమనసు పొంది, బాప్తిస్మం తీసుకున్న తర్వాత, మళ్లీ లోకంలో కలిసిపోతే, వారి నాశనం గొప్పది. కాబట్టి, దేవుడి వెంబడించడం అంటే అషామాషి వ్యవహారం కాదు. దేవుడిని విశ్వసించడం అంటే ఏవో కష్టాలు వచ్చిన ప్పుడు నమ్మడం, ఆ కష్టం తీరిన తర్వాత మళ్లీ లోకంలో జీవించడం సరైంది కాదు. దేవుడిని నమ్మడం అంటే ఆ నమ్మకం మరణం వరకు ఉండాలి. పరిస్థితులను బట్టి మారే విశ్వాసం అసలు విశ్వాసమే కాదు. దేవుడి ప్రేమ, ఆయన త్యాగాన్ని గ్రహించి, పూర్ణమనసుతో సేవించాలి. ఎందుకంటే దేవుడు మనల్ని గొర్రెల రక్తంతో కొనలేదు. తన స్వరక్తాన్ని ధారపోసి, కొన్నాడు. సిలువలో ఎంతో అవమా నాన్ని భరించాడు. ఉమ్మి వేయించుకున్నాడు. అపహాస్యాన్ని పొందాడు. దేహమంతా గాయాలతో, రక్తాన్ని కార్చి, మరణించాడు. ఇంత గొప్ప త్యాగాన్ని ప్రభువు మనకోసం చేస్తే, మనం మాత్రం మనకు ఇష్టమైన విధానంలో దేవుడిని సేవిస్తా మంటే ఆయన ఒప్పుకోడు. అంతే కాదు, దేవుడు మనకు తన పరలోక ధన్యత వరాన్ని రుచి చూపించాడు. ఈ అనుభవం గొప్పది. అందుకే ప్రభువు నన్ను వెంబడించేవాడు, తన సిలువను ఎత్తుకుని, ప్రతిరోజూ నన్ను వెంబడించాలని చెప్పాడు. సిలువ అంటేనే కష్టాలు, బాధలకు నిదర్శనం. కాబట్టి దేవుడు మనల్ని హెచ్చరిస్తున్నాడు, దేవుడిని నమ్మిన తర్వాత ఇష్టమైన భక్తిని కొనసాగిస్తామంటే దేవుడు దాన్ని అంగీకరించడు. ఒకసారి దేవుడిని విశ్వసించిన తర్వాత, పూర్తిగా దేవుడి చిత్తాను సారంగా జీవించాలి. ప్రతిదినం ఆయన ఇష్టాన్ని నెర వేరుస్తూ జీవించాలి. అప్పుడే మనం దేవుడిని రాజ్యానికి చేరుకుని, సదాకాలం ఆయనను సేవించే ధన్యత లభిస్తుంది. కాబట్టి భక్తివిషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా, శ్రద్ధతో, సంపూర్ణ విధేయతతో దేవుడిని సేవిద్దాం. దేవుడు అట్టి కృపను మనకు అనుగ్రహించునుగాక..



అంతర్వాణి

-పి.వాణిపుష్ప

## మూడ్ బాలేదా ?

**'ఏంటి మూడ్ బాలేదా?',** ఖఓంట్లో నలతగా ఏమైనా ఉందా?ఖ మనసు బాగోక కాస్త దిగాలుగా కనిపిస్తే... చాలామంది నుంచి ఈ ప్రశ్నలు ఎదురవుతాయి కదూ! , మనం వేసుకున్న దుస్తులు ఎదుటివారికి ఆ స్పష్టంగా ఇచ్చేస్తాయి మరి. నిజమే... మనసు బాగోలేకపోయినా, బాగా ఒత్తిడిలో ఉన్నా... వ్యక్తిగత శ్రద్ధని మర్చిపోతాం. కనిపించిన దుస్తులు వేసుకుంటాం. కొందరైతే చెవి కమ్మలు, బొట్టునీ పక్కన పెట్టే స్తారు. ఇక చిరునవ్వయితే అస్సలే కనిపించదు. ఇక గుర్తుపట్టక ఏం చేస్తారు? అందుకే అలాంటప్పుడు... చక్కగా తలస్నానం చేయండి. కొత్త దుస్తులు వేసుకోండి అందమైన హెయిర్ స్టైల్, ముఖాన్ని అలంకరించుకోవడంపై దృష్టి పెట్టండి. ఈ శ్రద్ధ మనల్ని మనం ప్రేమించుకోవడానికి చిహ్నం. ఇది మెదడులో హ్యాపీ హార్మోన్ విడుదలకు సాయపడుతుంది. అందమైన దుస్తులు, వాటి రంగులు మనసుని మళ్లించడమే కాదు, మనలో కొత్త ఆలోచన లకు కారణమవుతుంది. ఆత్మ విశ్వాసాన్ని పెంచుతాయి. అలా మనలో గూడు కట్టుకున్న నెగెటివిటీ బయటకు పోతుంది. కాబట్టి, ఈసారి మూడ్ బాలేదా... చక్కగా రెడీ అయిపోండి. □



## 'రాబిన్‌హుడ్' నుంచి కొత్త సాంగ్

హీరో నితిన్ హైలీ యాంటిసిపేటెడ్ హీస్ట్‌కామెడీ రాబిన్‌హుడ్, వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమా 28న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంలో నితిన్ సరసన శ్రీలీల కథానాయికగా నటించింది. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించారు. ఫస్ట్‌సింగిల్ సూపర్ హిట్ అయింది. ఈ చిత్రంలోని సెకండ్ సింగిల్ వేర్ ఎవర్ యు గో సాంగ్‌ని సూపర్ స్టార్ మహేష్ బాబు లాంచ్ చేశారు. దర్శకుడు వెంకీ కుడుముల ఈ పాట కోసం ఒక యూనిక్ కాన్సెప్ట్‌ను డిజైన్ చేశారు. బ్రాండ్‌ల క్రియేటివ్ మిక్స్, వాటి ఐకానిక్ ట్యాగ్‌లైన్‌ల ద్వారా నితిన్, శ్రీలీల పట్ల తనకున్న ప్రేమను వ్యక్తపరుస్తాడు. జివి ప్రకాష్ కుమార్ మెలోడీతో కూడిన ఎక్సయిటింగ్ ట్రాక్‌ను అందించారు. ఆర్కెస్ట్రేషన్ అద్భుతంగా అర్మాన్ మాలిక్ వోకల్స్ అందాన్ని మరింత పెంచింది. ఈ ప్రేమ పాటను రాయడంలో సవాలును స్వీకరించి, బ్రాండ్‌లను, వాటి ట్యాగ్‌లైన్‌లను చాలా తెలివిగా ప్రజెంట్ చేసిన కృష్ణకాంత్‌కు స్పెషల్ క్రెడిట్ దక్కుతుంది. నితిన్ పాటకు హై ఎనర్జీ తీసుకొచ్చారు. ఉబెర్‌కూల్ అవతార్‌లో రాక్ చేశారు. శ్రీలీల కట్టిపడేసింది. వారి కెమిస్ట్రీ స్టైలిష్ డ్యాన్స్ మూమెంట్స్‌తో ఆకట్టుకుంది. విజువల్స్, ఎనర్జిటిక్ సెట్స్ మెస్మరైజ్ చేశాయి. వాలెంటైన్స్ డే కి ఇది పెర్ఫెక్ట్ సాంగ్. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మించిన ఈ చిత్రంలో సాయి శ్రీరామ్ బ్యూటీఫుల్ సినిమాటోగ్రఫీని అందించారు. కోటి ఎడిటర్‌గా పనిచేస్తుండగా, రామ్ కుమార్ ఆర్ట్ డైరెక్టర్. తారాగణం: నితిన్, శ్రీలీల, రాజేంద్ర ప్రసాద్, వెన్నెల కిషోర్, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: వెంకీ కుడుముల, బ్యానర్: మైత్రీ మూవీ మేకర్స్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై రవిశంకర్, సిఇఒ: చెర్రీ, సంగీతం: జివి ప్రకాష్ కుమార్, డిఒపి: సాయి శ్రీరామ్, ఎడిటర్: కోటి, ఆర్ట్ డైరెక్టర్:రామ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: హరి తుమ్మల, లైన్ ప్రొడ్యూసర్: కిరణ్ బళ్లపల్లి, ఫైట్స్: రామ్‌లక్ష్మణ్, రవి వర్మ, విక్రమ్ మోర్. మార్కెటింగ్: ఫస్ట్ లుక్.



## 'నేనెక్కడున్నా' ట్రైలర్ లాంచ్

ప్రముఖ బాలీవుడ్ నటుడు, సీనియర్ హీరో మిథున్ చక్రవర్తి కుమారుడు మిమో చక్రవర్తి, ఎయిర్ టెల్ ఫేం సశా చెత్రి ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా నేనెక్కడున్నా. కేబీఆర్ సమర్పణలో మారుతి శ్యాం ప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ సినిమాతో మాధవ్ కోదాడ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఫిబ్రవరి 28న ఈ సినిమాను విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ ప్రజా నాయకుడు, మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ చేతుల మీదుగా నేనెక్కడున్నా ట్రైలర్ విడుదలైంది. ట్రైలర్ విడుదల అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ, "జర్నలిజం విలువలు, మహిళా సాధికారతపై తీసిన ఈ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలి. దర్శకుడు మాధవ్ కోదాడ, నిర్మాతలు కె.బి.ఆర్, మారుతి శ్యామ్ ప్రసాద్



రెడ్డికి నా శుభాకాంక్షలు" అని అన్నారు. నేనెక్కడున్నా సినిమాలో ఆనంద్ పాత్రలో మిమో చక్రవర్తి, ఝాన్సీగా సశా చెత్రి నటించారు. వాళ్లిద్దరూ జర్నలిస్ట్ రోల్స్ చేశారు. జీతం కోసం కాకుండా జనాల జీవితాల కోసం పాత్రికేయరంగాన్ని ఎంచుకున్న ఆనంద్, ఝాన్సీ చేసిన కొన్ని స్టింగ్ ఆపరేషన్స్ వల్ల అవినీతిపరుల భాగోతాలు బయట పడతాయి. ఆ తర్వాత ఏమైంది? ఎన్ని ప్రమాదాలు ఎదుర్కొన్నారు? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి. మురళీ శర్మ,మహేష్ మంజ్రేకర్, ప్రదీప్ రావత్, షాయాజీ షిండే, అభిమన్యు సింగ్, రాహుల్ దేవ్, బ్రహ్మానందం, తనికెళ్ళ భరణి, పోసాని కృష్ణమురళి, సీవీఎల్ నరసింహారావు, రవి కాలే, భానుచందర్, రమణ చల్కపల్లి, మిలింద్ గునాజి, మిహిర, ఉత్తర, అర్చన గౌతం తదితరులు నటించిన ఈ సినిమాకు డాన్స్: ప్రేమ్ రక్షిత్, లిరిక్స్: సుద్దాల అశోక్ తేజ, సంగీతం: శేఖర్ చంద్ర, ఫోటోగ్రఫీ: జయపాల్ నిమ్మల, ఎడిటింగ్: ఫిల్మీ గ్యాంగ్ స్టర్స్, బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్: రాజేష్ ఎస్.ఎస్, సమర్పణ: కె.బి.ఆర్, నిర్మాత: మారుతి శ్యాం ప్రసాద్ రెడ్డి.

## 'మ్యాజిక్' నుంచి ఫస్ట్ సాంగ్

ఒక వైపు భారీ సినిమాలను రూపొందిస్తూనే, మరోవైపు యువ ప్రతిభను ప్రోత్సహిస్తూ వైవిధ్య భరిత చిత్రాలను అందిస్తూ ఘన విజయాలను సొంతం చేసుకుంటోంది ప్రముఖ నిర్మాత సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్. ప్రస్తుతం జెర్సీ వంటి క్లాసిక్‌చిత్రాన్ని అందించిన గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో మ్యాజిక్ అనే సినిమాను సితార సంస్థ రూపొందిస్తోంది. ఈ మ్యూజికల్ డ్రామాలో పలువురు యువ నటీనటులు నటిస్తున్నారు. మ్యాజిక్ చిత్రానికి సంగీత సంచలనం అనిరుధ్ రవిచందర్ స్వరకర్తగా వ్యవహరిస్తున్నారు. ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ఈ చిత్రం నుంచి డోంట్ నో వై అనే మొదటి గీతాన్ని విడుదల చేశారు. ప్రేమికుల దినోత్సవం కానుకగా అనిరుధ్ పాట విడుదలై ఆకట్టుకోవడం కొన్ని సంవత్సరాలుగా సాంప్రదాయంగా మారిపోయింది. ఇప్పుడు ఆ సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ, డోంట్ నో వై పాటతో మరోసారి కట్టిపడేశారు అనిరుధ్. మ్యాజిక్ అనే చిత్ర టైటిల్‌కి తగ్గట్టుగానే తన మ్యూజిక్‌తో మ్యాజిక్ చేశారు అనిరుధ్. ఆ సంగీతానికి తగ్గట్టుగానే, ఆకట్టుకునే విజువల్స్‌తో డోంట్ నో వై మ్యూజిక్ వీడియోను ప్రేమ, భావోద్వేగాల మేళవింపుతో అద్భుతంగా మలిచారు. అనిరుధ్ రవిచందర్, ఐశ్వర్య సురేష్ కలిసి తెలుగు, తమిళ భాషల్లో ఈ గీతాన్ని ఆలపించారు. అనిరుధ్ తన సంగీతంతో మాత్రం కాకుండా, గాత్రంతోనూ పాటకు మరింత అందం తీసుకొచ్చారు. ఈ పాట ఒకసారి వినగానే మళ్లీ మళ్లీ వినాలి అనిపించేలా ఉంది. ఈ గీతానికి తెలుగులో కృష్ణకాంత్ సాహిత్యం అందించగా, తమిళంలో విఘ్నేష్ శివన్ సాహిత్యం అందించారు. వారి సాహిత్యం పాట విలువను మరింత పెంచింది.



తమ కళాశాల ఫెస్ట్ కోసం సొంతంగా ఒక పాటను స్వరపరచడానికి నలుగురు యువకులు చేసే ప్రయత్నం చుట్టూ ఈ కథ తిరుగుతుంది. వారి ప్రయాణం భావోద్వేగభరితంగా, స్ఫూర్తిదాయకంగా ఉంటుంది. ప్రతిభగల దర్శకుడు గౌతమ్ తిన్ననూరి ఈ మ్యాజిక్ చిత్రంతో ప్రేక్షకులకు ఓ సరికొత్త అనుభూతిని ఇవ్వబోతున్నారు. మ్యాజిక్ చిత్రం కోసం ప్రముఖ సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు.



మీనాక్షి చౌదరి నయా లుక్

## 'కాంత' ఫస్ట్ లుక్ అదుర్స్

స్టన్నింగ్ బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే అప్‌కమింగ్ మల్టీలింగ్వల్ ఫిల్మ్ కాంతలో తన మెస్మరైజింగ్ ప్రజెన్స్‌తో అలరించడానికి సిద్ధంగా ఉంది. ఇందులో ఆమె దుల్కర్ సల్మాన్ సరసన నటించింది. ప్రేమికుల దినోత్సవం కానుకగా చిత్ర నిర్మాతలు ఈ చిత్రం నుండి ఆమె ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో భాగ్యశ్రీ బోర్సే అద్భుతమైన సాంప్రదాయ గులాబీ రంగు చీరలో, క్లాసిక్ బ్యూటీగా కనిపించింది. ఆమె బంగారు ఆభరణాలతో అలంకరించుకోవడం రాయల్ ఎట్రాక్షన్‌ని యాడ్ చేసింది. మంత్రముగ్ధమైన చిరునవ్వుతో ఆకట్టుకుంది. ఈ ఫస్ట్ లుక్‌లో ఆమె ఒక క్లాసికల్ హీరోయిన్ ఎసెన్స్‌ని ప్రజెంట్ చేస్తోంది. దుల్కర్ సల్మాన్ వేఫేరర్ ఫిల్మ్స్, ప్రఖ్యాత సురేష్ ప్రొడక్షన్స్ సహకారంతో రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా నిర్మాణంలో సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వంలో కాంత రూపొందుతోంది. ఈ చిత్రంలో సముద్రఖని కీలక పాత్ర పోషిస్తున్నారు. 1950ల మద్రాస్ నేపథ్యంలో తెరకెక్కిన "కాంత" ఆ ఎరాలో మానవ సంబంధాలు, సామాజిక, సంక్లిష్టతలను ప్రజెంట్ చేస్తోంది. ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. కాంతా గొప్ప కథ, నటీనటులు, టెక్నికల్ టీంతో మస్ట్ వాచ్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని అందించబోతోంది.



తారాగణం: దుల్కర్ సల్మాన్, సముద్రఖని, భాగ్యశ్రీ బోర్సే, సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: సెల్వమణి సెల్వరాజ్, బ్యానర్లు: స్పిరిట్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, వేఫేరర్ ఫిల్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్, నిర్మాతలు: రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్గీస్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: సాయికృష్ణ గద్వాల్, లైన్ ప్రొడ్యూసర్: శ్రవణ్ పాలపర్తి, డిఒపి: డాని శాంచెజ్ లోపెజ్ ఆర్ట్ డైరెక్టర్: రామలింగం, రచయిత: తమిళ్ ప్రభ, సంగీతం జాను, ఎడిటర్: లెవెల్లిన్ ఆంథోనీ గోన్సాల్వేస్, కాస్ట్యూమ్ డిజైనింగ్: పూజిత తాడికొండ, సంజన శ్రీనివాస్, పీఆర్వో: వంశీ శేఖర్.

## 'మోగ్లీ 2025' షూటింగ్ ప్రారంభం

తన తొలి చిత్రం కలర్ ఫోటోతో జాతీయ అవార్డు గెలుచుకున్న యంగెస్ట్ డైరెక్టర్ సందీప్ రాజ్, తన అప్‌కమింగ్ ప్రాజెక్ట్ మోగ్లీ 2025తో మరో ఎమోషనల్ పవర్ ఫుల్ నెరేటివ్‌ని తెరపైకి తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నారు. తన తొలి చిత్రం బబుల్‌గమ్‌లో ఇంటెన్స్ యాక్షన్‌కు ప్రశంసలు అందుకున్న రోషన్ కనకాల తన వెర్సటాలిటీ ప్రజెంట్ చేసే పవర్ ఫుల్ పాత్రను పోషిస్తున్నాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ విజనరీ ప్రొడ్యూసర్ టిజి విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్న మోగ్లీ 2025 అద్భుతమైన ఫారెస్ట్ నేపథ్యంలో జరిగే సమకాలీన ప్రేమకథ. సాక్షిసాగర్ మడోల్కర్‌ను కథానాయికగా పరిచయం అవుతోంది. ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమవుతుంది. అదే విషయాన్ని ఆసక్తికరమైన గన్ మేకింగ్ వీడియో ద్వారా అనౌన్స్ చేశారు. అడవిలోని ప్రశాంతమైన డెప్త్స్‌లో దర్శకుడు సందీప్ రాజ్ ఒక టెంట్ లోపల కూర్చుని, జాగ్రత్తగా తుపాకీని సిద్ధం చేస్తున్నాడు. అన్నీ సరిగ్గా అమర్చిన తర్వాత, అతను దానిని సాక్షికి అప్పగిస్తాడు, ఆమె సంకల్పం స్పష్టంగా కనిపిస్తుంది. రోషన్‌అడుగుపెట్టి ఆమెతో కలిసి తమ లక్ష్యాన్ని గురి చేసుకునేందుకు ప్రయత్నిస్తుండగా సీన్ మారుతుంది. వారు కలిసి చేతులను స్థిరంగా ఉంచుకుంటూ, కాల్పులు జరుపుతారు. షాట్ మోగుతుండగా, స్క్రీన్‌లో అందరికీ హ్యాపీ వాలెంటైన్స్ డే శుభాకాంక్షలు అని రావడం చాలా ఇంట్రస్టింగ్‌గా వుంది. వీడియో ఎనర్జీతో ప్రారంభమవుతుంది, థ్రిల్లింగ్ ఎడ్వంచర్ ఫీలింగ్, లోతైన ప్రేమ అంతర్లీన భావనతో టోన్‌ని సెట్ చేస్తుంది. తుపాకీ తయారీ క్రమం సినిమా విస్తృత కథాంశంతో ముడిపడి ఉన్న లేయర్‌ని యాడ్ చేసింది. నిర్మాత విశ్వ ప్రసాద్, దర్శకుడు సందీప్ రాజ్ ఈ వీడియోకు ఫ్రెష్, డైనమిక్ ఎనర్జీ జోడించారు, ఉత్తేజకరమైన, మోడరన్ సినిమా అనుభవాన్ని హామీ ఇస్తున్నారు. రోషన్ ఆకట్టుకునే ప్రజెన్స్ కట్టిపడేసింది. కాలభైరవ ఉత్తేజకరమైన నేపథ్య సంగీతం విజువల్స్ ఇంటన్సిటీని పెంచుతుంది. స్క్రిప్ట్ రాయడానికి ఎనిమిది నెలలు, ప్రీప్రొడక్షన్ దశకు ఏడునెలలు పట్టిందని మేకర్స్ షేర్‌చేశారు. వారు ఆరుగురు వినూత్న సాంకేతిక నిపుణులను కూడా పరిచయం చేశారు. ఈ చిత్రానికి రామ మారుతి ఎం. సినిమాటోగ్రఫీ, కాలభైరవ, సంగీతం, కోదాటి పవన్ కళ్యాణ్ ఎడిటింగ్, కిరణ్ మామిడి ఆర్ట్ డిపార్ట్‌మెంట్‌ను పర్యవేక్షిస్తున్నారు. నటరాజ్ మాదిగొండ యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ చేస్తున్నారు. రామ మారుతి ఎం.రాధాకృష్ణ రెడ్డి సహ రచయితలుగా ఉన్నారు.



## 'కోర్టు' ఫస్ట్ సింగిల్ రిలీజ్

నేచురల్ స్టార్ నాని వాల్ పోస్టర్ సినిమా సమర్పించిన కోర్ట్ స్టేట్ వర్సెస్ ఎ నోబడీ నుంచి విడుదలైన ఫస్ట్ సింగిల్ ప్రేమలో ఫస్ట్ లవ్ ఫీలింగ్స్‌ని అద్భుతంగా ప్రజెంట్ చేసింది. రామ్ జగదీష్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. దీప్తి గంటా సహ నిర్మాతగా వ్యవహరించారు. ఈ చిత్రంలో ప్రియదర్శి నటించారు. విజయ్ బుల్గానిన్ హార్ట్ ఫుల్ మ్యూజిక్ అందించారు. వాలెంటైన్స్ డే సందర్భంగా విడుదలైన ప్రేమలో పాట హర్ష్ రోషన్, శ్రీదేవిల సున్నితమైన ప్రేమకథను వివరించే రొమాంటిక్ మెలోడీ. మంత్రముగ్ధులను చేసే సంగీతంతో తడిసిన ఈ ట్రాక్, క్లాసికల్ నోట్స్‌ను చక్కగా బ్లెండ్ చేసింది. కథానాయకుడు ఒక లోతైన భావోద్వేగాన్ని వ్యక్తపరుస్తాడు. మీరు ప్రేమించే అమ్మాయిని సముద్రాన్ని కలిసి చూసినప్పుడు, ఆ అనుభూతి మరే ఇతర అనుభూతికి భిన్నంగా ఉంటుంది. ఈ క్షణం మొత్తం పాటకు టోన్‌ని సెట్ చేస్తుంది. పూర్ణాచారి రాసిన ఈ సాహిత్యం శాస్త్రీయ, ఆధునిక అంశాలను సజావుగా మిళితం చేస్తుంది, పియానో, గిటార్ సంపూర్ణంగా కలిసిపోయాయి. అనురాగ్ కులకర్ణి, సమీరా భరద్వాజ్ వారి ఎట్రాక్టివ్ వోకల్స్‌తో పాటకు ప్రాణం పోశారు. హర్ష్ రోషన్ శ్రీదేవి ఇద్దరూ అద్భుతమైన ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీని పంచుకున్నారు, ఈ ట్రాక్ ఖచ్చితంగా మ్యూజిక్ చార్టులలో అగ్రస్థానంలో నిలిచే హిట్‌గా నిలి చింది. శివాజీ, సాయి కుమార్, రోహిణి, హర్షవర్ధన్, శుభలేఖ సుధాకర్, రాజశేఖర్ అనింగి, సురభి ప్రభావతి, విశిక, వడ్లమణి శ్రీనివాస్ ఇతర ప్రముఖ తారాగణం. ఈ చిత్రానికి దినేష్ పురుషోత్తమన్ తన అద్భుతమైన సినిమాటోగ్రఫీ అందించారు. విఠల్ కోసనం ఆర్ట్ డైరెక్టర్, కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటింగ్‌ను నిర్వహిస్తున్నారు. ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లేను కార్తికేయ శ్రీనివాస్, వంశీధర్ సిరిగిరి రాశారు. ఈ చిత్రం మార్చి 14న హోలీ పండుగ సందర్భంగా విడుదల కానుంది. తారాగణం: ప్రియదర్శి, శివాజీ, సాయి కుమార్, రోహిణి, హర్షవర్ధన్, హర్ష్ రోషన్, శ్రీదేవి, శుభలేఖ సుధాకర్, రాజశేఖర్ అనింగి, సురభి ప్రభావతి, విషిక, వడ్లమానిశ్రీనివాస్, సాంకేతిక సిబ్బంది: సమర్పణ: నాని, నిర్మాత: ప్రశాంతి తిపిర్నేని, సహ నిర్మాత: దీప్తి గంటా, బ్యానర్: వాల్ పోస్టర్ సినిమా, కథ, దర్శకత్వం: రామ్ జగదీష్, డీవోపీ: దినేష్ పురుషోత్తమన్, సంగీతం: విజయ్ బుల్గానిన్, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్ ఆర్.



## 'తెలుసు కదా' స్పెషల్ పోస్టర్ లాంచ్

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ ప్రస్తుతం న్యూ జనరేషన్ లవ్ స్టోరీ తెలుసు కదాలో నటిస్తున్నారు. ప్రముఖ స్టైలిస్ట్ నీరజా కోన దర్శకురాలిగా పరిచయం అవుతోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, టిజి కృతి ప్రసాద్ ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో సిద్ధు జొన్నలగడ్డకు జోడీగా రాశి ఖన్నా, శ్రీనిధి శెట్టి కథానాయికలుగా నటిస్తున్నారు. వాలెంటైన్స్ డే సందర్భంగా, మేకర్స్ ఒక సరికొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. రాశి ఖన్నా సిద్ధు బుగ్గపై ముద్దు పెడుతూ చిరునవ్వులో కనిపిస్తుండగా, శ్రీనిధి శెట్టి అతనిముందు నిలబడి ఉండటం ఒక పర్ఫెక్ట్ వాలెంటైన్స్ డే పోస్టర్‌ని ప్రజెంట్ చేస్తోంది. ఈ పోస్టర్ చాలా బ్యూటీఫుల్‌గా ఉంది. కథలోని ఈ మూడు పాత్రల మధ్య బాండింగ్ గురించి ఆసక్తిని కలిగిస్తుంది. ఈ చిత్రంలో వైవా హర్ష కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. జ్ఞానశేఖర్ బాబా సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, థమన్ ఎస్ సంగీతం అందిస్తున్నారు. జాతీయఅవార్డు గెలుచుకున్న నవీన్ నూలి ఎడిటింగ్, ప్రొడక్షన్ డిజైనర్‌గా అవినాష్ కొల్లా పని చేస్తున్నారు. శీతల్ శర్మ కాస్ట్యూమ్ డిజైన్‌ను నిర్వహిస్తున్నారు. తెలుసు కదా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. తారాగణం: సిద్ధు జొన్నలగడ్డ, రాశి ఖన్నా, శ్రీనిధి శెట్టి, వైవా హర్షచన, దర్శకత్వం: నీరజ కోన, నిర్మాతలు: టీజీ విశ్వ ప్రసాద్, టీజీ కృతి ప్రసాద్, బ్యానర్: పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, సంగీతం: థమన్ ఎస్, డీవోపీ: జ్ఞాన శేఖర్ బాబా, ఎడిటర్: నవీన్ నూలి, సహ నిర్మాత: వివేక్ కూచిభొట్ల, ప్రొడక్షన్ డిజైనర్: అవినాష్ కొల్లా, కాస్ట్యూమ్ డిజైనర్: శీతల్ శర్మ.



## 'ఓ భామ అయ్యో రామ' పోస్టర్

యువ కథా నాయకుడు సుహాస్ తన విభిన్నమైన స్టోరీ సెలక్షన్‌తో ప్రేక్షకులను మెప్పిస్తూ, మరో అందమైన ప్రేమ కథా చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నాడు. 'ఓ భామ అయ్యో రామ' అనే ఈ ప్రేమకథలో మలయాళ నటి మాళవిక మనోజ్ (జో ఫేమ్) కథానాయికగా పరిచయమవుతోంది. ఈ సినిమాను రామ్ గోధల తన తొలి ప్రయత్నంగా దర్శకత్వం చేస్తున్నారు, హరీష్ నల్ల నిర్మాణ బాధ్యతలు చేపట్టారు. ఈ చిత్రాన్ని రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా విడుదల చేయనుంది. వాలెంటైన్స్ డే సందర్భంగా మేకర్స్ ఓ అద్భుతమైన పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో సుహాస్, మాళవిక మనోజ్‌ల రొమాన్స్‌ను చూపిస్తూ, ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచారు. ఈ జంట అందించే ప్రేమకథ భావోద్వేగాలను రేకెత్తించేలా ఉండబోతోందని అర్థమవుతోంది. అంతేకాకుండా, కథలో మరిన్ని అంశాలను అందించేందుకు సీనియర్ నటి అనితా హసనందిని మరియు ప్రముఖ నటుడు అలి కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి అత్యుత్తమ సాంకేతిక బృందం పనిచేస్తోంది - మనికందన్ సినిమాటోగ్రఫీ చేయగా, రధన్ సంగీతాన్ని అందిస్తున్నారు. భవిన్ షా ఎడిటింగ్ బాధ్యతలు చేపట్టగా, బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైన్‌ను సమకూరుస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ చిత్రం 2025లో ప్రేక్షకుల ముందుకు రానుంది. నటీనటులు: సుహాస్, మాళవిక మనోజ్, అనితా హసనందిని, అలి, బబ్లూ పృథ్వీ రాజ్, రవీందర్ విజయ్, మొయిన్, సాంకేతిక నిపుణులు: రచయిత-దర్శకుడు: రామ్ గోధల, నిర్మాత: హరీష్ నల్ల, బ్యానర్: వి ఆర్ట్స్, సంగీతం: రధన్, సినిమాటోగ్రఫీ: మనికందన్ ఎస్, ఎడిటింగ్: భవిన్ షా, ప్రొడక్షన్ డిజైన్: బ్రహ్మ కడలి, కాస్ట్యూమ్స్: అశ్వంత్ అండ్ ప్రతిభ, పిఆర్ఒ: ఏలూరు శ్రీను మధురి మధు, మార్కెటింగ్: హాష్‌ట్యాగ్ మీడియా.



16-02pg10exHMNWJQE.qxd:16-02pg10exHMNWJQE.qxd 1/1/02 6:53 AM Page 1



# చెస్ గ్రాండ్ స్లామ్‌లో.. వరల్డ్ ఛాంపియన్ గుకేశ్ ఓటమి




**న్యూఢిల్లీ:** జర్మనీలోని జరుగుతున్న ఫ్రీస్టయిల్ చెస్ గ్రాండ్ స్లామ్‌లో ప్రపంచ చెస్ ఛాంపియన్ డీ గుకేశ్ ఓటమి చెందాడు. ఇరానియన్-ఫ్రెంచ్ గ్రాండ్ మాస్టర్ అలిరేజా ఫిరౌజాతో జరిగిన మ్యాచ్‌లో పరాజయం పాలైన గుకేశ్ ఆ టోర్నీలో చిట్ట చివరి స్థానంలో నిలిచాడు. హాంబర్గ్‌లోని విసెనౌస్ రిసార్టులో జరుగుతున్న టోర్నీలో అతను ఒక్క గెలుపు కూడా లేకుండా ముగించేశాడు. తొలి రోజు మ్యాచ్‌ను డ్రాగా ముగించినా, ఆ తర్వాత అతను కోలుకోలేకపోయాడు.

లోకల్ ఫెవరేట్ ప్లేయర్ విన్సెంట్ కీమర్ తొలి ఎడిషన్ ట్రోఫీని గెలుచుకున్నాడు. అయితే ఫిడే మాత్రం ఫ్రీస్టయిల్ చెస్ టోర్నీకి గుర్తింపు ఇవ్వలేదు.

# జింబాబ్వే విజయం

## తొలి వన్డేలో 49 పరుగుల తేడాతో ఓడిన ఐర్లాండ్

**న్యూఢిల్లీ:** ఐర్లాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌ను జింబాబ్వే విజయంతో ఆరంభించింది. ఏకైక టెస్టులో ఐర్లాండ్ చేతిలో పరాజయం పాలైన జింబాబ్వే తొలి వన్డేలో దానికి బదులు తీర్చుకుంది. హరారే వేదికగా శనివారం జరిగిన తొలి వన్డేలో జింబాబ్వే 49 పరుగుల తేడాతో ఐర్లాండ్‌ను ఓడించింది. మొదట జింబాబ్వే నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 299 పరుగులు చేసింది. ఓపెనర్ బ్రియాన్ బెనెట్ (163 బంతుల్లో 169; 20 ఫోర్లు, 3 సిక్సు) భారీ సెంచరీతో కదంతొక్కాడు.

ఓపెనర్‌గా బరిలోకి దిగిన బెనెట్ చివరి ఓవర్ వరకు క్రీజులో నిలిచి జట్టుకు భారీ స్కోరు సాధించి పెట్టాడు. కెప్టెన్ క్రెయిగ్ ఇర్విన్ (61 బంతుల్లో 66; 3 ఫోర్లు, 4 సిక్సు) బెనెట్‌కు చక్కటి సహకారం అందించాడు. వీరిద్దరు ఐర్లాండ్ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ పరుగులు రాబట్టారు. ఐర్లాండ్ బౌలర్లలో మార్క్ అడైర్ రెండు వికెట్లు పడగొట్టాడు. అనంతరం లక్ష్యఛేదనలో ఐర్లాండ్ 46 ఓవర్లలో 250 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ స్టిర్లింగ్ (32), క్యాంపెర్ (44), టెక్టర్ (39), టకర్ (31), డాక్రెల్ (34), మెక్‌బ్రైన్ (32) తలా కొన్ని పరుగులు చేశారు. జింబాబ్వే బౌలర్లలో ముజర్బానీ నాలుగు వికెట్లు, ఎన్‌గరవా మూడు వికెట్లు పడగొట్టారు. బెనెట్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. ఇరు జట్ల మధ్య ఆదివారం రెండో వన్డే జరగనుంది.




# ట్రై సిరీస్‌లో సొంతగడ్డపై పాక్‌కు పరాభవం

## 5 వికెట్ల తేడాతో న్యూజిలాండ్ గెలుపు

**న్యూఢిల్లీ:** చాంపియన్స్ ట్రోఫీ-2025 టోర్నమెంట్ కంటే ముందు పాకిస్తాన్ జట్టుకు ఊహించని ఎదురు దెబ్బ తగిలింది. పాకిస్తాన్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో న్యూజిలాండ్ దుమ్ము లేపింది. స్వదేశంలో జరిగిన వన్డే ట్రై సిరీస్‌లో పాకిస్తాన్ దారుణంగా ఓడిపోయింది. ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ జట్టుపై ఏకంగా 5 వికెట్ల తేడాతో న్యూజిలాండ్ గ్రాండ్ విక్టరీ కొట్టింది. దీంతో వారి సొంత గడ్డపై న్యూజిలాండ్ ట్రై సిరీస్ గెలిచి పాకిస్థాన్‌కు డేంజర్ బెల్స్ పంపింది. ఈ ఫైనల్ మ్యాచ్‌లో డేవాన్ కాన్వే మిచెల్, కేన్ మామ, లాతమ్ అందరూ సమిష్టిగా రాణించడంతో పాకిస్తాన్‌ను చిత్తు చేసింది. రచిన్ రవీంద్రా లాంటి ఆల్ రౌండర్ లేకపోయినా ఇక అటు స్వదేశంలో ఛాంపియన్స్ ట్రోఫీ కంటే ముందు వన్డే ట్రై సిరీస్ ఓడిపోయిన పాకిస్తాన్ మరింత ప్రెషర్ లోకి వెళ్ళింది. సౌత్ ఆఫ్రికా, పాకిస్తాన్ అలాగే న్యూజిలాండ్ మధ్య ట్రై సిరీస్ ఇటీవల ప్రారంభమైంది. అయితే ఇందులో సౌత్ ఆఫ్రికా ఎలిమినేట్ కాగా, పాకిస్తాన్ అలాగే న్యూజిలాండ్ ఫైనల్ కు చేరాయి. ఈ ఫైనల్ మ్యాచ్ ఇవాళ మధ్యాహ్నం ప్రారంభమైంది. కరాచీలోని నేషనల్ స్టేడియంలో ఈ ఫైనల్ మ్యాచ్ జరిగింది.




ఇక ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ అత్యల్ప స్కోరు చేయగలిగింది. 49.3 ఓవర్లు ఆడిన పాకిస్తాన్ టీమ్ 242 పరుగులు చేసి ఆల్ అవుట్ అయింది. పాక్ బ్యాటర్లలో ఆ జట్టు కెప్టెన్ మహమ్మద్ రిజ్వాన్, సల్మాన్ అఘ, తాహిర్ మినహా ఏ బ్యాట్స్‌మెన్ కూడా పెద్దగా రాణించలేదు. టాప్ ఆర్డర్ దారుణంగా విఫలమైంది. పాకిస్తాన్ డేంజర్ ఆటగాడు బాబర్ అజాం ఈ వన్డే ట్రై సిరీస్ లో అత్యంత దారుణమైన ప్రదర్శన కనబరిచాడు. ఈ మ్యాచ్‌లో అయినా రాణిస్తాడు అనుకున్న బాబర్ అజాం 29 పరుగులకే అవుట్ అయ్యాడు. రిజ్వాన్ 46 పరుగులు చేయగా, సల్మాన్ 45 పరుగులు చేసి రాణించాడు. అటు తాహిర్ 38 పరుగులు చేసి పర్వాలేదనిపించాడు. ఈ తరుణంలోనే 242 పరుగులు మాత్రమే చేసింది పాకిస్తాన్. న్యూజిలాండ్ బౌలర్లలో విలియం 4 వికెట్లు పడగొట్టి పాక్‌కు చుక్కలు చూపించాడు. అలాగే బ్రేస్ వెల్, మిచెల్ శాంట్నర్ తలో 2 వికెట్లు తీశారు. ఇక ఆ లక్ష్యాన్ని చేదించే క్రమంలో న్యూజిలాండ్ జట్టు ఆచితూచి ఆడింది. పాకిస్తాన్ ఇచ్చిన టార్గెట్‌ను 45.2 ఓవర్లలో ఫినిష్ చేసింది. కేవలం 5 వికెట్లు నష్టపోయిన న్యూజిలాండ్ జట్టు 243 పరుగులు చేసి 5 వికెట్ల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది. దీంతో వన్డే ట్రై సిరీస్ గెలుచుకుంది న్యూజిలాండ్. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టోర్నమెంట్ కంటే ముందు ఈ సిరీస్ గెలుచుకొని. అన్ని జట్లకు డేంజర్ బెల్స్ పంపింది కివీస్. ఛాంపియన్స్ ట్రోఫీ-2025 టోర్నమెంట్ కు ఆతిథ్యం ఇవ్వనున్న పాకిస్తాన్ సొంత గడ్డపై ఈ ట్రై సిరీస్ ఓడిపోవడం చాలా బాధాకరం.



# గ్రేటెస్ట్ ఆల్‌రౌండర్లు

## బ్యాట్, బాల్‌తో ఫైరింగ్

### జాబితాలో ఇద్దరు భారత్ క్రికెటర్లు

**న్యూఢిల్లీ:** ఏ క్రికెట్ జట్టుకైనా చురకత్తుల్లాంటి ఆల్ రౌండర్లే ప్రధాన బలం. టీమ్ అవసరాల మేరకు అటు బంతి, ఇటు బ్యాటుతో ఫైరింగ్ చేసి రాణించగలరు. టెస్టులు, వన్డేలు, టీ20లు ఏ ఫార్మాట్‌లో అయినా ఆల్‌రౌండర్‌లు చాలా కీలకం. కొందరు బ్యాటర్‌గా మొదలై బౌలింగ్ స్కిల్స్ మెరుగుపరచుకుంటారు. ఇంకొందరు బౌలర్‌గా వచ్చి బ్యాటింగ్ అందిపుచ్చుకుంటారు. అయితే చరిత్రలో 2విభాగాల్లో సమానంగా రాణించిన క్రికెటర్లు అరుదుగాఉన్నారు. అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలో కేవలం ఆరుగురు ఆల్ రౌండర్లు మాత్రమే 6000కుపైగా పరుగులుచేసి 600వికెట్లకు పైగా తీయగలిగారు. ఈ జాబితాలో భారత ఆటగాళ్లు ఇద్దరికి చోటు దక్కటం విశేషం. బంగ్లాదేశ్‌కు చెందిన క్రికెటర్ షకీబ్ అల్ హసన్ ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు. అతడు 14,730 పరుగులు చేశాడు. బంగ్లా తరఫున అత్యధిక పరుగులు చేసిన మూడో ఆటగాడు. అలానే 712 వికెట్లు పడగొట్టాడు. బంగ్లాదేశ్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. షకీబ్ తనకెరీర్‌లో 14 సెంచరీలు చేయగా, 25 సార్లు ఐదు వికెట్ల పెర్ఫామెన్స్ చేశాడు. తర్వాత స్థానంలో టీమిండియా ఆల్‌రౌండర్లలో టాప్ కపిల్ దేవ్‌దే కావడం విశేషం. 1983లో టీమిండియాకి వరల్డ్ కప్ అందించిన కెప్టెన్. కపిల్ తన కెరీర్‌లో 9,031 పరుగులు చేశాడు. ఇందులో 9 సెంచరీలు ఉన్నాయి. బౌలర్‌గా 687 వికెట్లు తీశాడు. 25 సార్లు ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. ఇక షాన్ పొలాక్ దక్షిణాఫ్రికా అత్యుత్తమ ఆల్ రౌండర్లలో ఒకడు. దక్షిణాఫ్రికా తరఫున అత్యధిక వికెట్లు తీసిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. పొలాక్ మొత్తంగా 829 వికెట్లు తీశాడు. ఇందులో 21 ఐదు వికెట్ల ప్రదర్శనలు ఉన్నాయి. పొలాక్ బౌలింగ్‌తో పాటు నమ్మకమైన లోయర్ ఆర్డర్ బ్యాట్స్‌మన్. అతడి కెరీర్‌లో 7,386 పరుగులు చేశాడు. ఇందులో 3 సెంచరీలు ఉన్నాయి. తర్వాత స్థానంలో డేనియల్ వెట్టోరి న్యూజిలాండ్ గొప్ప స్పిన్నర్లలో ఒకడు. కెరీర్‌లో 705 వికెట్‌లు తీశాడు. 22 సార్లు ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. న్యూజిలాండ్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్. స్పెషలిస్ట్ బౌలర్‌గా అయినా సరే కెరీర్‌లో 6,989 పరుగులు చేశాడు. అందులో 6 సెంచరీలు ఉన్నాయి. కాగా రవీంద్ర జడేజా టీమ్‌ఇండియా టాప్ ఆల్‌రౌండర్‌లలో ఒకడు. అతడు 17 సార్లు ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. ఏకంగా 603 వికెట్లు పడగొట్టాడు. 4 సెంచరీలతో సహా 6,664 పరుగులు చేశాడు. ప్రస్తుత తరంలో కూడా అత్యుత్తమ ఆల్ రౌండర్‌గా కొనసాగుతున్నాడు. చివరిగా పాకిస్థాన్ తరఫుర వసీం అక్రమ్ బంతి, బ్యాటుతో రాణించాడు. కెరీర్‌లో 916వికెట్లు పడగొట్టాడు. 31 సార్లు ఐదు వికెట్లు తీశాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన పాకిస్థాన్ బౌలర్‌గా నిలిచాడు. 3 సెంచరీలతో 6,615 పరుగులు చేశాడు.

# ముగిసిన జాతీయ క్రీడలు

## ఓవరాల్ ఛాంపియన్‌గా ఎస్‌ఎస్‌సిబి

### 18వ స్థానంలో ఎపి, 26లో తెలంగాణ

**ఢిల్లీ:** ఉత్తరాఖండ్లో అలరించిన జాతీయ క్రీడలు అట్టహాసంగా ముగిశాయి. తదుపరి మేఘాల య జాతీయ క్రీడల ఆతిథ్యానికి సిద్ధం కానుంది. 2027లో అక్కడ 39వ నేషనల్ గేమ్స్ జరుగనున్నాయి. మేఘాలయ ముఖ్యమంత్రి కొంగ్కల్ సంగ్మా క్రీడాజ్యోతి అందుకోవడంతో దీనికి సంబంధించిన లాంఛన ప్రకియ కూడా ముగిసింది. ఉత్తరాఖండ్‌లో 18 రోజుల పాటు విజయవంతంగా నిర్వహించిన ఈ 38వ జాతీయ క్రీడలు-25లో 121 పతకాలతో సర్వీసెస్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డ్ (ఎస్‌ఎస్‌సిబి) ఓవరాల్ చాంపియన్‌షిప్ గెలుచుకుంది. ఇందులో 68 స్వర్ణాలు, 26 రజతాలు మరియు 27 కాంస్య పతకాలు ఉన్నాయి. గత ఆరు జాతీయ క్రీడల్లో ఎస్‌ఎస్‌సిబి అగ్రస్థానాన్ని గెలుచుకోవడం ఇది ఐదవసారి. సర్వీసెస్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డ్ అనేది భారత సాయుధ దళాలచే నిర్వహించబడే ఒక స్పోర్ట్స్ బోర్డు. ఇది 1919లో ఆర్మీ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డ్‌గా ఏర్పడి, తరువాత సర్వీసెస్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డ్‌గా పేరు మార్చబడింది. ఈ బోర్డు నేషనల్ గేమ్స్ ఆఫ్ ఇండియా, డ్యూరాండ్ కప్ మరియు బహుళ ప్రాంతీయ క్రీడా కార్యక్రమాలలో సర్వీసెస్‌గా ప్రాతినిధ్యం వహిస్తోంది. కాగా ఈ 38 జాతీయ క్రీడల్లో మహారాష్ట్ర అత్యధికంగా 198 పతకాలు గెలిచినప్పటికీ పసిడి వేట (54 స్వర్ణాలు)లో వెనుకబడిపోవడంతో రెండోస్థానంలో నిలిచింది. 71 రజతాలు, 73 కాంస్యాలు మరాఠా క్రీడాకారులు చేజిక్కించుకున్నారు. ఇక హరియాణా 153 పతకాలు (48 స్వర్ణం, 47 రజతాలు, 58 కాంస్యాలు)తో మూడో స్థానంలో నిలువగా, ఆతిథ్య ఉత్తరాఖండ్ 103 పతకాలు (24 స్వర్ణాలు, 35 రజతాలు, 44 కాంస్యాలు) సాధించి ఏడో స్థానంలో నిలిచింది. అలాగే ఆంధ్రప్రదేశ్ 14 పతకాలుతో ( 7 స్వర్ణం, 1 రజతం, 6 కాంస్యం) 18వ స్థానంలోను, తెలంగాణ 18 పతకాలతో ( 3 స్వర్ణం, 3 రజతం, 12 కాంస్యం) 26వ స్థానంలో నిలిచాయి. చివరిగా 31 స్థానంలో 2 పతకాలు ( 1 రజతం, 1 కాంస్యం)తో పుదుచ్చేరి, నాగాలాండ్ 2 పతకాలు ( 2 కాంస్యం)తో 32వ స్థానం, సిక్కిం 2 పతకాలు (2 కాంస్యాలు)తో 33వ స్థానంలో నిలిచాయి.




# టన్నుల కొద్ది ఆర్‌బిఐ పసిడి కొనుగోళ్లు


**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** 2024లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 73 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. దీంతో బంగారం కొనుగోలులో ప్రపంచవ్యాప్తంగా మూడవ అతిపెద్ద సంస్థగా నిలిచింది. కరెన్సీ అస్థిరతతో పాటు రీవాల్యుయేషన్ నష్టాన్ని తగ్గించే ఉద్దేశంతో నిల్వలను వైవిధ్య పరచడానికి ఆర్‌బీఐ బంగారాన్ని కొనుగోలు చేస్తోంది. జనవరి 31 నాటికి భారతదేశ విదేశీ మారక నిల్వలు 630.6 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అందులో బంగారం భాగం దాదాపు 70.89బిలియన్ల డాలర్లున్నాయి. ఈ విలువ క్రమంగా పెరుగుతుంది. డిసెంబర్ 2024 చివరి నాటికి ఆర్‌బీఐ వద్ద బంగారం నిల్వ 876.18 టన్నులుగా ఉంది. కేంద్ర బ్యాంకులు సాధారణంగా ప్రపంచ బులియన్ బ్యాంకులు, వాణిజ్య బ్యాంకులు, ఇతర కేంద్ర బ్యాంకులు అలాగే బులియన్‌డీలర్ల నుంచి బంగారాన్ని కొనుగోలు చేస్తాయి.



ఆర్‌బీఐ 2009లో అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి 200 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. అప్పటినుంచి కొనుగోళ్లు చిన్న విడతలుగా జరిగాయి. ఆ తర్వాత 2024లో కొనుగోలు చేసిన బంగారమే రెండో స్థానంలో ఉంది. కేంద్ర బ్యాంకులు సాధారణంగా బంగారాన్ని వాణిజ్య, బులియన్ బ్యాంకులు, డీలర్లు, ఓపెన్ మార్కెట్ అలాగే రిఫైనర్లకు విక్రయిస్తాయి. అనేక బ్యాంకులు బంగారాన్ని విక్రయిస్తున్నప్పటికీ అవి నికర కొనుగోలుదారులుగా ఉన్నాయి. అయితే ఆర్‌బీఐ చాలా ఏళ్ల నుంచి బంగారాన్ని విక్రయించలేదు. 1991లో విదేశీ మారక ద్రవ్య సంక్షోభం సమయంలో, ఆర్‌బీఐ తన బంగారం నిల్వల్లో కొంత భాగాన్ని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్‌కు 405 మిలియన్ల డాలర్ల రుణం పొందడానికి తాకట్టు పెట్టింది. అదే సంవత్సరంలో రుణాన్ని తిరిగి చెల్లించినప్పటికీ, ఆర్‌బీఐ బంగారాన్ని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ ఖజానాల్లోనే ఉంచింది. ప్రపంచంలో బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ అతిపెద్ద బంగారు ఖజానా ల్లో ఒకటి కలిగి ఉంది. ఇక్కడే అనేక కేంద్ర బ్యాంకులు బంగారాన్ని నిల్వ చేస్తాయి. యుఎస్ ఫెడరల్ రిజర్వ్ కూడా పెద్ద ఖజానాలను కలిగి ఉంది. విదేశాల్లో నిల్వ చేసిన బంగారాన్ని వ్యాపారం చేయడానికి, స్వాప్‌లలో ప్రవేశించడానికి, రాబడిని సంపాదించడానికి సులభంగా ఉపయోగించవచ్చు. అయితే గత సంవత్సరం ఆర్‌బీఐ విదేశీ ఖజానాల నుంచి 202 టన్నుల బంగారాన్ని తరలించింది.

# మెటా ఇండియా సముద్రగర్భ కేబుల్ ప్రాజెక్ట్

**ముంబై, ఫిబ్రవరి 15:** గ్లోబల్ డిజిటల్ కనెక్టివిటీని పెంపొందించే లక్ష్యంతో భారతదేశం, యునైటెడ్ స్టేట్స్ కలిపి భారతదేశం, యునైటెడ్ స్టేట్స్ కలిపి ప్రాజెక్టును ఆవిష్కరించేందుకు మెటా ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్ట్ కోసం బిలియన్ పెట్టుబడికి సిద్ధంగా చూపబడింది. 50,000 కిటికీలకు పైగా విస్తరించి ఉన్న ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం ప్రపంచంలోనే అతి పొడవైన, అత్యధిక సామర్థ్యం కలిగిన సముద్రగర్భ కేబుల్ వ్యవస్థగా అవతరిస్తుంది. ప్రాజెక్ట్ వాటర్‌వర్త్‌గా పిలిచే ఈ సముద్రగర్భ కేబుల్ ప్రాజెక్టు భారత్, అమెరికా, బ్రెజిల్, దక్షిణాఫ్రికా, ఇతర కీలక ప్రాంతాలను కలుపుతుంది. మెటా అప్లికేషన్‌లు, సర్వీస్‌లను మెరుగుపరిచేందుకు ఈ ప్రాజెక్టని అందించే కీలకపాత్ర అందుబాటులో ఉంది. ఈ ప్రాజెక్ట్ పనులు ఈ ఏడాది ప్రారంభం కానున్నాయని, వచ్చే ఐదేళ్లలో ఇది పూర్తవుతుందని అంచనా వేస్తుంది. భారత ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటనలో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ అయిన నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది. ఈ సమయంలో ఇలాంటి ప్రకటనలు రావడం చర్చనీయాంశమైంది. కంపెనీ రూటింగ్ అనే కొత్త సాంకేతికత ద్వారా 7,000 మీటర్ల సముద్ర లోతులో కేబుళ్లను ఏర్పాటు చేస్తారని మెటా ప్రతినిధి తెలిపారు. షిప్ లంగర్లు, ఇతర ప్రమాదాల నుంచి నష్టాన్ని నివారించడం కోసం హైరిస్క్ పాల్ట్‌లో మెరుగైన టెక్నిక్‌లు ఉపయోగించబోతున్నట్లు చెప్పారు. ఈ సాంకేతిక ఆవిష్కరణ ఇండియాలో అభివృద్ధి చెందుతున్న డిజిటల్ సేవలకు, సేవలకు మద్దతు ఇవ్వడానికి, వాటిలో సాంకేతికతను ప్రోత్సహించడానికి కంపెనీ నిబద్ధతను చెబుతుంది.




# లైసెన్స్‌లు వెనక్కి ఇచ్చేసిన ఎన్‌బిఎఫ్‌సిలు

**ముంబై, ఫిబ్రవరి 15:** రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్, ఐడీఎఫ్సీ లిమిటెడ్ తమ ఎన్బీఎఫ్సీ లైసెన్స్‌లను వెనక్కి తీసుకునేశాయి. ఇలా మొత్తం 20 బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు (ఎన్బీఎఫ్సీలు) సర్టిఫికెట్ ఆఫ్ ఒప్పంద (సీవోఆర్)లను స్వాధీనం చేసుకున్నట్టు ఆర్బీఐ ప్రకటించింది. ఇందులో మనోపే ఇన్వెస్ట్మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్ ఎన్బీఎఫ్సీ వ్యాపారం నుంచి తప్పుకున్నాయి. ఐడీఎఫ్‌సీ లిమిటెడ్, ఐడీఏసీ ఫైనాన్షియల్ హోల్డింగ్ కంపెనీ లిమిటెడ్‌కి చెందిన 16 సంస్థల విలీనాల కారణంగా సీవోఆర్ స్వాధీనం చేసుకున్నారు. వీటికి అదనంగా ఆర్బీఐ తనంతటగా 17ఎన్డీఎఫ్ సీల సీవోను రద్దు చేసింది. వీటి రిజిస్టర్డ్ కార్యాలయం పశ్చిమబెంగాల్‌లో ఉన్నట్టు ఆర్బీఐ విడుదల. మరోవైపు కామదేను ఫైనాన్స్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ లైసెన్స్‌ను పునరుద్ధరించినట్లు ప్రకటించింది. నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ (ఎన్‌బిఎఫ్‌సి) అనేది కంపెనీల చట్టం, 1956 కింద నమోదైన ఒక కంపెనీ. ఇది రుణాలు ఇవ్వడం, ప్రభుత్వం, స్థానిక సంస్థలకు జారీ చేసిన షేర్లు, స్టాక్‌లు, బాండ్లు, డిబెంచర్లు, సెక్యూరిటీలను కొనుగోలు చేయడం, బీమా వ్యాపారం, చిట్ వ్యాపారం వంటి కార్యకలాపాలలో నిమగ్నమై ఉంటుంది. ఎన్బీఎప్సలు రుణాలు ఇస్తాయి. పెట్టుబడులు పెడతాయి, కాబట్టి వాటి కార్యకలాపాలు బ్యాంకుల కార్యకలాపాలను పోలి ఉంటాయి. అయితే వీటి మధ్య కొన్ని తేడాలు ఉన్నాయి. ఎన్బీఎఫ్‌సీ డిపాజిట్లను అంగీకరించదు. ఎన్డీఏసీలు చెల్లింపు, సెటిల్మెంట్ వ్యవస్థలో భాగం కావు. తమపైనే చెక్కలను జారీ చేయలేవు. బ్యాంకులతో పాటు డిపాజిట్ ఇన్‌ఫూరెన్స్ క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషన్ డిపాజిట్ ఇన్సూరెన్స్ సౌకర్యం ఎన్‌బిఎఫ్‌సిల డిపాజిటర్లకు అందుబాటులో లేదు.




# 11 లిస్టింగ్‌లు.. ఒక్కటే సబ్‌స్క్రిప్షన్

**ముంబై, ఫిబ్రవరి 15:** వచ్చే వారం కూడా స్టాక్ మార్కెట్లో లిస్టింగ్‌లో సందడి కొనసాగనుంది. మార్కెట్ నుంచి నిధుల సమీకరణ పూర్తి చేసుకున్న సంస్థలు వచ్చే వారం స్టాక్ మార్కెట్‌కి ఎంట్రీ ఇవ్వనున్నాయి. మొత్తం 11 కంపెనీలు ఈ జాబితాలో ఉన్నాయి. కేవలం ఒక్క సంస్థ మాత్రమే నిధుల సమీకరణకు రానుంది. ఎస్ఎంఈ విభా గం నుంచి బీజాసన్ ఎక్స్‌టెక్ లిమిటెడ్ (రాబోయే ఐపిఒ) సబ్‌స్క్రిప్షన్ వచ్చేవారం ప్రారంభం. పేలుడు పదా ర్థాలు, పేలుడు ఉపకరణాలు తయారుచేసే బీజాసన్ ఎక్స్‌టెక్ లిమిటెడ్ సంస్థ పబ్లిక్ ఇష్యూకి వస్తోంది. ఎస్ఎంఈ నుంచి వస్తున్న ఈ ఐపీఓ స్టాక్ మార్కెట్ నుంచి రూ.59.33 కోట్ల నిధులను సమీకరించ బోతోంది. పూర్తిగా తాజా షేర్ల జారీ ద్వారా ఇష్యూ నిర్వహించబడు తుంది. 34.25 లక్షల తాజా షేర్లు జారీ చేయనున్నారు. ధరల శ్రేణి రూ.165-175గా నిర్ణయించింది. ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ ఫిబ్రవరి 21న ప్రారంభమై 25తో ముగుస్తుంది. మెయిన్ బోర్డ్ నుంచి వచ్చిన అజాక్స్ ఇంజి నీరింగ్ షేర్లు 17 ఫిబ్రవరిన దలాల్ స్ట్రీట్‌లో ఎంట్రీ ఇవ్వనున్నాయి. ఇదే విధంగా హెక్సావేర్ టెక్నాలజీ ఫిబ్రవరి 19న, క్వాలిటీ పవర్ ఫిబ్రవరి 21న జాబితా కానున్నాయి.

# వాణిజ్యం

# ఆటోమొబైల్ ఉత్పత్తులపైనా టారిఫ్‌లు: ట్రంప్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 15:** పరస్పర పన్నుల విషయంలో వెనక్కి తగ్గబోనని ఇప్పటికే ప్రకటించిన నూతన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (డొనాల్డ్ ట్రంప్) మరో కీలక నిర్ణయం తీసుకోనున్నారు. దిగుమతి చేసుకొనే కార్లపైసుంకాలు విధించే యోచనలో ఉన్నాయని తెలిపారు. అయితే ఆటోమొబైల్ ఉత్ప త్తులన్నింటిపైనా సుంకాలు విధిస్తారా? లేదా అనే విషయాన్ని ఆయన వెల్లడించలేదు. ఆదా యాన్ని పెంచడానికి, వాణిజ్య అసమతుల్యతను దిగుమతి చేసుకొనే కార్లపై సుంకాలు విధించ డం ఓ మార్గమని ట్రంప్ సూచన. ఏప్రిల్ 2 నుంచి ఆటోమొబైల్ ఉత్పత్తులపై టారిఫ్‌లు ఉండొచ్చని ఆయన చెప్పారు. అయితే వివరా లను పూర్తి వివరాలను ఆయన వెల్లడించలేదు. ఇదిలాఉండగా, అమెరికాలో అమ్ముడవుతున్న కార్లలో దాదాపు 50శాతం దేశంలోనే తయా రవుతాయి. ఆటోమొబైల్ ఉత్పత్తుల దిగుమ తుల్లో సగం మెక్సికో, కెనడా ఇతర దేశాలనుంచి వస్తున్నాయి.జపాన్, దక్షిణకొరియా, జర్మనీ నుంచి కొంత మేరకు దిగుమతులు ఉన్నా బ్రిటన్, ఇటలీ, స్వీడాన్ నుంచి తక్కువగానేఆటోమొబైల్ ఉత్పత్తులు దిగుమతి అవుతున్నాయి. ట్రంప్ సుంకాల విధింపు విధానంతో ఆటో మొబైల్ పరిశ్రమలో గందర గోళం ఏర్పడుతుందని ప్రముఖ ఆటో మొబైల్ ఉత్ప త్తుల సంస్థ ఫోర్డ్ (ఫోర్డ్) ఈవో జిమ్ ఫర్లీ తాజాగా పేర్కొంది.

सड़क परिवहन एवं राजमार्ग मंत्रालय
MINISTRY OF ROAD TRANSPORT AND HIGHWAYS

Wayside Amenities
On National Highways on Lease Basis

NATIONAL HIGHWAYS LOGISTICS MANAGEMENT LIMITED
(100% Owned Company of NHAI)

On behalf of NHAI, is developing World-Class Wayside Amenities on National Highways/Expressways on lease basis for 15/30 years

Facilities at Wayside Amenities

Food Court and Restaurants | Fuel Station | Restrooms | Electric Vehicle Charging facility | Truckers Facilities | Child Care Room

| S. No. | NH No. | Chainage | Village/Tehsil/District | State | Land Extent (Ha) | Tender ID |
|---|---|---|---|---|---|---|
| 1 | NH161 | 113+207 (LHS) | Fathlapur/Bichukunda/Kamareddy | Telangana | 2.20 | 2024_NHAI_217085_1 |
| 2 | NH161 | 113+207 (RHS) | Fathlapur/Bichukunda/Kamareddy | Telangana | 2.20 | |
| 3 | NH161 | 38+500 (RHS) | Ramsanpalle/Andole/Sangareddy | Telangana | 2.08 | |
| 4 | NH150A | 269+040 (LHS) | Halakundhi/Bellary/Bellary | Karnataka | 4.18 | |
| 5 | NH150A | 300+720 (RHS) | Gowrasamudra/Molakalmur/Chitradurga | Karnataka | 4.30 | |
| 6 | NH67 | 260+350 (LHS) | Koppal/Koppal/Koppal | Karnataka | 5.00 | |
| 7 | NH67 | 177+950 (RHS) | Kondikoppa/Navalgund/Dharwad | Karnataka | 5.00 | 2025_NHAI_223956_1 |
| 8 | NH67 | 228+250 (RHS) | Bannikoppa/Yelburga/Koppal | Karnataka | 5.00 | |
| 9 | NH-844 | 65+288 (BHS) | Velagalahalli /Palacode/Dharmapuri | Tamil Nadu | 6.82 | 2024_NHAI_217085_1 |
| 10 | NH83 | 50+100 (RHS) | Mollampatti/Palani/Dindigul | Tamil Nadu | 2.00 | 2025_NHAI_223956_1 |
| 11 | NH227 | 42+600 (LHS) | Melapalur/Ariyalur/Ariyalur | Tamil Nadu | 1.90 | |
| 12 | NH544D | 234+850 (LHS) | Pusalapadu /Bestavaripeta/Prakasham | Andhra Pradesh | 2.00 | |
| 13 | NH544D | 307+400 (RHS) | Neelagangavaram /Vinukonda/Palnadu | Andhra Pradesh | 2.00 | |
| 14 | NH40 | 214+300 (LHS) | Duvvur/Duvvur/Kadapa | Andhra Pradesh | 2.52 | |
| 15 | NH40 | 263+220 (RHS) | Yerraguntla/Sirvel/Nandyal | Andhra Pradesh | 2.83 | |
| 16 | NH16 | 663+500 (LHS) | Akkivaram /Denkada/Vizianagaram | Andhra Pradesh | 2.19 | |
| 17 | NH16 | 1329+510 (LHS) | Gowravaram/Kavali/Nellore | Andhra Pradesh | 3.67 | |
| 18 | NH16 | 33+500 (LHS) | Gunnampalli /Dwaraka Tirumala/Eluru | Andhra Pradesh | 4.36 | |
| 19 | NH16 | 66+800 (RHS) | Devrapalli/Devarapalli/West Godavari | Andhra Pradesh | 3.65 | |
| 20 | NH16 | 66+800 (LHS) | Devrapalli/Devarapalli/West Godavari | Andhra Pradesh | 4.21 | |

Bids are live, Apply Now!

@nhlml_official @NHLML_Official @NHLML @Official_nhlml @NHLML_Official

For details visit on https://etenders.gov.in

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.